
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
వికారాబాద్
మంగళవారం 22 ఆగస్టు 2017 | 20



మహేందర్ గారు బాగున్నారా?

- ఉప రాష్ట్రపతి ఆప్యాయంగా పలకరింపు
- ఎయిర్‌పోర్టులో వెంకయ్యనాయుడుకి ఘన స్వాగతం

వివరాలు 19 లో..



'పది'కి ప్రణాళికలు

పదిలో వందశాతం ఉత్తీర్ణతకు విద్యాశాఖ కసరత్తు

ప్రతి పది మంది విద్యార్థులకు ఒక టీచర్ దత్తత

విద్యార్థులకు తప్పనిసరిగా వారాంతపు పరీక్షలు

ఎప్పటికప్పుడు మండల విద్యాధికారుల సమీక్షలు

వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి

ప్రాథమిక శిక్ష అభియాన్ ద్వారా ప్రతి పాఠశాలకు రూ.50 వేలు

ల్యాబ్, లైబ్రరీ మెటీరియల్స్ కొనుగోళ్లు

7



పది పరీక్షలు సమీపిస్తున్న సమయంలో తొందరపడటం కంటే ఇప్పటి నుంచే పక్కా ప్రణాళికలు సిద్ధం చేసుకొని వందశాతం ఉత్తీర్ణత రాబట్టాలని విద్యాశాఖ నిర్ణయించింది. ఈ మేరకు వివిధ గ్రామాల్లో ప్రధానోపాధ్యాయుల ద్వారా విద్యార్థుల వివరాలు, వెనుకబడిన సబ్జెక్టులు, ఉపాధ్యాయుల కొరత విద్యార్థుల హాజరు శాతం వంటి సమగ్ర వివరాలను పూర్తిస్థాయిలో సేకరిస్తున్నారు. మండల విద్యాధికారులు ఆయా ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమీక్షలు జరుపుతున్నారు. ఇక కార్పొరేట్ పాఠశాలల మాదిరిగా పదోతరగతి విద్యార్థులకు వారాంతపు పరీక్షలను నిర్వహించనున్నారు. ఆ పరీక్షల ఆధారంగా విద్యార్థులను గ్రేడ్‌లుగా విభజించి, వెనుకబడిన విద్యార్థులపై సబ్జెక్టుల వారీగా బోధనపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించనున్నారు.



త్వరలో..
డయాలసిస్ కేంద్రాలు

- జిల్లాలో రెండు ఆసుపత్రుల్లో ఏర్పాటు
- నెలరోజుల్లో అందుబాటులోకి..
- ప్రత్యేక వైద్య నిపుణులు, సాంకేతిక సహాయకుల నియామకం
- ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో నిర్వహణ

7

జిల్లాలో డయాలసిస్ రోగులకు ఊరట లభించనుంది. ప్రభుత్వం మంజూరు చేసిన రెండు డయాలసిస్ చికిత్సా కేంద్రాలను అందుబాటులోకి తీసుకువచ్చేందుకు అవసరమైన ప్రక్రియ ప్రారంభమైంది. జిల్లాలోని తాండూరు ప్రభుత్వాసుపత్రితో పాటు వికారాబాద్ ఏరియా ఆసుపత్రిలో కేంద్రాలను ఏర్పాటు చేయాలని సర్కార్ ఉత్తర్వులు జారీ చేసింది.

జైదుపల్లి గ్రామ సమీపంలోని సర్వే నెం.102లో సోమవారం అటవీ శాఖ అదనపు ప్రిన్సిపల్ చీఫ్ కన్సర్వేటర్ దోబ్రియాల్, ఫారెస్ట్ చీఫ్ కన్సర్వేటర్ సిద్దానంద్ కుక్కురేటి, కలెక్టర్ దివ్య, ఫారెస్ట్ అధికారి శ్రీలక్ష్మి మొక్కలు నాటారు.



7



11

ప్రసవాలెలా.?

- బషీరాబాద్ పీహెచ్‌సీలో రోజురోజుకూ పెరుగుతున్న ప్రసవాల సంఖ్య
- సౌకర్యాలు తక్కువ.. ప్రచారం ఎక్కువ
- సాధారణ చికిత్స, ప్రసవాలకు ఒకే వైద్యుడు..

జన జాతర

- అశేష జనవాహిని మధ్య నీళ్లపల్లి ఏకాంబర రామలింగేశ్వరుడు, అంగరంగ వైభవంగా అంబురామేశ్వర జాతర
- ఘనంగా జినుగుర్తి శ్రీరామలింగేశ్వరుని కల్యాణం
- ఉత్సవాలకు వేలాదిగా తరలివచ్చిన భక్తజనం
- పాంబండపై పోటెత్తిన భక్తులు
- దర్శనం కోసం బారులు తీరిన భక్తులు
- మార్మోగిన ఆలయాలు, పరిసరాలు

జిల్లాలోని పలు ఆలయాలు జనసంద్రంగా మారాయి. శ్రావణమాసం చివరి సోమవారం, అమావాస్య ప్రత్యేకంగా కలిసి రావడంతో భక్తులు ఆలయాలను సందర్శించి మొక్కులు తీర్చుకున్నారు. అశేష జనవాహిని మధ్య బషీరాబాద్ మండలం నీళ్లపల్లి ఏకాంబర రామలింగేశ్వరుడి జాతర కనుల పండువగా జరిగింది. జినుగుర్తి శ్రీరామలింగేశ్వరస్వామి కల్యాణం, శ్రీ బుగ్గ రామలింగేశ్వరస్వామి దేవాలయాల్లో పార్వతీ పరమేశ్వరుల కల్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. పాంబండ దేవాలయం శివనామస్మరణతో మార్మోగింది. పూడూరులోని దామగుండం రామలింగేశ్వర ఆలయానికి భక్తులు పోటెత్తారు.

వివరాలు లోపలి పేజీల్లో..



రామలింగేశ్వరస్వామిని దర్శించేకునేందుకు బారులు తీరిన భక్తులు

ఆంధ్రజ్యోతి / ఇంటర్వ్యూ

బాలికలపై పెచ్చుమీరుతున్న

అత్యాచారాలు

● ఎవరినీ గుడ్డిగా నమ్మొద్దు

● జాగ్రత్తగా ఉండాలి

● తెలిసిన వ్యక్తులే అత్యాచారానికి పాల్పడుతున్నారు

● గత నెలలో జిల్లాలో 14 అత్యాచార కేసులు నమోదు

● మీ పిల్లల పట్ల అప్రమత్తంగా ఉండాలి

● దేవేందర్, రంగారెడ్డి జిల్లా బాలల పరిరక్షణ అధికారి



(ఆంధ్రజ్యోతి, రంగారెడ్డి అర్బన్) : రోజురోజుకు బాలికలపై అత్యాచారాలు పెరిగిపోతున్నాయి. తెలిసిన వ్యక్తులే ఈ అత్యాచారాలకు పాల్పడుతున్నారు. అధిక వయస్సు ఉన్నవారే ఈ అఘాయిత్యానికి పాల్పడుతున్న ఘటనలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. ఆడుకుంటున్న బాలికలకు చాక్లెట్ ఇస్తానని, బొమ్మలు కొనిస్తానని ఇలా రకరకాల ఆశలు చూపి ఒంటరి ప్రదేశానికి తీసుకెళ్లి అత్యాచారానికి ఒడిగడుతున్నారు. ప్రతి నెలా రంగారెడ్డి జిల్లాలో పది నుంచి 15 కేసులు నమోదవుతున్నాయి. గత నెలలో 14 కేసులు నమోదయ్యాయి. మీ పిల్లలను ఒంటరిగా వదిలి వేయరాదు. ఎక్కడికీ ఒంటరిగా పంపించరాదు. ఇంట్లో పిల్లలు ఒంటరిగా ఉన్నప్పుడు తలుపులు వేసుకోవాలనే విషయంతో పాటు పలు జాగ్రత్తలు వివరించాలి. బాలికలను వదిలి తల్లిదండ్రులు బయటకు వెళ్లినా, బంధువుల ఇళ్లకు, ఫంక్షన్లకు వెళ్లినా పక్కింటి వారికి అప్పగించి వెళ్లరాదు. సాధ్యమైనంత మేరకు వెంట తీసుకుని వెళ్లడమే మంచిది. ఈ విషయాన్ని ప్రతి తల్లిదండ్రులు గమనించాలి. బాలికలను ట్యూషన్‌కు పంపించాలనుకునే తల్లిదండ్రులు ప్రధానంగా మహిళా టీచర్‌ను ఎంచుకోవాలి. తప్పని పరిస్థితుల్లో పురుష టీచర్‌ను ఎంపిక చేసుకుంటే... ట్యూషన్‌కు వెళ్లే సమయంలో వెంట వెళ్లాలి. తిరిగి ఇంటికి వచ్చే వరకు ఓ కంట కనిపెట్టాలి. పిల్లలు స్కూలుకు వెళ్లి తిరిగి ఇంటికి వచ్చే సమయాన్ని ఖచ్చితంగా చూసుకోవాలి. ఏమాత్రం ఆలస్యం జరిగినా అప్రమత్తం కావాలి. నేడు సోషల్ మీడియా ప్రభావం పెరిగిపోయింది. మీ పిల్లలకు స్మార్ట్ ఫోన్లు కొనివ్వొద్దు. ఒకవేళ కొనిచ్చినా ఇంటర్నెట్ సౌకర్యం లేకుండా జాగ్రత్తపడాలి. అన్‌లిమిటెడ్ నెట్ అందుబాటులోకి రావటంతో పిల్లలు పాడైపోతున్నారు. కొంతమంది పిల్లలు అశ్లీల చిత్రాలకు ఆకర్షితులై చెడు మార్గాలు అనుసరిస్తున్నారు. సోషల్ మీడియాలోని అశ్లీలాలను నియంత్రించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. ఇప్పటివరకు నమోదైన అత్యాచార కేసుల్లో బాలికలవే ఎక్కువగా ఉన్నాయి. బాలలపై లైంగిక నేరాల నుంచి రక్షణ పొందేందుకు ప్రభుత్వం చట్టాన్ని రూపొందించి, ఈ చట్టంపై అవగాహన కల్పిస్తున్నాం. చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉన్నప్పుడే నేరాలు, ఘోరాలు కూడా తగ్గేందుకు అవకాశముంది. చిన్న పిల్లలను పనిలో పెట్టుకోవటం నేరం. బడీడు పిల్లలంతా బడిలోనే ఉండాలి. 14 ఏళ్లలోపు పిల్లలచే ఎలాంటి పనిచేయించినా చట్టరీత్యా నేరం.

డబుల్ లైన నిర్మాణంతో తీరనున్న కష్టాలు

● మెరుగుపడనున్న రైలు ప్రయాణం

వర్తమానం

మేడ్చల్ : మేడ్చల్ జిల్లా ప్రజలు నగరానికి వెళ్లేందుకు రైలు ప్రయాణం మరింత సులభతరం కానుంది. నిజాం కాలంలో నిర్మించిన సికింద్రాబాద్-నాందేడ్ రైల్వే మార్గం వయా మేడ్చల్ మీదుగా నిర్మించిన సింగిల్ రైల్వే మార్గాన్ని ప్రస్తుతం డబుల్ రైల్వే లైనుగా ఆధునీకరిస్తున్నారు. దీనితో మేడ్చల్ ప్రజలకు నగరానికి వెళ్లేందుకు రైల్వే ప్రయాణం మరింతగా మెరుగుపడనుంది. ప్రస్తుతం పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయి. సికింద్రాబాద్ నుంచి బొల్లారం వరకు డబుల్ లైనుతో పాటు ఎలక్ట్రికల్ లైను కూడా ఉండటంతో అక్కడి వరకు లోకల్, ఎంఎంటీఎస్‌తో పాటు అన్ని రైళ్లు వేగవంతంగా నడుస్తున్నాయి. బొల్లారం నుంచి మేడ్చల్ వరకు సింగల్ లైను మాత్రమే ఉండటంతో డీజిల్‌తో రైళ్లు నడిపిస్తున్నారు. క్రాసింగ్‌లు కూడా ఎక్కువ కావడంతో మేడ్చల్ నుంచి సికింద్రాబాద్‌కు 27 కిలోమీటర్ల దూరం ఉండగా, రైలు ప్రయాణం గంటన్నర పైగా పడుతోంది. దీంతో మేడ్చల్ ప్రజలు నగరానికి వెళ్లేందుకు రైలు ప్రయాణం చేయడానికి ఎక్కువగా మొగ్గు చూపడం లేదు. ప్రతి రోజు క్రమం తప్పకుండా పాల వ్యాపారులతో పాటు చిన్న చిన్న వ్యాపారాలు చేసుకునే వారు మాత్రమే వెళ్తున్నారు. యూపీఏ ప్రభుత్వ హయాంలో మేడ్చల్ వరకు రెండో దశ కింద నిధులు మంజూరు చేయడంతో ప్రస్తుతం పనులు చురుకుగా సాగుతున్నాయి. బొల్లారం నుంచి మేడ్చల్ వరకు డబుల్‌లైన్ నిర్మాణాన్ని పూర్తి చేశారు. మండల పరిధిలోని మేడ్చల్, గుండ్లపోచంపల్లి, గౌడవెల్లి రైల్వేస్టేషన్ల వద్ద, అయోధ్య, మేడ్చల్, గౌడవెల్లి, గుండ్లపోచంపల్లి గేట్ల వద్ద నూతన గదులు నిర్మించారు. విద్యుద్దీకరణ కోసం ట్రాక్‌కు ఇరువైపులా స్తంభాలు ఏర్పాటు చేసి తీగలు లాగే పనులు నడుస్తున్నాయి. డబుల్ లైన్, ఎలక్ట్రిక్ పనులు పూర్తయితే నగరానికి వెళ్లేందుకు ప్రయాణ సమయం తగ్గుతుంది. మేడ్చల్ నుంచి సికింద్రాబాద్‌కు రైల్వే రూట్ దూరం 27 కిలోమీటర్లు. మేడ్చల్ నుంచి బొల్లారం వరకు రైల్వేలైను సింగిల్‌లైన్, విద్యుత్ లైన్ కాకపోవడంతో ప్రయాణ సమయం గంటకు పైగా పడుతోంది. మేడ్చల్ వరకు ఎంఎంటీఎస్, లోకల్ రైళ్లు, నాందేడ్, నిజామాబాద్, షిర్డీ, అజంతా వంటి ప్రాంతాలకు వెళ్లే ఎక్స్‌ప్రెస్ రైళ్లు నడుస్తున్నాయి. దీనితో క్రాసింగ్‌ల కోసం లోకల్ రైళ్లను నిలిపివేస్తుండటంతో ప్రయాణ సమయం ఎక్కువ అవుతున్నది. డబుల్ లైన్ పనులు పూర్తయితే ప్రయాణ సమయం తగ్గనుండడంతో మేడ్చల్ ప్రజలు రైలు ద్వారా నగరానికి వెళ్లేందుకు ఆసక్తి చూపే అవకాశం ఉంది. ఇటీవల మేడ్చల్ జాతీయ రహదారిపై విపరీతమైన ట్రాఫిక్ ఇబ్బందులు నెలకొంటున్నాయి. గతంలో నగరం నుంచి మేడ్చల్‌కు వచ్చేందుకు బోయిన్‌పల్లి దాటితే చాలు ప్రయాణం సులువుగా ఉండేది. పావుగంటలో మేడ్చల్‌కు చేరుకునేవారు. ప్రస్తుతం రోజు రోజుకు పెరుగుతున్న ట్రాఫిక్‌తో బోయిన్‌పల్లి నుంచి మేడ్చల్‌కు రావాలంటే అడుగడుగునా ట్రాఫిక్ ఇబ్బందులు తప్పడం లేదు. ఈ క్రమంలో పట్టణ ప్రజలు రైల్వే ప్రయాణంవైపు మొగ్గు చూపే అవకాశం ఉంది. డబుల్ లైను పూర్తయి నగరానికి వెళ్లేందుకు విస్తృతంగా రైలు సౌకర్యం ఉంటే పట్టణ ప్రజలు ఎక్కువగా రైలు ప్రయాణం వైపు మొగ్గు చూపుతారు.



గుండ్లపోచంపల్లి, గౌడవెల్లి గ్రామాల వద్ద చురుకుగా నడుస్తున్న డబుల్ లైను పనులు



మేడ్చల్ రైల్వే స్టేషన్ వద్ద చురుకుగా సాగుతున్న ఫ్లైఓవర్ బ్రిడ్జి పనులు



రైల్వే లైను పక్కన నిర్వహిస్తున్న డ్రైనేజీ పనులు

డబుల్ లైన్ నిర్మాణం పూర్తయితే సౌకర్యవంతంగా ఉంటుంది



డబుల్ లైను నిర్మాణం పూర్తయితే మేడ్చల్ నుంచి నగరానికి వెళ్లేందుకు మరింత సౌకర్యవంతంగా ఉంటుంది. ట్రాఫిక్ ఇబ్బందులు తప్పుతాయి. ట్రాఫిక్‌తో సంబంధం లేకుండా నేరుగా నగరానికి చేరుకోవచ్చు. మేడ్చల్ ప్రాంతం మరింత అభివృద్ధి చెందే అవకాశం కూడా ఉంటుంది.

-శైలేందర్, మేడ్చల్

అన్ని ఎక్స్‌ప్రెస్ రైళ్లు ఆపాలి



మేడ్చల్ రైల్వేలైను డబుల్ లైను చేయడంతో పాటు మేడ్చల్ రైల్వే స్టేషన్‌లో అన్ని ఎక్స్‌ప్రెస్ రైళ్లు ఆపాలి. మేడ్చల్‌లో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వారు స్థిర నివాసం ఏర్పరచుకున్నారు. వారు రాకపోకలు సాగించాలంటే సికింద్రాబాద్‌కు వెళ్లాల్సి వస్తోంది. మేడ్చల్‌లో ఎక్స్‌ప్రెస్ రైళ్లు నిలిపేవిధంగా కృషి చేయాలి.

-విష్ణుచారి, మేడ్చల్

దేవుళ్లకు అరటి, కొబ్బరి ఎందుకు సమర్పిస్తారు?

భక్తి

పెద్దేముల్ : అరటి, కొబ్బరి కాయలు మాత్రమే దేవుళ్లకు సమర్పిస్తారు. ఎన్ని ఫలాలు ఉన్నా భగవంతునికి సమర్పించడానికి అరటి, కొబ్బరికాయలకే ప్రాధాన్యం. ఎందుకంటే వాటికి పూర్ణ ఫలాలు అనే పేరుంది. దీనికి కారణం ఉంది. సృష్టిలో అన్ని ఫలాలను మనం ఆరగించి, వాటిలోని విత్తనాలను నోటి నుంచి తీసేస్తాం. దాని వల్ల ఆ విత్తనాలు ఎంగిలి పడతాయి. కొన్ని పండ్లను పక్షులు తిని, వాటి విత్తనాలను విసర్జిస్తాయి. అవి మొలకెత్తి పుష్పించి ఫలిస్తాయి. అది అంత శ్రేష్టం కాదు. అరటి, కొబ్బరి చెట్టు విషయంలో అలా జరగదు. మహా పతివ్రత సావిత్రిదేవి శాపవశాత్తు భూలోకంలో అరటిచెట్టుగా జన్మించిందని అంటారు. అరటి చెట్లు విత్తనాల ద్వారా కాకుండా పిలకల ద్వారా మొలిచి పండ్లను ఇస్తాయి. కొబ్బరి చెట్టు విత్తనం కలిగిన చెట్టే అయినా, దానికి ఎంగిలి దోషం అంటదు. అందుకే అరటిపండ్లు, కొబ్బరికాయలు పూర్ణ ఫలాలయ్యాయి. అందువల్ల దేవుళ్లను కొలిచేటప్పుడు అరటిపండ్లతో నైవేద్యం తప్పక ఇస్తారు.





వరదరాజు జోషి, అర్చకుడు

ఏకీకృత సర్వీసు రూల్స్‌ను అమలు చేయాలి

● వేణుగోపాల్, టీఎస్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి, వికారాబాద్ జిల్లా

ఉద్యోగపర్వం



కొడంగల్: ఏకీకృత సర్వీసు రూల్స్ అమలు కోసం రెండు దశాబ్దాలుగా పోరాటం కొనసాగిస్తున్నా అమలు చేయడంలో ప్రభుత్వం చిత్తశుద్ధిని నిరూపించుకోవాలి. ఏకీకృత సర్వీసు రూల్స్‌లో భాగంగా పంచాయతీరాజ్, ప్రభుత్వ ఉపాధ్యాయులను ఒకే గొడుగు కిందికి తీసుకువచ్చేందుకు జూన్ చివరి వారంలో రాష్ట్రపతి ఆమోదం తెలిపినా ప్రభుత్వం అమలు చేయడంలో విఫలమౌతోంది. ఏకీకృత సర్వీసు రూల్స్ అమలుతో రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీగా ఉన్న డీఈవోలు, డిప్యూటీ డీఈవోలు, జూనియర్ అధ్యాపకులు, మండల విద్యాధికారుల పోస్టులు భర్తీ అయ్యే అవకాశం ఉంటుంది. దీంతో పాఠశాలల పర్యవేక్షణతో విద్యాభివృద్ధికి తోడ్పాటును అందించేందుకు దోహదపడుతుంది. ప్రస్తుతం ఇన్‌చార్జిల పాలనతో పాఠశాలల వ్యవస్థ అస్తవ్యస్తంగా మారి విద్యాభివృద్ధి కుంటుపడే అవకాశం ఉంది. గత ప్రభుత్వంలో ప్రతి నెల పదోన్నతులు కల్పించినా, రాష్ట్రం ఏర్పడి 3 సంవత్సరాలు గడుస్తున్నా ఎలాంటి పదోన్నతులను చేపట్టకపోవడం ఉపాధ్యాయులకు తీరని అన్యాయానికి గురి చేస్తోంది. ఇప్పటికైనా ప్రభుత్వం చర్యలు తీసుకొని దసరా సెలవుల్లో ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీలు చేపట్టి విద్యాభివృద్ధికి తోడ్పాటును అందించాలి.



నంద్యానాయక్ తండాలో పట్టుబడిన బెల్లంతో పోలీసులు

ఎక్సైజ్ పోలీసుల దాడులు

40 కిలోల బెల్లం పట్టివేత

దౌల్తాబాద్ : నంద్యానాయక్ తండాలో ఎక్సైజ్ పోలీసుల దాడులు నిర్వహించారు. సీఐ చంద్రశేఖర్ కథనం మేరకు... మండలంలోని దేవరఫస్లాబాద్ పంచాయతీలోగల నంద్యానాయక్ తండాలో సోమవారం దాడులు నిర్వహించగా 40 కిలోల బెల్లం, 2 లీటర్ల నాటు సారా, బెల్లం ఊటను ధ్వంసం చేసినట్లు ఆయన తెలిపారు. సారా విక్రయాలు కొనసాగిస్తున్న తండాకు చెందిన లాల్యానాయక్, జమ్లీబాయిను అరెస్టు చేసినట్లు సీఐ తెలిపారు. దాడుల్లో ఎస్సై షాకీర్అహ్మద్, సిబ్బంది పాల్గొన్నారు.

ఫ్లెక్సీ వివాదంలో ఇద్దరిపై కేసు

పూడూరు : ఫ్లెక్సీ వివాదలో ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు చన్గోముల్ ఎస్ఐ బి.ఆంజనేయులు తెలిపారు. ఈ నెల 19న పూడూరు గ్రామ చౌరస్తాలో బక్రీద్, వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేస్తూ ఓ పార్టీకి చెందిన నాయకులు ఫ్లెక్సీ ఏర్పాటు చేశారు. 20వ తేదీన అదే గ్రామానికి చెందిన మరో పార్టీకి చెందిన కొంత మంది ఫ్లెక్సీని తొలిగించారని తాజోద్దీన్ ఫిర్యాదు మేరకు ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

పాము కాటుకు గేదె మృతి

రూ.70వేల ఆస్తినష్టం

వికారాబాద్ రూరల్ : పాముకాటుకు గురై ఓ గేదె మృతి చెందిన సంఘటన వికారాబాద్ మండల పరిధిలో జరిగింది. వికారాబాద్ మండల పరిధిలోని పిలారం గ్రామానికి చెందిన కె.నారాయణకు చెందిన గేదె గ్రామంలో గడ్డి మేస్తుండగా పాము కాటు వేసింది. మధ్యాహ్నం సమయంలో గేదె మృతి చెందింది. గేదె విలువ రూ.70 వేల ఉంటుందని రైతు తెలిపారు. అధికారులు ఆదుకోవాలని రైతు కోరుతున్నాడు.

అత్యాచారం చేసిన నిందితుడిపై

నిర్భయ, ఫోక్సో కేసులు

ధారూరు : బాలికను పెళ్లిచేసుకుంటానని నమ్మించి అత్యాచారానికి పాల్పడిన యువకుడిపై సోమవారం సాయంత్రం పోలీసులు ఫోక్సో, నిర్భయ చట్టం కింద కేసు నమోదు చేశారు. ఎస్ఐ సంతోష్ కుమార్ కథనం ప్రకారం... ధారూరు మండలం కెరెళ్లి గ్రామానికి చెందిన బాలిక(16)ను సంగారెడ్డి జిల్లా ఝరసంగం మండలం మాచనూరు గ్రామానికి చెందిన దండు చంటి(22) ఈ నెల 19న కెరెళ్లి నుంచి తీసుకెళ్లాడు. పెళ్లి చేసుకుంటానని నమ్మించి బాలికపై అత్యాచారం చేశాడు. సోమవారం సాయంత్రం బాధితురాలి తండ్రి భీమయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు నిందితుడు చంటిపై నిర్భయ ఫోక్సో చట్టాల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ చెప్పారు. కాగా బాలికకు నిందితుడు చంటికి బంధుత్వం ఉంది. దీంతో చంటి కెరెళ్లికి రాకపోకలు సాగించాడు. ఈ క్రమంలోనే బాలికను చంటి తీసుకెళ్లినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు.

విద్యార్థి అదృశ్యం

అనంతగిరి : కళాశాలకు వెళ్లిన ఓ విద్యార్థి అదృశ్యమైన సంఘటన వికారాబాద్ పట్టణంలో జరిగింది. బంట్వారం గ్రామానికి చెందిన సాయికిరణ్రెడ్డి పట్టణంలోని భృంగీ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. సాయంత్రం కళాశాల వదిలాక ఇంటికి చేరుకోలేదు. ఎంత వెతికినా అతడి ఆచూకి లభించలేదు. దీంతో సోమవారం కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. పోలీసులు పట్టణంలోని సీసీ ఫుటేజి పరిశీలించగా చివరిగా ఆలంపల్లి శివారు వద్ద కనిపించాడు.

సామూహిక సెలవులకు టీటీయూ మద్దతు

వికారాబాద్ అర్బన్ : కంట్రిబ్యూటరీ పెన్షన్ పథకాన్ని(సీపీఎస్) రద్దు చేయాలని కోరుతూ సెప్టెంబర్ 1 నుంచి చేపట్టిన సామూహిక సెలవులకు తెలంగాణ ఉపాధ్యాయ సంఘం పూర్తి మద్దతు ఇస్తుందని ఆ సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జి.మల్లేశం, జగదీశ్వర్ ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. 2004 సెప్టెంబర్ 1 తరువాత నియామకమైన ఉద్యోగ, ఉపాధ్యాయులకు పెన్షన్ సౌకర్యాన్ని రద్దు చేస్తూ పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని వారు డిమాండ్ చేశారు.

వినాయక చవితికి పకడ్బందీ ఏర్పాట్లు

డీఎస్పీ స్వామి

అనంతగిరి : వినాయక ఉత్సవాలకు పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నామని డీఎస్పీ స్వామి అన్నారు. సోమవారం వికారాబాద్ పోలీస్స్టేషన్లో శాంతి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డీఎస్పి స్వామి హాజరై మాట్లాడారు. మండపం నిర్వాహకులు పోలీసుల అనుమతి తీసుకోవాలన్నారు. ప్రతి మండపం వద్ద ఒక కానిస్టేబుల్ను ఉంచుతామని చెప్పారు. పట్టణంలో అన్నిచోట్ల సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తామని ఆయన తెలిపారు. బక్రీద్ పండగ సందర్భంగా ఆవులను వధించడాన్ని ప్రభుత్వం నిషేదించిందన్నారు. ఎవరైనా ఆవులను వధిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎక్కడైనా ఆవులను తరలిస్తున్నట్లు కనిస్తే సమాచారం అందించాలని కోరారు. ఉత్సవాలకు నిరంతరం విద్యుత్ సరఫరా అయ్యేలా అధికారులు చూడాలన్నారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శివరాజ్ వేల సంవత్సరాల నుంచి సాంప్రదాయకంగా పండుగలు జరుపుకుంటున్నామన్నారు. మైనారిటీ నాయకుడు ఫక్రుద్దీన్ మాట్లాడుతూ, పట్టణంలో ఎలాంటి పండగలు వచ్చిన మునిసిపాలిటి నుంచి సరైన సదుపాయాలు సమకూరడం లేదన్నారు.

పట్టణంలో రోడ్లన్నీ గుంతలమయంగా ఉన్నాయని చెప్పారు. పట్టణంలో వినాయక శోభాయాత్ర ఎలా కొనసాగుతుందని ప్రశ్నించారు. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధాకర్రెడ్డి మాట్లాడుతూ, ప్రతీ సంవత్సరం ఈ ఉత్సవాలు ప్రశాంతంగా జరుగుతున్నాయని, ఈ సంవత్సరం కూడా ప్రశాంతంగా జరుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ వెంకటరామయ్య, మునిసిపల్ కమిషనర్ సత్యనారాయణరెడ్డి, ఎంపీడీవో సత్తయ్య, ఎస్ఐ సురేష్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న డీఎస్పీ స్వామి, హాజరైన వివిధ పార్టీ నాయకులు

సామూహిక సెలవు పోస్టర్ ఆవిష్కరణ

అనంతగిరి : సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ సెప్టెంబర్ 1న ఉపాధ్యాయులందరూ సామూహిక సెలవు పెట్టి దీక్ష చేపట్టడం జరుగుతుందని టీఎస్సీపీఎస్ఈఏ జిల్లా అధ్యక్షుడు వెంకటేష్ అన్నారు. సోమవారం పట్టణంలోని స్థానిక రవీంద్ర మండపంలో పీఆర్టీయూటీఎస్, టీపీయూఎస్, టీయూటీఎఫ్, టీఎస్యూటీఎఫ్ ఉపాధ్యాయ సంఘాలతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సీపీఎస్ విధానం వల్ల పదవీ విరమణ అనంతరం పెన్షన్ అందక ఉద్యోగ, ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో 2004 సెప్టెంబర్ 1న ప్రవేశ పెట్టిన సీపీఎస్ విధానం రద్దు కోసం సెప్టెంబర్ 1న ఉపాధ్యాయులు సామూహికంగా సెలవు పెట్టి ధర్నాలు చేపట్టడం జరుగుతుందన్నారు. సామూహిక సెలవు దీక్షలు ఉపాధ్యాయులు, ఉద్యోగులు పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం సామూహిక సెలవు పోస్టర్ను ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు శివకుమార్, కృష్ణారెడ్డి, వెంకటేశం, అంజిరెడ్డి, విఠల్, వెంకటరత్నం, బాల్రాజ్, నరేందర్, హరిశ్చందర్, చంద్రకాంత్, మురహరి, శ్రీకాంత్, క్రాంతికుమార్, మోసిన్, మల్లేష్స్వామి తదితరులు పాల్గొన్నారు.



సెలవు పోస్టర్ను ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయ సంఘాల నాయకులు

మధ్యాహ్న భోజన కార్మికుల ఉపాధిని కాపాడాలి

కలెక్టర్ను కోరిన సీఐటీయూ నాయకులు

వికారాబాద్ అర్బన్ : గత పదిహేనేళ్లుగా మధ్యాహ్న భోజన కార్మికులుగా పనిచేస్తున్నవారిని అర్థంతరంగా తొలగించి అక్షయపాత్రకు అప్పగించడం సరైన పద్ధతి కాదని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు పి.మల్లేశ్, ప్రధాన కార్యదర్శి వెంకటేష్ అన్నారు. సోమవారం ప్రజావాణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్కు వినతి పత్రం అందజేసి సమస్యలను కలెక్టర్కు దృష్టికి తీసుకెళ్లారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. మధ్యాహ్న భోజన ఏజెన్సీలు స్థానికంగా ఉండడం వల్ల విద్యార్థులకు వేడి వేడి రుచికరమైన భోజనం అందుబాటులో ఉండేదన్నారు. కానీ ప్రస్తుతం అక్షయ పాత్ర ద్వారా వచ్చే భోజనం పాఠశాల ప్రారంభం కాకముందే ఉదయం 8 గంటలకు వస్తుందని, దీంతో భోజనం చల్లబడి పోతుందన్నారు. అక్షయపాత్ర భోజనం వల్ల పిల్లలు కడుపు నిండా తినలేక పోతున్నారని వివరించారు. ఇప్పటికైనా మధ్యాహ్న భోజన ఏజెన్సీలను యధావిధిగా నడిపించేలా చర్యలు తీసుకోవాలని వారు కలెక్టర్ను కోరారు.

పండ్ల వ్యాపారానికి స్థలం కేటాయించాలి

50 ఏళ్లుగా పండ్ల వ్యాపారం మీదే ఆధార పడిన మాకు సరైన స్థలం కేటాయించాలని వ్యాపారులు కలెక్టరను కోరారు. సోమవారం ప్రజావాణీ కార్యక్రమానికి సుమారు 150 మంది పండ్ల వ్యాపారులు ఆర్డీవో కార్యాలయానికి చేరుకుని కలెక్టర్కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పండ్ల వ్యాపారం చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నా తమకు ఈ మధ్యకాలంలో అధికారులు ఇబ్బం దులు ఎక్కువయ్యాయన్నారు. ఒకవైపు పోలీసులు, మరోవైపు మున్సిపల్ అధికారులు వచ్చి ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతూ దూషిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రెండు శాఖల్లో కిందిస్థాయి సిబ్బంది అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్నారని కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. రోడ్డుపైన బండ్లు పెడితే పోలీస్ స్టేషన్కు తరలించి అవస్థలకు గురిచేస్తున్నారని చెప్పారు. ఇప్పటిఐనా పండ్ల వ్యాపారులకు అనువైన స్థలం కేటాయించాలని కలెక్టర్కు కోరారు.



కలెక్టర్కు వినతి పత్రం అందజేస్తున్న పండ్ల వ్యాపారుల్లు

ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు, పట్టణంలోని పండ్ల వ్యాపారులు తదితరులు పాల్గొన్నారు.

25 వరకు లబ్ధిదారులు రేషన్ సరుకులు పొందాలి

జిల్లా పౌరసరఫరాల అధికారి పద్మజ

వికారాబాద్ రూరల్ : జిల్లాలోని రేషన్ లబ్ధిదారులు 25వ తేదీ వరకు సరుకులు పొందాలని జిల్లా పౌరసరఫరాల అధికారి సి.పద్మజ అన్నారు. ఆగస్టు నెలకు సంబంధించిన రేషన్ సరుకుల పంపిణీ ఈనెల 25 వరకు జరుగుతుందని చెప్పారు. లబ్ధిదారులు అప్పటివరకు రేషన్ సరుకులను పొందాలని ఆమె తెలిపారు. బయోమెట్రిక్ ద్వారా వేలి ముద్రలను రాని లబ్ధిదారులు తహసీల్దార్ వద్దకు వెళ్లి సంబంధిత పత్రాలను సమర్పించి రేషన్ సరుకులు పొందాలని ఆమె సూచించారు.

ధారూరులో విద్యార్థులకు రుబెల్లా టీకాలు

ధారూరు : మండల పరిధిలోని ధారూరు, నాగసమందర్ పీహెచ్సీల పరిధిలో సోమవారం వైద్య సిబ్బంది పాఠశాల విద్యార్థులకు మిజిల్ రుబెల్లా టీకాలను వేసారు. నాగసమందర్ పీహెచ్సీ పరిధిలో బాచారం గ్రామం పాఠశాలలో మిజిల్ రుబెల్లా టీకాల కార్యక్రమాన్ని జిల్లా మాస్ మీడియా అధికారి చంద్రయ్య పరిశీలించారు. విద్యార్థులకు టీకాలు వేయడంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన వైద్య సిబ్బందికి సూచించారు. కెరెళ్లి ఆరోగ్య కేంద్రం పరిధిలో 208 మంది విద్యార్థులకు వైద్య సిబ్బంది టీకాలను వేసారు. ధారూరులోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం, శ్రీభారతీ విద్యామందిర్లో 664 మంది విద్యార్థులకు ఎంఆర్ టీకాలను వేయించారు. తల్లిదండ్రులు ఈ టీకాలపై అపోహ పడకుండా తమ పిల్లలకు తప్పనిసరిగా వేయించుకుని తట్టు రుబెల్లా వ్యాధులు రాకుండా చూసుకోవాలని వైద్యాధికారులు కోరారు. ఈ కార్యక్రమంలో ధారూరు, నాగసమందర్ పీహెచ్సీల వైద్యాధికారులు మాధురి, గోపాల్, ఎంపీహెచ్ఈవో వెంకటేశ్వర్లు, ఫార్మసిస్టు మురళి, ఆరోగ్య బోధకురాలు విమల, సూపర్వైజర్ రత్నాకర్, ఆరోగ్య కార్యకర్తలు, అంగన్వాడి సిబ్బంది పాల్గొన్నారు.

పాఠకులకు సూచన:

క్లాసిఫైడ్ ప్రకటనలకు స్పందించే ముందు పూర్తిగా విచారించి తగిన నిర్ణయం తీసుకోగలరు. ప్రకటనదారు ప్రకటిస్తున్న లేదా చేసుకుంటున్న క్లెయిమ్లతో మా పత్రికకు ఎటువంటి సంబంధం లేదు. **బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్ఫర్/డిపాజిట్ చేయవద్దు.** పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

\- మేనేజర్

'వ్యాధి నిరోధక టీకాలు తప్పనిసరి'

కులకచర్ల/దోమ: వ్యాధి నిరోధక టీకాతో ఎలాంటి ప్రమాదం లేదని, తల్లిదండ్రులు తమ పిల్లలకు తప్పకుంటా టీకా వేయించాలని సీహెచ్‌వో చంద్రప్రకాష్ తెలిపారు. సోమవారం మండల పరిధిలోని రాంరెడ్డిపల్లి, అల్లాపూర్, ముజాహిత్‌పూర్, పోటిగడ్డతండా పాఠశాలల్లో విద్యార్థులకు నట్టల నివారణ, రూబెల్లా టీకాలు వేశారు.

ప్రతి విద్యార్థి రూబెల్లా వ్యాక్సిన్ వేయించుకోవాలని డబ్ల్యూహెచ్‌వో కన్సల్టెంట్ రమేష్, డాక్టర్ కృష్ణ అన్నారు. సోమవారం మండల పరిధిలోని దిర్సంపల్లి, మోత్కూర్, మైలారం ప్రాథమిక, ఉన్నత పాఠశాలలను సందర్శించి వ్యాక్సిన్‌పై విద్యార్థులకు, ఉపాధ్యాయులకు అవగాహన కల్పించారు.

పాంబండపై పోటెత్తిన భక్తులు

•రామలింగేశ్వరుని దర్శనం కోసం బారులు

•శ్రావణమాసం చివరి సోమవారం అమావాస్యను పురస్కరించుకుని ప్రత్యేక పూజలు

కులకచర్ల: దక్షిణ రామేశ్వరంగా పిలువబడుతున్న మండల పరిధిలోని బండవెల్కిచర్ల పాంబండ సోమవారం భక్తుల శివనామస్మరణతో మార్మోగింది. ఉమ్మడి జిల్లా నుంచే కాకుండా ఇతర జిల్లాల, కర్నాటక, మహారాష్ట్రాల నుంచి వేలాది మంది భక్తులు తరలివచ్చారు. అమావాస్య కలిసి రావడంతో ఆదివారం రాత్రికే భారీగా భక్తులు చేరుకున్నారు. సోమవారం ఉదయం గుండంలో స్నానాలు ఆచరించిన భక్తులు శ్రీరామలింగేశ్వరస్వామి దర్శనానికి బారులు తీరారు. ముందు జాగ్రత చర్యగా ఎస్ఐ చంద్రకాంత్ తన సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేశారు. పాంబండ నుంచి కులకచర్ల చౌరస్తా వరకు ట్రాఫిక్ నియంత్రణ చేపట్టారు. దేవాలయ ఈవో స్నేహలత భక్తులకు ఇబ్బందులు కలుగకుండా తగు చర్యలు తీసుకున్నారు. పూజారులు దశరథం, పాండు వచ్చిన భక్తులకు దర్శనం కల్పించారు. వర్షాలు కురవాలని బండపై నుంచి కిందకు భక్తులు వరదపాశం జారపోశారు. సాయంత్రం ఎద్దుల బండ్లతో పాటు పలు వాహనాలు దేవాలయం చుట్టూ తిప్పి మొక్కులు తీర్చుకున్నారు. పాంబండ దేవాలయంలో ఎంపీపీ అరుణరాజప్ప ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ రామలింగం, ఎంపీటీసీ రాములు, వేలాది మంది భక్తులు పాల్గొన్నారు.


దర్శనానికి బారులు తీరిన భక్తులు


గుండంలో స్నానాలు చేస్తున్న భక్తులు

దామగుండంకు తరలివచ్చిన భక్తులు

పూడూరు: శ్రావణమాసం చివరి సోమవారం అమావాస్యను పురస్కరించుకుని మండల వ్యాప్తంగా ఆలయాలన్నీ భక్తులతో నిండిపోయాయి. మండల కేంద్రంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన దామగుండం రామలింగేశ్వర ఆలయానికి భక్తులు పోటెత్తారు. ఆలయ సన్నిధిలో గల కోనేరులో స్నానాలాచరించి స్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. భక్తులందరికి సహపంక్తి భోజనాలతో పాటు అన్నదాన వితరణ గావించారు.


దామగుండంలో రామలింగేశ్వరస్వామి ఆలయంలో..

బస్ షెల్టరు ఏర్పాటు చేయాలని రాస్తారోకో


రాస్తారోకోతో నిలిచిపోయిన వాహనాలు

పరిగి: తుంకులగడ్డ(విద్యారణ్యపురి) గేట్ వద్ద బస్ షెల్టరు ఏర్పాటు చేయాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు రస్తారోకో నిర్వహించారు. సోమవారం పరిగి ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో తుంకులగడ్డ గేట్ దగ్గర బీజాపూర్ రోడ్డుపై గంట పాటు రస్తారోకో చేశారు. ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి నాగవర్ధన్ మాట్లాడుతూ, వర్షాకాలంలో విద్యార్థులు బస్ షెల్టరు లేక వర్షానికి తడుస్తూ ఇబ్బందులు పడుతున్నారన్నారు. రోడ్డుపై ఎక్కడి వాహనాలు అక్కడే నిల్చిపోవడంతో విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడికి చేరుకొని పలువురిని అదుపులోకి తీసుకొని విద్యార్థులతో మాట్లాడి అక్కడి నుంచి పంపించారు. అనంతరం అదుపులోకి తీసుకున్న వారిని వదిలేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు శ్రీనివాస్, సాయిరాం, విద్యార్థులు పాల్గొన్నారు.

రాఘవాపూర్‌ను

పంచాయతీగా ఏర్పాటు చేయాలని వినతి

పరిగి: మండల పరిధిలోని రాఘవపూర్ గ్రామాన్ని గ్రామ పంచాయతీగా గుర్తించాలని ఆ గ్రామస్తులు డిమాండ్ చేశారు. సోమవారం వికారాబాద్ జిల్లా కలెక్టరేట్‌లో వినతిపత్రాన్ని అందజేశారు. కాడ్లాపూర్ గ్రామ పంచాయతీ అనుబంధ గ్రామంగా కొనసాగుతున్న తమ గ్రామాన్ని పంచాయతీగా ఏర్పాటు చేయాలి. ప్రధాన రహదారికి చేరువగా ఉన్న తాము ఆయా పనుల నిమిత్తం కాడ్లాపూర్‌కు వెళ్లాలంటే వృద్ధులు, మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కుంటున్నామని వినతి పత్రంలో కోరారు. కార్యక్రమంలో నాయకులు జగన్, ఆంజనేయులు, ఎండీ గౌస్, అంజిలయ్య, విజయేందర్‌రెడ్డి, నాగేశ్, రాఘవేందర్, శ్రీనివాస్ ఉన్నారు.

ప్రజలకు చేరువగా కార్యదర్శులు

కులకచర్ల: గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు అందుబాటులో ఉండాలని ఎంపీడీవో సురేష్‌బాబు సూచించారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఇంటి పన్నులు వసూలు 100 శాతం పూర్తి కావాలన్నారు. పన్నుల వసూలు ఆన్‌లైన్‌లో పొందుపరచాలని తెలిపారు.

సమ్మెలో తపాలా సిబ్బంది..

ఇబ్బందుల్లో ఆసరా లబ్ధిదారులు


పింఛన్ కోసం ఎదురు చూస్తున్న లబ్ధిదారులు

కులకచర్ల: ప్రభుత్వం అందిస్తున్న ఆసరా పింఛన్లు ఇంత వరకు పూర్తిస్థాయిలో పంపిణీ కాలేదు. తపాలా ఉద్యోగుల సమ్మె ఇందుకు ప్రధాన కారణంగా మారింది. తమ డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ గ్రామీణ తపాలా ఉద్యోగులు చేపడుతున్న సమ్మె 6వ రోజుకు చేరింది. సమ్మె ప్రభావం ఆసరా పింఛన్‌దారులపై పడుతుంది. తపాలా సిబ్బంది సమ్మెతో పింఛన్ పొందే లబ్ధిదారులు ఆందోళన చెందుతున్నారు. సోమవారం కులకచర్లలో బ్రాంచ్ పోస్టుమాస్టర్ కొంత మందికి మాత్రం పింఛన్లు పంపిణీ చేశారు.

కేంద్రప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

పరిగి: తపాల ఉద్యోగులు సమ్మె సోమవారం ఆరవరోజు చేరుకుంది. పరిగి మండలంలోని ఆయా గ్రామాల్లో పని చేస్తున్న పోస్టల్ ఉద్యోగులు గురువారం పరిగి పోస్టాఫీస్ ఎదుట బైఠాయించి నిరసనను వ్యక్తం చేశారు. సంఘం నాయకులు బి.హరినాథ్‌రెడ్డి, ఖమ్మర్‌పాషా మాట్లాడుతూ, వేతనసవరణ చేసి కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గ్రామీణ తపాల ఉద్యోగుల సంఘం నాయకులు శేఖర్, నర్సింహులు, భూపతిరెడ్డి పాల్గొన్నారు.


పరిగిలో తపాలా ఉద్యోగుల సమ్మె

'కాంట్రాక్టు ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి'

పూడూరు: తెలంగాణ సర్వశిక్షా అభియాన్ కాంట్రాక్టు ఉద్యోగుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఆ సంఘం మండల కమిటీ సభ్యులు డిమాండ్ చేశారు. సోమవారం ఈ విషయమై స్థానిక తహసీల్దార్ కిషన్, ఈవో పీఆర్డీ జయరాంలకు వేర్వేరుగా వినతి పత్రాలు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ, ఉద్యోగ భద్రతతో పాటు సమాన పనికి సమాన వేతనం, ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించి ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా అన్ని సదుపాయాలు కల్పించాలన్నారు. మహిళా ఉద్యోగులకు వేతనంతో కూడిన మెటర్నరీ సెలవులు ఇవ్వాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా అన్ని సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాఘవేందర్, ప్రశాంత్, గాలయ్య, పండరయ్య, హశ్మత్, రమాదేవి, తిరుమలేశం పాల్గొన్నారు.


వినతిపత్రం అందజేస్తున్న సీఆర్‌పీలు

'సెప్టెంబరు 1న

సామూహిక సెలవు ప్రకటించాలి'

దోమ: సీపీఎస్ విధానం రద్దుపై సెప్టెంబరు 1న ఉపాధ్యాయులకు సామూహిక సెలవు ప్రకటించాలని సోమవారం దాదాపూర్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయుడికి వినతి పత్రం అందజేశారు. పలువురు ఉపాధ్యాయులు మాట్లాడుతూ, 2004 నుంచి సీపీఎస్ విధానం ప్రవేశ పెట్టడంతో ఉద్యోగ, ఉపాధ్యాయ కుటుంబాలకు సామాజిక భద్రత లోపించిందన్నారు.


వినతి పత్రం ఇస్తున్న ఉపాధ్యాయులు

నేటి నుంచి త్రీఆర్స్‌పై

అవగాహన సదస్సులు

దోమ: 22 నుంచి 24 వరకు త్రీఆర్స్‌పై స్కూల్ కాంప్లెక్స్ పాఠశాలల్లో ఉపాధ్యాయులకు అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తున్నట్లు ఎంఈవో హరిశ్చందర్ తెలిపారు. 22న జడ్పీహెచ్ఎస్ దాదాపూర్ పాఠశాలలో సాంఘీకశాస్త్రం, కిష్టాపూర్ ఉన్నత పాఠశాలలో జీవశాస్త్రం, హిందీ, 24న బొంపల్లి ఉన్నత పాఠశాలలో భౌతికశాస్త్రం, ఇంగ్లీష్, దోమ బాలుర ఉన్నత పాఠశాలలో గణితం, తెలుగు సబ్జెక్ట్‌లపై ఉపాధ్యాయులకు అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సదస్సులు ఉదయం 9:30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరుగుతాయని తెలిపారు.

మొక్కలు నాటే కార్యక్రమాన్ని

వేగవంతం చేయాలి

పూడూరు: హరితహారం మొక్కలు నాటే కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని తహసీల్దార్ కిషన్, ఈవోపీఆర్డీ సిటి.జయరాం అన్నారు. సోమవారం పూడూరు మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో వారు మాట్లాడారు. పలువురు ప్రజాదర్బార్‌లో పలు సమస్యలపై అధికారులకు వినతులు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో కార్యాలయ సూపరింటెండెంట్ వరలక్ష్మి, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

విమోచన దినాన్ని అధికారికంగా నిర్వహించాలని వినతి

పరిగి: సెప్టెంబర్17న తెలంగాణ విమోచన దినాన్ని ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం పరిగిలో బీజేపీ మండల అధ్యక్షుడు పెంటయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు రాము, జిల్లా కార్యదర్శి రాంచందర్ పార్టీ నాయకులతో కలిసి స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహశీల్దార్ గోవిందమ్మకు వినతి పత్రాన్ని అందజేశారు. మహిళామోర్చా జిల్లా కార్యదర్శి రహిమాభేగం, మాజీ ఎంపీటీసీ సుశీల, మైనారిటీ మోర్చా జిల్లాఉపాధ్యక్షుడు రహిమోద్దీన్, నాయకులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న ఎస్‌పీఎం కార్మికుల సమ్మె

పరిగి: విద్యుత్‌శాఖలో పనిచేస్తున్న ఎస్పీఎం కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని సిఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఎం. వెంకటయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిఐటీయూ ఆధ్వర్యంలో పరిగి విద్యుత్ కార్యాలయ ఆవరణ లో ఎస్పీఎం కార్మికులు నిర్వహిస్తున్న సమ్మె సోమవారానికి 22వ రోజుకు చేరుకుంది. విద్యుత్ తీగలకు వేలాడుతూ నిరసన వ్యక్తం చేస్తున్న కార్మికులకు ఆయన మద్దతు తెలిపి మాట్లాడారు.

ఇంటింటి సర్వేకు సహకరించాలి: తహసీల్దార్

దోమ: రెవెన్యూ అధికారులు నిర్వహిస్తున్న ఇంటింటి సర్వేకు ప్రతి రైతు సహకరించాలని తహసీల్దార్ అజీజ్‌ఉన్నీసా అన్నారు. సోమవారం మండల పరిధిలోని శివారెడ్డిపల్లి, బుద్లాపూర్, పాలెపల్లి గ్రామాల్లో రెవెన్యూ అధికారులు ఇంటింటి సర్వే నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్ఐ సురేష్‌కుమార్, వీఆర్వోలు పాల్గొన్నారు.



బసవేశ్వర జాతర ఉత్సవాలు ఘనంగా జరిగాయి. మండల పరిధిలోని చంద్రకల్ గ్రామంలో బసవేశ్వర జాతర ఉత్సవాలను సోమవారం నిర్వహించారు. శ్రావణమాసం ముగింపు సోమవారాన్ని పురస్కరించుకొని బసవేశ్వరుడి ఉత్సవాలను చేపట్టారు. ఉత్సవాలకు చుట్టు ప్రక్కల గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. - దౌల్తాబాద్

సోలార్‌తో ఉపయోగాలెన్నో..

విద్యుత్ అవసరాలు రోజురోజుకు పెరుగుతున్నాయి. బొగ్గు, గ్యాస్ ఆధారిత విద్యుత్ ఉత్పత్తి కష్టతరమవుతోంది. ఈ నేపథ్యంలో ప్రత్యామ్నాయ వనరులపై ప్రభుత్వం దృష్టి సారిస్తోంది. అందులో భాగంగానే సౌరశక్తి వినియోగానికి ప్రాధాన్యమిస్తోంది. గృహస్తులు సౌరవిద్యుత్‌ను ఉత్పత్తి చేసి తమ అవసరాలు పోను మిగులును ట్రాన్స్‌కోకు విక్రయించుకునే వెసులుబాటును కల్పిస్తోంది. అవసరమైన యూనిట్ ఏర్పాటు కూడా 40 శాతం రాయితీ ఇస్తోంది.

● యూనిట్ల ఏర్పాటుకు ప్రభుత్వ ప్రోత్సాహం ● గృహ అవసరాలు పోను మిగులు విద్యుత్ విక్రయం



సౌరశక్తి పలకలు

కొడంగల్‌రూరల్: ఆసక్తి ఉండాలే కానీ...కాస్త విశాలమైన ఆవరణ ఉన్న ప్రతి ఇంటి నుంచి సౌర విద్యుత్ ఉత్పత్తిని చేయవచ్చు. మినిస్ట్రీ ఆఫ్ న్యూ రెన్యుబుల్ ఎనర్జీ (ఎం ఎన్ ఆర్ ఈ) ద్వారా కేంద్ర ప్రభుత్వం దీనిని ప్రోత్సహిస్తోంది. యూనిట్ ఏర్పాటుకు భారీ రాయితీలను సైతం ఇస్తోంది. యూనిట్‌ను నెలకొల్పేందుకు అయ్యే ఖర్చులో 40 శాతాన్ని కేంద్రమే భరిస్తోంది. కిలో వాట్ విద్యుత్ వినియోగం దాటని ప్రతి వినియోగదారుడు ఈ తరహా విద్యుత్ ఉత్పత్తికి అర్హులు. కిలోవాట్ విద్యుత్ ఉత్పత్తి దాదాపు రూ.1 లక్ష వరకు ఖర్చువుతుంది. ముందు గృహస్తుడే పెట్టుబడి పెడితే తర్వాత రాయితీలు వారికి అందుతాయి. ఆసక్తి ఉన్న వారు ముందుగా ట్రాన్స్‌కో ఏడీఈ కార్యాలయాల వద్ద ఉన్న కాల్ సెంటర్‌లలో దరఖాస్తు చేసుకోవాలి. రూ.1,000 రుసుమును చెల్లించి పేర్లు నమోదు చేసుకుంటే సరిపోతుంది. అధికారులు పరిశీలన అనంతరం సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తారు.

విధానం ఇలా..

రూట్ ఆప్/నెట్ మీటరింగ్ పద్దతిలో దరఖాస్తు చేసుకునే వారికి కనీసం 12/20 అడుగుల స్థలం ఇంటిపై భాగంలో ఉండాలి. ఇంటి మీటరు బిల్లు నకలు, సౌరపలకలు బిగించాలనుకునే స్థలం ఫోటో, సెల్ నెంబర్ వివరాలను కాల్ సెంటర్‌లో నమోదు చేసుకోవాలి. రూ.1,000 రుసుముతో నమోదు చేయించిన తర్వాత సంబంధిత దరఖాస్తులను డీఈ కార్యాలయానికి చేర్చాలి. డీఈ, ఏడీఈ, ఏఈల సంయుక్త విచారణ అనంతరం సాధ్యాసాధ్యాలపై తుది నివేదికను అందిస్తారు. అన్ని విధాల అనుకూలంగా ఉంటే వినియోగదారులు ప్రైవేట్ ఏజెన్సీ ద్వారా పూర్తి స్థాయిలో సోలార్ యూనిట్‌ను పెట్టుకోవచ్చును. ఆ నివేదికను అందుకున్న ట్రాన్స్‌కో అధికారులు 40 శాతం రాయితీ కోసం కేంద్ర ఇంధన వనరుల మంత్రిత్వ శాఖ వారికి సిఫార్సు చేయడం జరుగుతుంది. అక్కడి నుంచి వినియోగదారులకు ప్రణాళికబద్ధంగా రాయితీ అందుతుంది. ఇది నిరంతర ప్రక్రియగా కొనసాగుతుంది.

● ఉత్పత్తి, వినియోగం, అమ్మకం...

ఇంటిపై సోలార్ యూనిట్ ఏర్పాటు పూర్తయ్యాక సౌరశక్తి ఆధారంగా విద్యుత్ ఉత్పత్తి అవుతోంది. దాన్ని వినియోగదారుడు నేరుగా వినియోగించుకోవచ్చును. మిగులును ట్రాన్స్‌కో వారికి బదలాయించవచ్చు. ఇందుకు ప్రత్యేకంగా టు అండ్ ప్రో అనే పరికరాన్ని ఏర్పాటు చేస్తారు. ట్రాన్స్‌కో వారికి చేరిన విద్యుత్‌కు సంబంధించి యూనిట్‌కు రూ.3-53 పైసలు చెల్లిస్తుంది. ఈ మొత్తాన్ని ప్రతి 6 నెలలకో సారి ఖాతాలో జమ చేయడం జరుగుతుంది. వినియోగదారుడు వాడుకున్న విద్యుత్, చేసిన సౌర విద్యుత్ ఉత్పత్తి మధ్య తేడాను బట్టి బిల్లు చెల్లింపు విధింపు ఉంటుంది.

● ఉపయోగాలెన్నో...

నెట్ మీటరింగ్ పద్దతితో ఎవరి ఇంటికి వారే విద్యుత్ సౌకర్యం ఏర్పాటు చేసుకోవచ్చును వేసవిలో విద్యుత్ కోతలు, లో ఓల్టేజీ సమస్యను అధిగమించవచ్చు. సౌర పలకలపై దుమ్ము, దూళి లేకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తే సరిపోతుంది. ఇతరాత్ర మరమ్మతులకు గురైతే పరికరాలను ఏర్పాటు చేసిన సంస్థే 5 సంవత్సరాల వరకు బాధ్యత వహిస్తుంది. ఈ విద్యుత్‌ను బ్యాటరీల ద్వారా నిల్వ చేసుకునే అవకాశం ఉండదు. ఉత్పత్తి అయ్యే విద్యుత్ సదరు గృహ యజమాని వినియోగించుకోవడం లేదా ట్రాన్స్‌కోకు ఇవ్వడం జరుగుతుంది.

ఆలయాల్లో ప్రత్యేక పూజలు



ఆంజనేయస్వామి ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న భక్తులు

కొడంగల్: నెల రోజుల పాటు నియమ, నిష్టలతో ఉపవాసాలతో చేపట్టిన ప్రజలు శ్రావణమాసం ముగింపు సోమవారాన్ని పురస్కరించుకొని సోమవారం పట్టణంలోని శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయం, అభయాంజనేయస్వామి ఆలయం తదితర ఆలయాల్లో ప్రజలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల పరిధిలోని నీళ్లపల్లి ఏకాంబరేశ్వర ఆలయంలో భక్తులు పెద్ద ఎత్తున తరలి వెళ్లి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఆలయాలకు పోటెత్తిన భక్తులు

కొడంగల్‌రూరల్: శ్రావణమాసం సోమవారాన్ని పురస్కరించుకొని సోమవారం పట్టణంలోని గాడిబావి శివాలయం, మహాదేవుని ఆలయం, నగరేశ్వర ఆలయం, ఎరన్‌పల్లిలో ఆంజనేయస్వామి ఆలయం, ఐనన్‌పల్లి గ్రామంలో ఆంజనేయస్వామి ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు చేపట్టారు. పట్టణంలోని నిరంజన మఠంలో నిత్య రుద్రాభిషేకంలో భాగంగా సర్పంచ్ వెంకట్‌రెడ్డి కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

'గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించాలి'



కొడంగల్ సమావేశంలో మాట్లాడుతున్న సీఐ శంకర్

కొడంగల్: వినాయక చవితి ఉత్సవాలను శాంతియుతంగా నిర్వహించేందుకు అన్ని వర్గాల ప్రజలు సమన్వయంతో ముందుకు వెళ్లాలని సీఐ శంకర్, తాహసీల్దార్ వెంకటేష్. ఎంపీడీఓ వీరబ్రహ్మాచారి ఎస్సైలు దాస్రు, సతీశ్, చంద్రశేఖర్‌లు పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక పోలీస్‌స్టేషన్ ఆవరణలో ప్రజాప్రతినిధులు, వివిధ వర్గాల నాయకులతో సమావేశాన్ని నిర్వహించారు. కులమతాలకతీతంగా ప్రజలు సోదరభావంతో మెలుగుతూ చవితి, బక్రీద్ ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలన్నారు. వినాయకుల ప్రతిష్టాపనకు తప్పనిసరిగా పోలీసుల అనుమతులు తీసుకోవాలని సూచించారు. వినాయకుల ప్రతిష్టాపనతో మొదలుకొని నిమజ్జనం వరకు మండపాల కమిటీ సభ్యులు బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. వినాయక నిమజ్జనం రోజు డీజేలకు ఎలాంటి అనుమతులు లేవన్నారు. ఈ సమావేశంలో వివిధ పార్టీల నాయకులు వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

బొంరాస్‌పేట్‌లో

బొంరాస్‌పేట్: వినాయక చవితి ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించేందుకు అందరూ సహకరించాలని సీఐ శంకర్ పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక పోలీస్‌స్టేషన్ ఆవరణలో ప్రజాప్రతినిధులు, వివిధ వర్గాల నాయకులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ వినాయక ప్రతిష్టాపనతో పాటు నిమజ్జనం వరకు శాంతి భద్రతలకు విఘాతం కలిగించకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. సమావేశంలో ఎంపీపీ మంగమ్మ, పీఏసీఎస్ చైర్మెన్ నారాయణ, ఎస్సై శ్రీనివాస్, సర్పంచ్‌లు, పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న నాయకులు

సీసీ రోడ్డు పనులు షురూ



రోడ్డు పనులు చేపడుతున్న సిబ్బంది

కొడంగల్‌రూరల్: 14వ ఆర్థిక సంఘం నిధులతో గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించినట్లు సర్పంచ్ మోతిబాయి అన్నారు. సోమవారం మండల పరిధిలోని పర్సాపూర్ గ్రామంలో గ్రామ పంచాయతీ సమీపంలో 14వ ఆర్థిక సంఘం నిధులు రూ.2 లక్షలతో పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మోతిబాయి మాట్లాడుతూ సీసీ రోడ్డు నిర్మాణంతో పంచాయతీ సమీపంలోని ఇళ్ల సముదాయాల మధ్య బురదమయం కాకుండా ఉంటుందన్నారు. నాయకులు దత్తునాయక్, బుగ్గప్ప, గ్రామస్థులు ఉన్నారు.

● నేడు బ్యాంకుల బంద్

కొడంగల్‌రూరల్: దేశ వ్యాప్త బ్యాంకు ఉద్యోగుల బంద్‌లో భాగంగా మంగళవారం బ్యాంకు సిబ్బంది బంద్‌లో పాల్గొంటున్నట్లు బ్యాంకు అధికారులు సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. దేశ వ్యాప్త సమ్మెలో భాగంగా మంగళవారం బ్యాంకు సిబ్బంది విధులకు హాజరు కావడం లేదని పేర్కొన్నారు.

వ్యవసాయ విద్యుత్ సరఫరా వేళలు మార్చాలని వినతి

బొంరాస్‌పేట్: వ్యవసాయ పంపు సెట్ల కోసం రాత్రి వేళలో సరఫరా చేసే విద్యుత్ సమయాన్ని మార్చాలని తహసీల్దార్ రాజేందర్‌రెడ్డికి వినతి పత్రం అందించారు. ప్రజావాణిలో భాగంగా సోమవారం తహసీల్దార్‌కు మెట్లకుంట ఎంపీటీసీ నర్సిములునాయుడు, దుద్యాల సర్పంచ్ సోమ్‌నాథ్ వినతి పత్రం అందించారు. గతంలో విద్యుత్ సరఫరా రాత్రి వేళల్లో ఇచ్చే 3 గంటల విద్యుత్‌ను రాత్రి 8 గంటల నుంచి 11 గంటల వరకు, తెల్లవారుజామున 3 గంటల నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరా చేసే వారన్నారు. ఇటీవల వారం రోజుల నుంచి ఈ విద్యుత్ సరఫరా రాత్రి వేళలో సమయాన్ని మార్చుతూ రాత్రి 11 గంటల నుంచి 3 గంటల వరకు, ఉదయం 3 గంటల నుంచి 6 గంటలు సరఫరా చేయడంతో రైతులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నట్లు పేర్కొన్నారు.



వినతి పత్రం అందిస్తున్న ప్రజాప్రతినిధులు

దౌల్తాబాద్‌లో కొనసాగుతున్న భూ సర్వే

దౌల్తాబాద్: రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న భూ సర్వేలో భాగంగా మండలంలోని చంద్రకల్ గ్రామంలో తహసీల్దార్ సూర్యనారాయణరావు ఆధ్వర్యంలో సమగ్ర భూ సర్వేను సోమవారం నిర్వహించారు. గ్రామంలో రైతుల భూ సమస్యల పరిష్కారం కోసం సర్వే నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ తెలిపారు. కార్యక్రమంలో వివిధ గ్రామాల వీఆర్ఓలు రాములు, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

'మైనర్లతో పనిచేయిస్తే కఠిన చర్యలు'

కోట్‌పల్లి(బంట్వారం) : మైనర్లను పనిలో పెట్టుకున్నవారిపై కఠిన చర్యలు ఉంటాయని మండల చైల్డ్‌లైన్ ప్రతినిధి శ్రీనివాస్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో పలు పార్టీల నాయకులతో, ప్రతినిధులతో రౌండ్‌టేబుల్ సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వ్యాపారస్తులు మైనర్లను పనిలో పెట్టుకుంటే వారిపై చర్యలు తప్పవన్నారు. ఎక్కడైన మైనర్లు పనిచేస్తున్నట్లు ఉంటే వెంటనే 1098కు సమాచారం అందించాలన్నారు. అలాగే మైనర్ బాలికలకు వివాహం చేస్తే వారికి సంబంధించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పతంగే పాండు, శ్రీశైలం, శేఖర్‌లు పాల్గొన్నారు.


కలెక్టర్ దివ్యకు వినతిపత్రం అందజేస్తున్న సెర్ప్ మండల స్థాయి అకౌంటెంట్స్, కంప్యూటర్ ఆపరేటర్లు

సమస్యలు పరిష్కరించాలి..

కలెక్టర్‌ను కోరిన మండల స్థాయి ఉద్యోగులు

వికారాబాద్ అర్బన్ : గ్రామీణాభివృద్ధి మండల స్థాయిలో పనిచేస్తున్న అకౌంటెంట్స్, కంప్యూటర్ ఆపరేటర్ల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని మండల స్థాయి ఉద్యోగులు సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్‌ను కోరారు. ఈ సందర్భంగా మండల స్థాయి ఉద్యోగుల సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు నవీన్‌కుమార్ మాట్లాడుతూ గత ఆరు రోజులుగా డీఆర్‌డీఏ కార్యాలయ ఆవరణలో సమస్యలు పరిష్కరించాలని నిరవధిక సమ్మె చేపట్టడం జరుగుతుందన్నారు. వెంటనే ప్రభుత్వం సెర్ప్ హెచ్ఆర్ పాలసీని వర్తింపచేయాలన్నారు. కనీస వేతనం రూ. 18,500, అటెండర్‌కు రూ. 10,500లు వేతనం అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్‌కేవీ జిల్లా అధ్యక్షుడు బి.కృష్ణయ్య, సంఘం నాయకులు పాల్గొన్నారు.

సేవ చేయాలనే ఆలోచన రావాలి

ఎంపీపీ సామల భాగ్యలక్ష్మి


విద్యార్థులకు నోటు పుస్తకాలు అందజేస్తున్న ఎంపీపీ భాగ్యలక్ష్మి

వికారాబాద్ అర్బన్ : ప్రతి మనిషిలో పక్కవారికి సేవ చేయాలనే ఆలోచన రావాలని మండల పరిషత్ అధ్యక్షురాలు సామల భాగ్యలక్ష్మి ఎల్లారెడ్డి అన్నారు. సోమవారం మున్సిపల్ పరిధిలోని శివారెడ్డిపేట, ఎన్నెపల్లి, గరిట్‌నగర్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో భారత్ సేవాశ్రమ సంఘం ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచితంగా నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆమె మాట్లాడుతూ నేటి సమాజంలో ఎవరి జీవితం వారే అన్నవిధంగా బతుకుతున్నారని పక్కవారికి సహాయం చేసే గుణం ఎవరికి ఉండటం లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో బాబుసింగ్, భారత్ సేవాశ్రమ సంఘం నిర్వాహకులు చింతవర్ సుధాకర్, స్థానిక కౌన్సిలర్ మధుకర్, ప్రధానోపాధ్యాయులు అనంత్‌రెడ్డి, ఉపాధ్యాయులు ప్రతాప్ రెడ్డి, బీఎన్‌రెడ్డి, బాల్‌కుమార్, సత్యనారాయణ, అంజిరెడ్డి, సుహాషిణి, సుజాతలు పాల్గొన్నారు.

'తండాలను పంచాయతీలుగా చేయాలి'


మంత్రి మహేందర్‌రెడ్డికి వినతి పత్రం అందజేస్తున్న కోట్‌పల్లి మండల నాయకులు

కోట్‌పల్లి(బంట్వారం) : మండల పరిధిలోని బర్వాద్ తండా, మద్దుల్ తండాలను గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేయాలని సోమవారం మండల టీఆర్ఎస్ నాయకులు, తండావాసులు హైదరాబాద్‌లోని మంత్రి మహేందర్‌రెడ్డికి ఆయన నివాసంలో వినతి పత్రం అందజేశారు. ఈ సంద్బంగా వారు మాట్లాడుతూ, సీఎం కేసీఆర్ తండాలను పంచాయతీలుగా ఏర్పాటు చేయడం ఎంతో సంతోషకరమన్నారు. అందుకు మండలంలో ఉన్న తండాలన్నింటిని సర్వే చేయించి వెంటనే పంచాయతీలుగా చేయాలని వినతి పత్రం అందజేశామని వారు తెలిపారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు లింగయ్య, నాయకులు సోమేశ్వర్, సత్యం, వెంకటయ్య, తండావాసులు పాల్గొన్నారు.

వైభవంగా పార్వతీ పరమేశ్వరుల కల్యాణం

బుగ్గరామలింగేశ్వర క్షేత్రానికి భక్తుల తాకిడి

వికారాబాద్ అర్బన్ : శ్రావణమాసం చివరి సోమవారం పురస్కరించుకుని శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో పార్వతీ పరమేశ్వరుల కల్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉదయం అభిషేకం, గంగాపూజ నిర్వహించారు. అనంతరం బుగ్గ రామలింగేశ్వరస్వామికి మహన్యాస పూర్వక రుద్రాభిషేకం చేశారు. ప్రముఖ వేద పండితులు మఠపతి సాంబశివశర్మ నేతృత్వంలో శ్రీమల్లికార్జున భవనం ప్రధాన అర్చకుడు బసవరాజుస్వామి, దేవాలయ ప్రధాన అర్చకులు శ్రీకాంత్, శివశంకర్, రజనీకాంత్ స్వాముల వేద మంత్రోచ్ఛరణల మధ్య పార్వతీ పరమేశ్వరుల కల్యాణ మహోత్సవం కన్నుల పండువగా జరిగింది. అశేష భక్త జనులు శివశివ శంభో.. శంభోశంకర, హరహర శంభో.. శంభోశంకర అనే నామ స్మరణల మధ్య స్వామి వారి కల్యాణాన్ని ఆలయ ట్రస్టీ సభ్యులు ఎస్.ఆత్మలింగం, ఎస్.మల్లికార్జున్ దంపతులు నిర్వహించారు. ఈ కల్యాణానికి మహిళలు అధిక సంఖ్యలో హాజరై శివ పార్వతులకు పట్టు వస్త్రాలు, రవికె దుస్తులు, వడిబియ్యం సమర్పించారు. స్వామివారిని దర్శించుకునేందుకు వచ్చిన భక్తులతో ఆలయ పరిసరాలు కిటకిటలాడాయి. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సత్య నారాయణ, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, కౌన్సిలర్ అర్ద సుధాకర్‌రెడ్డి, కౌన్సిలర్ రాజ మల్లయ్య, సర్పంచ్ రామచన్‌నాయక్, ఆమని భద్రప్ప, పటేల్ సంగమేశ్వర్‌రావు, పోలె సర్వేశం, కె.వీరేశం, శివ రాజ్, వరద వైద్యనాథ్, చెక్క వీరన్న, ప్యాట మల్లేశం, పార్వతయ్యస్వామి, బుచ్చయ్యస్వామి, టీఆర్ఎస్ నాయకులు ఎల్లారెడ్డి, గొడుగు పాండు, పులుమద్ది మల్లేశం స్వామి, నాగరాజు, మహేశ్వర్, చంద్రకళ, లలిత, పద్మలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేవాలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు ఆత్మలింగం భక్తులకు అన్నదానం చేశారు.


కల్యాణ శోభలో పార్వతీ పరమేశ్వరులు


పార్వతీ పరమేశ్వరులకు హారతి ఇస్తున్న ఆత్మలింగం దంపతులు

భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు



ఆలయం చుట్టూ ప్రదక్షణలు నిర్వహిస్తున్న భక్తులు, గుండంలో స్నానాలు చేస్తున్న భక్తులు

మోమిన్‌పేట : శ్రావణ మాసం చివరి సోమవారం సందర్భంగా మండలంలోని శ్రీ రామలింగేశ్వరస్వామి దేవాలయం, వెల్‌చాల్ శ్రీ లక్ష్మి నరసింహస్వామి దేవాలయం, టేకులపల్లి మల్లికార్జునస్వామి దేవాలయం, ఎన్కతల శివనర్సద దేవాలయం, మోమిన్‌పేటలోని మల్లికార్జున దేవాలయం, శంభు దేవాలయం, ప్రభు, విఠలేశ్వర దేవాలయాల్లో వేలాది సంఖ్యలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మొక్కులు తీర్చుకుని తీర్థప్రసాదాలను అందుకున్నారు. లక్ష్మీనరసింహస్వామి, రామలింగేశ్వరస్వామి ఆలయాలలో భక్తుల తాకిడి అధికంగా ఉండడం వల్ల జాతర మహోత్సవాలను తలపించాయి. ఎడ్లబండ్లల్లో, ద్విచక్ర వాహనాలు, ఆటోలలో, కార్లలో, పలువురు భక్తులు చుట్టుపక్కల మండలాల నుంచి దేవాలయాలకు చేరుకుని స్వామివారి దర్శనం కోసం గంటల తరబడి క్యూలో నిలుచున్నారు. గుండాలలో పుణ్యస్నానాలు చేసి స్వామివారికి నైవేద్యాలు సమర్పించారు. దేవాలయాల ప్రాంగణంలో భక్తులు తమ మొక్కులను తీర్చుకుని తీర్థప్రసాదాలను భక్తి శ్రద్ధలతో పొలాలకు తీసుకువెళ్లి చల్లారు. పంటలు బాగుండాలని వేడుకున్నారు. స్వామి వారిని దర్శించుకున్న వారిలో పలువురు ప్రముఖులు ఉన్నారు.

రామలింగేశ్వరస్వామిని దర్శించుకున్న టీడీపీ తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కరణం రామకృష్ణ



మోమిన్‌పేట : శ్రావణ మాసం చివరి సోమవారం పురస్కరించుకుని మోమిన్‌పేట మండలం రాళ్లగుడుపల్లి గ్రామ శివారులో ప్రసిద్ధి చెందిన శ్రీ రామలింగేశ్వరస్వామి దేవాలయంలో సోమవారం టీడీపీ తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కరణం రామకృష్ణ ప్రత్యేక పూజలు చేశారు. చివరి శ్రావణ సోమవారం జాతర సందర్భంగా పలువురు భక్తులతో కలిసి దేవాలయంలో పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యక్రమాల కమిటీ అధ్యక్షుడు బిచ్చిలింగం, మండల టీడీపీ పార్టీ అధ్యక్షుడు సిరాజుద్దీన్, నాయకుల విజయ్, వరప్రసాద్‌రెడ్డి, ఆగమయ్యలు పాల్గొన్నారు.

సొమ్ము ఒకరిది సోకొకరిదిగా ప్రభుత్వ పాలన

బీజేపీ బేటి బచావ్ బేటి పడావ్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఉమా



సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ బేటి బచావ్ బేటి పడావ్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఉమ

వికారాబాద్ అర్బన్ : రాష్ట్ర ప్రభుత్వం తీరు సొమ్ము ఒకరిది సోకు ఒకరిది అన్న విధంగా తయారైందని బీజేపీ బేటి బచావ్ బేటి పడావ్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఉమ అన్నారు. సోమవారం స్థానిక బీజేపీ కార్యాలయంలో బీజేపీ మహిళా మోర్చ అధ్యక్షురాలు సుచరితరెడ్డి ఆధ్వర్యంలో జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు కేంద్రం నుంచి సహాయం అందుతుందని పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ మహిళా రక్షణ కోసం రెండు సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని అందులో ఒకటి బేటి బచావ్ బేటి పడావ్ అనే కార్యక్రమం అన్నారు. ఈ పథకం ముఖ్య ఉద్దేశం మహిళలను రక్షించి వారిని బాగా చదివించాలనేది లక్ష్యమన్నారు. బీజేపీ అధ్యక్షుడు ప్రహ్లదరావు మాట్లాడుతూ, బీజేపీ పార్టీలో మహిళా పాత్ర కీలకమన్నారు. కులమతాలకు అతీతంగా అందరూ పార్టీలోకి వస్తున్నారన్నారు. మహిళా మోర్చ జిల్లా అధ్యక్షురాలు సుచరితరెడ్డి మాట్లాడుతూ, మహిళలను రాజకీయంగా చైతన్యం చేసేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. అనంతరం జిల్లా మహిళా మోర్చ కమిటీని ఎన్నుకుని వారికి నియామక పత్రాలు అందజేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శులుగా రాణి, సరోజ, ఉపాధ్యక్షులుగా లక్ష్మిరెడ్డి, పద్మలత, అనసూయ, కార్యదర్శులుగా నిర్మలరెడ్డి, లక్ష్మి, భాగ్యమ్మ, రహిమాబేగంలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షురాలు, కౌన్సిలర్ అంజలి, రాష్ట్ర కార్యదర్శి అనంత పాల్గొన్నారు.

వీరభద్రేశ్వర ఆలయంలో భక్తుల ప్రత్యేక పూజలు


వీరభద్రేశ్వర ఆలయంలో శివలింగానికి రుద్రాభిషేకం చేస్తున్న భక్తులు

ధారూరు : మండల కేంద్రంలోని శ్రీ వీరభద్రేశ్వర ఆలయంలో శ్రావణమాస సోమవారం అమావాస్య సందర్భంగా భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలోని శివలింగానికి పంచామృతం, నీళ్లతో రుద్రాభిషేకం చేసి పువ్వులతో అలంకరించి హారతులిచ్చి మొక్కుకున్నారు. వీరభద్రేశ్వర, విఘ్నేశ్వర, సుబ్రహ్మణేశ్వర, బసవేశ్వర, అమ్మవారి విగ్రహాలకు ప్రత్యేక పూజలు చేసి అలంకరించారు. ఆలయ పూజారులు చెన్నబసవయ్య స్వామి, కుమార స్వామిలు పూజలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు.

'సమస్యలు పరిష్కరించేందుకు ప్రజావాణి'



ఫిర్యాదులను స్వీకరిస్తున్న కలెక్టర్ దివ్య

వికారాబాద్ అర్బన్ : ప్రజావాణిలో వచ్చే అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా సాధ్యమైనంత త్వరలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివ్యదేవరాజన్ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించి 105 అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ. రెవెన్యూ అంశాలకు సంబంధించి కింది స్థాయిలో అధికారులు ఎప్పటికప్పుడు సమస్యలు పరిష్కరించాలని సూచించారు. ఎస్సీ కార్పోరేషన్ ద్వారా లబ్ధిపొందేందుకు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులను అర్హతల మేరకు వారికి మంజూరీ చేయాలని సూచించారు. పెన్షన్‌కై దరఖాస్తు చేసుకున్న వారి అర్హత మేరకు పింఛన్ మంజూరీకై చర్యలు తీసుకోవాలన్నారు. అర్హులైన దివ్యాంగులకు సంబంధించిన పరికరాలను, పెన్షన్లను అందజేయాలని సంబంధిత శాఖ అధికారికి సూచించారు. సమస్యలతో వచ్చే ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు అధికారులు స్పందించి పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ విశ్వనాథం, డీఆర్‌డీఏ పీడీ జాన్సన్, మహిళా శిశు సంక్షేమాధికారి జోత్స్న, డీసీఎస్ఓ పద్మజ, డీపీఓ మాజీద్‌లతో పాటు వివిధ సంక్షేమ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

స్థలాలు కోల్పోయిన వారికి న్యాయం చేస్తాం

ఆలంపల్లి రోడ్డు వెడల్పులో భాగంగా స్థలాలు కోల్పోయిన బాధితులకు న్యాయం చేసేలా చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ దివ్య దేవరాజన్ తెలిపారు. సోమవారం కలెక్టరేటులోని సమావేశ మందిరంలో ఆలంపల్లి రోడ్డు విస్తరణలో స్థలాలు, ఇండ్లు, దుకాణాలు కోల్పోయిన బాధితులకు సంబంధించిన వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా స్థలాలు కోల్పోయిన 32 మంది బాధితులకు న్యాయం జరిగేలా చూస్తానని ఆమె ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ విశ్వనాథం, తహసీల్దార్ అప్పల నాయుడు, ఆర్అండ్‌బీ ఈఈ బి.కె.ప్రతాప్, టౌన్ ప్లానింగ్ అధికారి మాధవి పాల్గొన్నారు.

జైదుపల్లి అటవీ ప్రాంతంలో హరితహారం

ధారూరు : ధారూరు మండల పరిధిలోని జైదుపల్లి గ్రామ సమీప అడవిలో సర్వే నెం.102లో ఉన్న ఖాళీ ప్రదేశంలో సోమవారం రాష్ట్ర అటవి శాఖ అదనపు ప్రిన్సిపల్ చీఫ్ కన్సర్వేటర్ దోబ్రియాల్, ఫారెస్ట్ చీఫ్ కన్సర్వేటర్ సిద్ధానంద్ కుక్కురేటి, జిల్లా కలెక్టర్ దివ్య, జిల్లా ఫారెస్ట్ అధికిరి శ్రీలక్ష్మి జైదుపల్లి, గోధుమగూడా సర్పంచ్‌లు సంతోష, స్వరూపలు కలిసి మొక్కలు నాటి నీళ్లు పోసారు. మొక్కలను అటవి ప్రాంతంలోని ఖాళీ ప్రదేశాలలో నాటించాలని జిల్లా వ్యాప్తంగా అటవి ప్రాంతంలోని ఖాళీ ప్రదేశాలను గుర్తించాలని అటవి శాఖ ప్రిన్సిపల్ చీఫ్ కన్సర్వేటర్ దోబ్రియాల్ డీఎఫ్‌వో శ్రీలక్ష్మిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ ధారూరు ఫారెస్ట్ ఇన్‌చార్జ్ రేంజర్ ఎండీ.యూసుఫ్ పాషా, వికారాబాద్ సెక్షన్ ఆఫీసర్ తాజోద్దిన్,బీట్ ఆఫీసర్లు మోయినోద్దిన్, కృష్ణలు, ఎంపీటీసీ లక్ష్మమ్మ, ఎంపీడీవో సబిత, ఈవోపీఆర్డీ మున్నయ్య, మహిళలు, రైతులు పాల్గొన్నారు.

ఫిర్యాదులను పరిష్కరిస్తాం : ఎస్పీ



మాట్లాడుతున్న ఎస్పీ అన్నపూర్ణ

వికారాబాద్ అర్బన్ : ఫిర్యాదుదారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తామని జిల్లా ఎస్పీ అన్నపూర్ణ అన్నారు. సోమవారం ఎస్పీ కార్యాలయంలో ఫిర్యాదుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ. ఫిర్యాదుదారుల సమస్యల సత్వరం పరిష్కారం లభిస్తుందని పేర్కొన్నారు. వారికి సంబంధించిన పోలీస్ స్టేషన్ల పరిధిలోని ఫిర్యాదులకు ఆసల్యం చేయకుండా సమస్యలను పరిష్కారం చేయాలని జిల్లాలోని పోలీసులకు ఎస్పీ సూచించారు. ఫిర్యాదుదారులు ఎలాంటి భయాందోళనలు చెందకుండా సాఫీగా వచ్చి పిర్యాదుల దినోత్సవంలో ఫిర్యాదులు చేసుకోవాలని అర్జీదారులకు సూచించారు.

'పది'కి ప్రణాళికలు

● వందశాతం ఉత్తీర్ణతకు విద్యాశాఖ కసరత్తు

● విద్యార్థులకు తప్పనిసరిగా వారాంతపు పరీక్షలు

● వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి



తాండూరు : పదవ తరగతి పరీక్షలు సమీపిస్తున్న సమయంలోనే తొందరపడటం కంటే ఇప్పటి నుంచే ప్రణాళికలు సిద్ధం చేసుసుకొని వందశాతం ఉత్తీర్ణత రాబట్టాలని విద్యాశాఖ నిర్ణయించింది. ఈ మేరకు వివిధ గ్రామాల ప్రధానోపాధ్యాయులతో 10వ తరగతి విద్యార్థుల వివరాలు, వెనుకబడిన సబ్జెక్టు, ఉపాధ్యాయుల కొరత విద్యార్థుల హాజరు శాతం వంటి వివరాలు పూర్తిస్థాయిలో సేకరిస్తున్నారు. ప్రధానోపాధ్యాయులతో ఎప్పటికప్పుడు మండల విద్యాధికారులు సమీక్షలు జరుపుతున్నారు. కార్పొరేట్ పాఠశాలల మాదిరిగా 10వ తరగతి విద్యార్థులకు వారాంతపు పరీక్షలు నిర్వహిస్తున్నారు. వారంతపు పరీక్షల్లో విద్యార్థుల చదువు తీరుపై గ్రేడ్‌లుగా విభజించి వెనుకబడిన విద్యార్థి బోధనపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించనున్నారు. ఉపాధ్యాయుల బోధనతో పాటు డిజిటల్ క్లాసులు సునాయాసంగా అర్థమయ్యే విధంగా సిలబస్ బోధన జరుగుతుంది. పదో తరగతిలో ప్రతి పది మంది విద్యార్థులకు ఒక ఉపాధ్యాయుడు దత్తత తీసుకుని ప్రత్యేక తరగతులు పెట్టి బోధన చేయనున్నారు. 10వ తరగతిలో ఉపాధ్యాయుల కొరతను ఈసారి తీర్చారు. ఉపాధ్యాయులు లేనిచోట క్వాలిపై విద్యావలంటీర్లను నియమించి బోధనలు చేపట్టారు. పదవ తరగతికి సంబంధించి ఉపాధ్యాయులు సెలవుపై ముఖ్యంగా మహిళ ఉపాధ్యాయులు ప్రెగ్నెన్సీ సెలవుపై వెళితే వారిస్థానంలో ఇతర పాఠశాలలో పని చేస్తున్న ఉపాధ్యాయుడిని బోధన నిమ్మితం సర్దుబాటు చేయాలని విద్యాశాఖ ఆదేశాలు జారీ చేసింది. ఇదిలా ఉంటే ప్రాథమిక స్థాయిలో సబ్జెక్టుల వారీగా ఉపాధ్యాయులు లేని కారణంగా బేసిక్ విద్య విద్యార్థులకు ఇంకడం లేదు. ముఖ్యంగా మ్యాథ్స్ సబ్జెక్టులోనే అధిక శాతం విద్యార్థులు వెనుకబడి ఉన్నారు. ప్రాథమిక విద్య సమయం నుంచి విద్యార్థులకు సరైన విద్యను అందిస్తే పదో తరగతిలో సునాయాసంగా ఉత్తీర్ణులు అయ్యే అవకాశం ఉంది. తాండూరు మండలంలో 13 ఉన్నత పాఠశాలలు ఉండగా, తెలుగు, ఇంగ్లీష్ మీడియం 8, ఉర్దూ మీడియంలో 5 పాఠశాలలు ఉన్నాయి. ఉర్దూ మీడియంలో 6 ఫిజికల్ సైన్స్, టీచర్ పోస్టులకు గాను 1 రెగ్యూలర్ టీచర్ మాత్రమే ఉన్నారు. 5 మ్యాథ్స్ పోస్టులకు గాను రెగ్యూలర్ టీచర్లు లేకపోవడంతో ఈ సారి విద్యావలంటీర్లను నియమించి బోధన చేయిస్తున్నారు. 10 వరగతిలో సైన్స్ ల్యాబ్, లైబ్రెరీ మెటీరియల్స్ కొరత లేకుండా చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రాథమిక శిక్ష అభియాన్ ద్వారా ప్రతి పాఠశాలకు రూ.50వేల చొప్పున నిధులు కేటాయించారు. ఈ నిధులతో అవసరమైన ల్యాబ్, లైబ్రెరీ మెటీరియల్ కొనుగుళ్లు చేశారు. ఈ సారి పదో తరగతిలో తాండూరు మండలంలో 82శాతం, బషీరాబాద్ మండలంలో 85.62శాతం, యాలాల మండలంలో 81శాతం, పెద్దేముల్ మండలంలో 89.6శాతం ఉత్తీర్ణత వచ్చాయి. తాండూరు పట్టణంలో ప్రైవేటు పాఠశాలైన కృష్ణవేణి టాలెంట్‌లో నలుగురు విద్యారులు 10.10 గ్రేడ్ సాధించారు. పెద్దేముల్ మండలం మంబాపూర్, కందనెల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆంగ్ల మాధ్యమంలో వందశాతం ఉత్తీర్ణత సాధించారు. ఇందూరులో వందశాతం ఉత్తీర్ణత సాధించారు. యాలాల మండలం ప్రతిభ రెసిడెన్షియల్‌లో వందశాతం ఉత్తీర్ణత సాధించారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఈ సారి 10.10 గ్రేడ్ సాధించే లక్ష్యం, వంద శాతం ఉత్తీర్ణత లక్ష్యంగా ప్రణాళికలు రూపొందిస్తున్నారు. విద్యార్థుల తల్లిదండ్రులతో కూడా ఎప్పటికప్పుడు సమీక్షించి విద్యార్థులను చదువుపై దృష్టి పెట్టే విధంగా చర్యలు చేపట్టారు.

త్వరలో.. డయాలసిస్ కేంద్రాలు

● జిల్లాలో రెండు ఆసుపత్రుల్లో ఏర్పాటు

● తాండూరులో 10, వికారాబాద్‌లో 5 యూనిట్లు

● జిల్లాలో రెండు ఆసుపత్రుల్లో ఏర్పాటు

(ఆంధ్రజ్యోతి, వికారాబాద్) వికారాబాద్ జిల్లాలో డయాలసిస్ రోగులకు ఊరట లభించబోతోంది. జిల్లాకు మంజూరు చేసిన రెండు డయాలసిస్ కేంద్రాలను అందుబాటులోకి తీసుకు వచ్చేందుకు అవసరమైన ప్రక్రియ ప్రారంభమైంది. జిల్లాలో తాండూరు జిల్లా ప్రభుత్వాసుపత్రితో పాటు వికారాబాద్‌లోని ఏరియా ఆసుపత్రిలో డయాలసిస్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం గత ఏడాది నిర్ణయించింది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం... డయాలసిస్ కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు అవసరమైన ప్రక్రియ ప్రారంభించింది. డయాలసిస్ కేంద్రాలు నిర్వహణ ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యంతో కొనసాగనున్నాయి. డయాలసిస్ కేంద్రాల్లో రక్తశుద్ధి పరికరాల ఏర్పాటు, ప్రత్యేక వైద్య నిపుణులు, సాంకేతిక సహాయకుల నియామకం వరకు నిర్వాహకులే బాధ్యత వహించనున్నారు. డయాలసిస్ కేంద్రం ఏర్పాటు చేయనున్న ఆసుపత్రిలో పనిచేస్తున్న ఓ వైద్యుడిని వారికి సహాయంగా నియమించనున్నారు. ఒక్కో రోగికి డయాలసిస్ చేసినందుకు ప్రభుత్వం ఆరోగ్యశ్రీ నిధుల నుంచి రూ.1,375 చెల్లించనుంది.

అందుబాటులో లేక ఇబ్బందులు...

కిడ్నీ సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న వారికి జిల్లాలో సరైన చికిత్స అందుబాటులో లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రైవేట్ ఆసుపత్రుల్లో సైతం డయాలసిస్ సదుపాయం లేకపోవడంతో జిల్లా ప్రజలు రాష్ట్ర రాజధానికి పరుగులు తీయాల్సి వస్తోంది. హైదరాబాద్‌కు చేరుకోవాలంటే రెండు నుంచి మూడు గంటల సమయం పడుతుంది. కిడ్నీ వ్యాధిగ్రస్తులు గంటల తరబడి ప్రయాణం చేయకూడదు. అలా చేస్తే ఆరోగ్యం మరింత క్షీణించే ప్రమాదం ఉంటుంది. వ్యాధిగ్రస్తులకు వారానికి ఒక సారి డయాలసిస్ చేయాల్సి ఉంటుంది. కృత్రిమ రక్త శుద్ధి చేయించుకునేందుకు బాధితులు వేలాది రూపాయలు ఖర్చు చేసుకోవాల్సి వస్తుంది. కిడ్నీ వ్యాధిగ్రస్తులకు విశ్రాంతి చాలా అవసరం. ఎటూ కదలకుండా జాగ్రత్తగా ఉండాలి. అయితే డయాలసిస్ చేయించుకునేందుకు హైదరాబాద్‌కు వెళ్లాల్సి రావడంతో వారికి ఇబ్బందులు తప్పడం లేదు. కిడ్నీ వ్యాధిగ్రస్తులు పడుతున్న ఇబ్బందులను గుర్తించిన ప్రభుత్వం రాష్ట్రంలో కొత్తగా 40 ఆసుపత్రుల్లో డయాలసిస్ కేంద్రాలు ఏరాటు చేయాలని నిర్ణయించింది. కిడ్నీ వ్యాధులతో బాధపడుతున్న రోగుల కష్టాలు తీర్చేందుకు ప్రభుత్వాసుపత్రుల్లో ఉచిత డయాలసిస్ కేంద్రాలు ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటోంది.

పెరుగుతున్న కిడ్నీ వ్యాధిగ్రస్తులు..

జిల్లాలో కిడ్నీ సంబంధిత వ్యాధిగ్రస్తులు రోజు రోజుకు పెరిగిపోతున్నారు. చిన్నా పెద్దా అనే తేడా లేకుండా కిడ్నీ వ్యాధుల బారిన పడుతున్నారు. వ్యాధి గురించి తెలియక... సకాలంలో సరైన చికిత్స పొందలేక వ్యాధి ముదిరి ప్రాణాలు కోల్పోతున్నారు. డయాలసిస్ చికిత్స అందుబాటులో లేక కిడ్నీ వ్యాధిగ్రస్తులు పడుతున్న ఇబ్బందులను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం జిల్లాకు రెండు డయాలసిస్ కేంద్రాలను మంజూరు చేసింది.

డయాలసిస్ కోసం ప్రత్యేక వైద్య నిపుణులు...

డయాలసిస్ కేంద్రాల్లో కిడ్నీ వ్యాధిగ్రస్తులకు చికిత్స చేసేందుకు ప్రత్యేక వైద్య నిపుణులు, సాంకేతిక సహాయకులు, సిబ్బందిని నియమిస్తారు. డయాలసిస్ చికిత్స చేసేందుకు కార్డియాలజిస్ట్, నెఫ్రాలజిస్ట్, గ్యాస్ట్రో ఎంట్రాలజిస్ట్, యూరిలజిస్ట్‌ల సేవలు ఎంతో అవసరం. జిల్లాలో ఎక్కడ కూడా డయాలసిస్ సేవలు అందుబాటులో లేకపోవడంతో కిడ్నీ వ్యాధిగ్రస్తులు హైదరాబాద్ వెళ్లకతప్పడం లేదు. మధుమేహం, రక్తపోటుతో బాధపడుతున్న వారిలో 20 శాతం వరకు కిడ్నీ సంబంధిత వ్యాధులతో బాధపడుతున్నారు. రోజూ తీసుకునే ఆహారం, అలవాట్ల ప్రభావం, ఇతర రోగాల నియంత్రణకు వాడే మందుల ప్రభావం కిడ్నీలపైన ఉంటోంది. ఫలితంగా ఎంతో మంది కిడ్నీ సంబంధమైన వ్యాధులకు లోనవుతున్నారు. అయితే రోగం ముదిరి సమస్య తీవ్రమైన తరువాత గానీ వారు తాము కిడ్నీ వ్యాధులతో బాధపడుతున్నామనే విషయం తెలుసుకోలేకపోతున్నారు. వ్యాధి తీవ్ర ఆధారంగా డయాలసిస్ ఎన్ని రోజులకు ఒకసారి నిర్వహించాలనేది వైద్య నిపుణులు నిర్ణయిస్తారు. కిడ్నీల్లోని రక్తం శుద్ధి చేసి తిరిగి పంపింగ్ చేసి తిరిగి యథాస్థితికి తీసుకు వచ్చే ప్రక్రియనే డయాలసిస్. అయితే కిడ్నీ వ్యాధిగ్రస్తులు ప్రైవేట్, కార్పొరేట్ ఆసుపత్రుల్లో ఒకసారి డయాలసిస్ చేసుకుంటే రూ. 3 వేల నుంచి రూ. 8 వేల వరకు ఖర్చు చేసుకోవాల్సి వస్తుంది. రవాణా ఛార్జీలు, ఇతర ఖర్చులు తడిసి మోపెడవుతున్నాయి.

నెల రోజుల్లోగా అందుబాటులోకి ....

జిల్లాకు మంజూరు చేసిన డయాలసిస్ కేంద్రాలను వచ్చేనెలలోగా అందుబాటులోకి తీసుకు వచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నారు. వికారాబాద్‌లో 5, తాండూరులో 10 యూనిట్లు ఏర్పాటు చేయనున్నారు. అయితే కిడ్నీ వ్యాధిగ్రస్తులకు డయాలసిస్ చేసేందుకు ఉపయోగించే డయలైజర్‌ను మూడు, నాలుగు సార్లు ఉపయోగిస్తుంటారు. ఒకే డయలైజర్‌ను ఎక్కువ మందికి వినియోగించడం వల్ల దాని పనితనం తగ్గడమే కాకుండా రోగులకు ఇతర ఇన్‌ఫెక్షన్ సోకే ప్రమాదం ఉందని గుర్తించిన ప్రభుత్వం కొత్తగా ఏర్పాటు చేసే డయాలసిస్ కేంద్రాల్లో సింగిల్ యూజ్ డయలైజర్‌ను వినియోగించేలా చర్యలు చేపట్టింది. ఈ విధానం వల్ల డయాలసిస్‌తోనే జీవిస్తున్న కిడ్నీ వ్యాధిగ్రస్తులకు ఎంతో ప్రయోజనం కలగనుంది. డయాలసిస్ విధానంలో దేశంలోనే తొలిసారిగా రాష్ట్ర ప్రభుత్వం సింగిల్ యూజ్ డయలైజర్ పద్ధతి అమల్లోకి తీసుకువచ్చింది.

మత్స్యశాఖలో కదలిక

- ఆంధ్రజ్యోతి కథనానికి స్పందన
- నీళ్లున్న చెరువుల్లోకి చేప పిల్లలు
- సెప్టెంబర్ మొదటి వారంలో చేపలను వదులుతాం
- టెండర్ ప్రక్రియ పూర్తయింది.
- హోల్‌సేల్ మార్కెట్‌గా శేరిగూడ చేపల పెంపక కేంద్రం
- జిల్లా మత్స్యశాఖ అధికారి రాజారాం

(ఆంధ్రజ్యోతి, రంగారెడ్డి అర్బన్) : నీలి విప్లవానికి వరుణ గండం' శీర్షికపై మత్స్యశాఖ అధికారులు స్పందించారు. సెప్టెంబర్ మొదటి వారంలో చెరువుల్లో చేపలను వదిలేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా మత్స్యశాఖ అధికారి వెల్లడించారు. ఇప్పటికే టెండర్ ప్రక్రియ పూర్తయినట్లు తెలిపారు. చెరువుల జాబితా తయారు చేస్తున్నాం. చెరువుల్లో 1/3 శాతం నీరున్న చెరువులను గుర్తిస్తున్నాం. జిల్లాలోని కేశంపేట, ఫరూక్‌నగర్, కొందుర్గు, శంషాబాద్, షాబాద్‌లోని పహిల్వాన్ చెరువుతో పాటు అబ్దుల్లాపూర్ చెరువులో నీరు చేరింది. చేపల పెంపకంపై త్వరలో జిల్లాలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాం. 50 చెరువుల్లో 144.99 లక్షల 34-40 ఎంఎం సైజు గల చేపలను వదిలేందుకు ఏర్పాట్లు చేస్తున్నాం. అలాగే అనాజ్‌పూర్ చెరువులో 1.76 లక్షల చేపలను (82-100 ఎంఎం సైజు) వదిలేందుకు సిద్దంగా ఉన్నాం. 35-40 ఎంఎం చేపకు 58 పైసలు, 82-100 ఎంఎం సైజుగల చేపకు 1.29 పైసలు ప్రభుత్వం ఖర్చు చేస్తుంది. ఇతర జిల్లాల నుంచి చేప విత్తనాలను తెప్పిస్తున్నాం. సీడ్ సిద్దంగా ఉంది. శేరిగూడలో చేపల పెంపక కేంద్రాన్ని వచ్చే ఏడాది హోల్‌సేల్ మార్కెట్‌గా మార్చనున్నాం. మత్స్యశాఖలో సిబ్బది కొరత కారణంగా ఇబ్బందులు నెలకొంటున్నాయి. ప్రభుత్వం సిబ్బందిని నియమిస్తే బాగుంటుంది.

ప్రజావాణికి అధికారులు
తప్పనిసరిగా హాజరుకావాలి

● కలెక్టర్ రఘునందన్‌రావు



ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న కలెక్టర్

(ఆంధ్రజ్యోతి, రంగారెడ్డి అర్బన్) : ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రతి సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా స్థాయి అధికారులు తప్పతనిసరిగా హాజరు కావాలని జిల్లా కలెక్టర్ ఎం. రఘునందన్‌రావు అన్నారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రంలో ఆయన ప్రజల నుంచి పలు విజ్ఞప్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బహుదూరం నుంచి సమస్యలతో వస్తున్న వారి పట్ల సానుకూలంగా స్పదించాలని తెలిపారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను 30 రోజుల్లోగా పరిష్కరించేలా చూడాలని చెప్పారు. హరితహారం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, వర్షం కురియగానే మొక్కలను నాటాలని ఆయన సూచించారు. ప్రజావాణిలో జేసి సుందర్ అబ్నార్, సీపీ శర్మ, డీఆర్వో భవాని శంకర్, తదితరులు ఉన్నారు.

పెద్దవేడును జీపీగా మార్చాలని కలెక్టర్‌కు వినతి

(ఆంధ్రజ్యోతి, రంగారెడ్డి అర్బన్): షాబాద్ మండలం పెద్దవేడు గ్రామాన్ని గ్రామ పంచాయతీగా మార్చాలని కోరుతూ గ్రామస్థులు జిల్లా కలెక్టర్ ఎం. రఘునందన్‌రావుకు వినతి పత్రం సమర్పించారు. పెద్దవేడు గ్రామంతో పాటు పెద్దవేడు తాండాను కలుపుకుని సుమారు 700 వరకు జనాభా ఉందని తెలిపారు. అనుబంధ గ్రామంగా ఉండటం వల్ల తమ గ్రామంతో పాటు తాండ అభివృద్ధికి నోచుకోవటం లేదని గ్రామస్థులు శ్రీనివాస్‌గౌడ్, కిష్టయ్య, తులసిరెడ్డి, నారాయణరెడ్డి, యాదయ్య, మహేందర్, స్వామి తెలిపారు.

ఏడు నియోజక వర్గాలకు బీజేపీ కన్వీనర్ల నియామకం

(ఆంధ్రజ్యోతి, రంగారెడ్డి అర్బన్): జిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజక వర్గాలకు భారతీయ జనతాపార్టీ కన్వీనర్లను నియమించింది. రాం జేంద్రనగర్ అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్‌గా మొండ్రా కొమరయ్యను నియమించగా చేవెళ్ల అసెంబ్లీ నియోజకవర్గ కన్వీర్‌గా బి. జంగారెడ్డిని నియమించారు. అలాగే షాద్‌నగర్ నియోజక వర్గ కన్వీనర్‌గా దేపల్లి అశోక్‌గౌడ్, శేరిలింగంపల్లి కన్వీనర్‌గా పోరెడ్డి, బుచ్చిరెడ్డి, ఎల్బీనగర్ కన్వీనర్‌గా వంగ మధుసూధన్‌రెడ్డి, మహేశ్వరం కన్వీనర్‌గా వీరన్న ధీరజ్‌రెడ్డి, కల్వకుర్తి కన్వీనర్‌గా మట్ట వెంకటేష్‌గౌడ్‌ను నియమించినట్లు బీజేపీ జిల్లా అధ్యక్షుడు బొక్క నర్సింహరెడ్డి తెలిపారు.

మరుగున పడిన మరుగుదొడ్లు

- బిల్లులు చెల్లింపులో తీవ్ర నిర్లక్ష్యం
- లబ్ధిదారుల ఆందోళన
- స్వచ్ఛభారత్ అభాసు పాలు
- గతేడాది 15,724 ఇళ్లు మంజూరు
- ఇప్పటి వరకు పూర్తయినవి 3022 మాత్రమే..

(ఆంధ్రజ్యోతి, రంగారెడ్డిజిల్లా ప్రతినిధి)

గ్రామాల్లో సంపూర్ణ పారిశుద్ధ్యం సాధించేందుకు ప్రభుత్వం చేపట్టిన వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణ పనులు జిల్లాలో నత్తనడక సాగుతున్నాయి. స్వచ్ఛ భారత్ మిషన్ కింద గ్రామాల్లో వందశాతం మరుగు దొడ్లు నిర్మించేందుకు కేంద్రం భారీగా నిధులు ఖర్చు చేస్తున్న విషయం తెలిసిందే. దశల వారీగా గ్రా మాలను ఎంపిక చేసి అన్ని గ్రామాల్లో సంపూర్ణ పారిశుధ్యం సాధించే దిశగా ప్రభుత్వం కార్యచరణ రూపొం దించింది. ఇందుకు అవసరమైన నిధులను ఉపాధి హామీ పథకం, గ్రామీణ నీటిసరఫరా విభాగాల ద్వారా సమకూరుస్తోంది. ఒక్కో వ్యక్తిగత మరుగుదొడ్డి నిర్మించేందుకు లబ్ధిదారునికి ప్రభుత్వం రూ. 12వేల రూపాయిలు అందచేస్తుంది. ఆరంభంలో దీనికి మంచి స్పందన వచ్చింది. లబ్ధిదారులు మరుగుదొడ్లు నిర్మించుకునేందుకు ముందుకు వచ్చారు. కానీ తరువాత పర్యవేక్షణలోపంతో ఈ కార్యక్రమం ముందుకు సాగడం లేదు. మరుగుదొడ్లు నిర్మించుకున్న వారికి ప్రభుత్వం నుంచి అందాల్సిన డబ్బుకూడా సకాలంలో అందడం లేదు. దీంతో అనేక మండలాల్లో ఎక్కడ పనులు అక్కడే ఆగిపోయాయి. లబ్ధిదారులకు బిల్లులు చెల్లించ పోవడంపై రెండు రోజుల కిందట జరిగిన జిల్లా పరిషత్ సమావేశంలో కూడా చర్చ జరిగింది. అధికారుల తీరు పై ఎమ్మెల్యే యాదయ్యతో పాటు మరికొందరు ప్రజా ప్రతినిధులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలా అధికారులు బిల్లులు చెల్లించకుంటే ఆశించిన లక్ష్యాలు సకాలంలో సాధించలేమని ఆవేదన వ్యక్తం చేశారు. లబ్ధిదారులకు తక్షణమే బిల్లులు చెల్లించాలని కోరారు. ఇదిలా ఉంటే ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో 668 గ్రామ పంచాయతీలలో 3,13,129 గృహాలు ఉండగా వీటిలో 1,32,129 గృహాలకు మాత్రమే మరుగుదొడ్లు ఉన్నాయి. గడిచిన ఏడాది ప్రతి మండలంలోని అయిదు గ్రామాలను ఎంపిక చేసి వాటిలో సంపూర్ణ మరుగుదొడ్ల నిర్మాణం కోసం ప్రణాళికలు రూపొందించారు. ఉమ్మడి జిల్లాలో 140 గ్రామాల్లో సుమారు 17వేల మరుగుదొడ్లు నిర్మించాలని లక్ష్యంగా నిర్ణయించారు. అయితే ఆశించిన స్థాయిలో పనులు ముందుకు సాగడం లేదు. 2016 లో చేపట్టిన ఈ పనులు ఇంత వరకు పూర్తికాలేదు. గ్రామీణ నీటి సరఫరా మరియు పారిశుద్య విభాగం ద్వారా 2016-17లో ప్రస్తుత రంగారెడ్డి జిల్లాలో 15724 మరుగుదొడ్లు మంజూరు చేయగా ఇందులో ఇప్పటి వరకు కేవలం 3022 మాత్రమే పూర్తయ్యాయి. మిగిలినవి వివిధ దశల్లో ఉన్నాయి. మరుగుదొడ్ల నిర్మాణ పనులు పర్యవేక్షించేందుకు కేంద్రం నిఘా కూడా ఏర్పాటు చేసింది. ఎప్పటికప్పుడు ఫోటోలో తీయించి వీటిని అప్‌లోడ్ చేయిస్తోంది. పనులు జరుగు తున్నా యా? అనేది తెలుసుకునేందుకు సాంకేతిక పరిజ్ఞానం కూడా వినియోగిస్తోంది. ఇందుకోసం ప్రతి మరుగు దొడ్డి నిర్మాణం జరిగే చోట జియో ట్యాగింగ్ ఏర్పాటు చేస్తోంది. నిర్మాణాలు పూర్తిచేసిన వారికి బిల్లులు చెల్లించేందుకు ఇది దోహదపడుతుంది. కానీ లబ్ధిదారులకు ఈ సాంకేతిక పరిజ్ఞానం కూడా అక్కరకు రావడం లేదు. మరుగుదొడ్లు నిర్మించుకున్న వారు బిల్లుల కోసం అధికారుల చుట్టూ తిరగాల్సి వస్తుంది.



విద్యార్థి లోకం గర్జిస్తే కేసీఆర్ సర్కార్ పతనం

- ఆమనగల్లులో టీఎస్‌యూ ఆధ్వర్యంలో విద్యార్థి పోరుగర్జన సభ
- రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో మండిపాటు
- విద్యారంగ సమస్యల పరిష్కారానికి ఉద్యమం తప్పదు
- తెలంగాణ ఇంటి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చెరుకు సుధాకర్

ఆమనగల్లు: విద్యార్థి లోకం గర్జిస్తే కేసీఆర్ సర్కార్ పతనం తప్పదని తెలంగాణ ఇంటి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చెరుకు సుధాకర్ హెచ్చరించారు. వందలాది మంది విద్యార్థుల ఆత్మబలిదానాలు, సకల జనుల ఉద్యమపోరాట ఫలితంగా సిద్దించిన స్వరాష్ట్ర ఫలాలను కేవలం కేసీఆర్ కుటుంబం మాత్రమే అనుభవిస్తుందని ఆయన తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. తెలంగాణ రాష్ట్రం సిద్దిస్తే తమ కష్టాలు తొలగు తాయని బావించిన ప్రజలకు కేసీఆర్ నియంత పోకడలు, ఏక పక్ష నిర్ణయాలతో మరిన్ని కష్టాలు తీవ్ర మయ్యాయని ఆయన విచారం వ్యక్తం చేశారు. అధికారంలోకి వస్తే ఇంటికో ఉద్యోగం ఇస్తామని , లక్ష ఉద్యోగాలు భర్తీ చేస్తామని పేర్కొన్న కేసీఆర్ ఊరికో ఉద్యోగం కూడ ఇవ్వలేదని సుధాకర్‌ఎద్దేవా చేశారు. నిరుద్యోగులు ఉద్యోగాలు లేక వేదనకు లోనవుతుంటే కేసీఆర్ తన ఇంట్లో నాలుగు ఉద్యోగాలు కల్పించుకున్నాడని ధ్వజమెత్తారు. ఆమనగల్లు పట్టణంలోని కళ్యాణి గార్డెన్‌లో సోమవారం తెలంగాణ విద్యార్థి యూనియన్ (టీఎస్‌యు) ఆధ్వర్యంలో విద్యార్థి పోరు గర్జన సభ నిర్వహించారు. సభకు తెలంగాణ ఇంటి పార్టీ రాష్ట్ర అద్యక్షుడు డాక్టర్ చెరుకు సుధాకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పోరు గర్జన సభకు కల్వకుర్తి, మాడ్గుల, తలకొండపల్లి, ఆమనగల్లు, కడ్తాల్, వెల్దండ మండలాలను విద్యార్థుల పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. ఈసందర్భంగా కళాకారుల ఆట, పాటలు అందరిని అలరించాయి. విద్యార్థులకు నిర్వహించిన వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థిని, విద్యార్థులు బహుమ తులు ప్రధానం చేశారు.



పోరు గర్జన సభలో పాల్గొన్న విద్యార్థి,విద్యార్థులు

● విద్యారంగ సమస్యలు పరిష్కారంలో ప్రభుత్వం నిర్లక్ష్యం

అంనతరం టిఎస్‌యు రాష్ట్ర కార్యదర్శి కట్ట జంగయ్య అధ్యక్షతన జరిగిన విద్యార్థి పోరు గర్జన సభలో చెరుకు సుధాకర్ మాట్లాడుతూ విద్యా రంగ సమస్యల పరిష్యారంలో రాష్ట్రం లోని టీఆర్‌ఎస్ ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం చేస్తుందని మండిపడ్డారు. తెలంగాణ సంపన్న రాష్ట్రంగా పేర్కొంటున్న ముఖ్యమంత్రి కేసీఆర్ మరీ విద్యార్థుల ఉపకార వేతన బకాయిలు ఎందు కు విడుదల చేయడం లేదని ఆయన ప్రశ్నించారు. వ్యక్తిగత ప్రచారం, వివిధ పోటీలలో గెలుపొందిన క్రీడాకారులకు కోట్లాది రూపాయలు కేటాయిస్తున్న కేసీఆర్‌కు విద్యార్థుల ఫిజ్‌రియంబర్స్‌మెంట్, స్కాలర్ షిప్‌ల బకాయిలు చెల్లించడానికి చేతులు రావడం లేదా అని ప్రశ్నిం చారు. ప్రభుత్వ విదానాలు కార్పొరేట్, ప్రైవేట్ విద్యను ప్రోత్సాహించే విధంగా ఉన్నాయన్నారు. విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉందన్న నేపంతో రాష్ట్రంలో 3500 ప్రభుత్వ పాఠశాలలను మూసి వేసేందుకు యత్నిస్తుందని అదే జరిగితే తిరుగుబాటు పోరాటం తప్పదని ఆయన హెచ్చరించారు. ప్రభుత్వ పాఠశాలల, కళాశాలలు, వసతిగృహాలు, గురుకుల పాఠశాలల్లో సరైన వసతు లులేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని తద్వారా ఆయా సమస్యలు విద్యార్థుల చదువులపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయని ఆయన మండిపడ్డారు. పోరు గర్జన సభలో తెలంగాణ ఇంటి పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి గౌని నర్సింహగౌడ్ మాట్లాడుతూ మాటలతోనే కాలయాపన చేస్తున్నారు తప్ప ప్రజలకు మూడేళ్లలో ఒరిగిందేమి లేదన్నారు. కేసీఆర్ సర్కార్‌పై ప్రజల భ్రమలు తొలో గాయని ఆ ప్రభుత్వం ఇక ఎంతో కాలం ఉండదన్నారు. ఆమనగల్లు పట్టణంలో విద్యారంగ సమస్యల పరిష్కారం తెలంగాణ ఇంటి పార్టీ విద్యార్థుల పక్షాన పోరాట కార్యాచరణ చేపడు తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీఎ స్‌యు రాష్ట్ర అధ్యక్షుడు కృష్ణ మాదిగ, వ్యవస్థాపక అద్యక్షుడు సందీప్‌చమర్, జేఏసీ మండల నాయకులు పాపిశెట్టి రాము, ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు ఇమ్మానియేల్, జేఏసీ రాజు, ఎమ్ఎస్ఎఫ్ గోపి, టిఎన్ ఎస్ఎఫ్ దినేష్, టిఎస్‌యు తాలుకా ఇన్‌చార్జి కె.వెంకటేష్‌లు పాల్గొన్నారు.

గొట్లపల్లి మోడల్‌స్కూల్‌లో సీట్ల భర్తీకి దరఖాస్తులు

పెద్దేముల్ : గొట్లపల్లి సమీపంలోని మోడల్ స్కూల్(ఆదర్శపాఠశాల)లో ఖాళీలను భర్తీ చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. వాటిని భర్తీ చేసేందుకు తక్షణ ప్రవేశం కల్పిస్తోంది. పెద్దేముల్ మండలంలోని గొట్లపల్లి మోడల్ స్కూల్‌లో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో వివిధ గ్రూపుల్లో కొన్ని సీట్లు ఖాళీగా ఉన్నాయి. అలాగే 9వ తరగతిలో కూడా కొన్ని సీట్లు ఖాళీగా ఉన్నాయి. వాటిని భర్తీ చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. ఆసక్తి గల విద్యార్థులు ఒరిజినల్ టీసీ, బోనఫైడ్‌లతో ఈనెల 22నుంచి 24వరకు మోడల్ స్కూల్‌లో సంప్రదించాలని ప్రిన్సిపల్ రాఘవేందర్‌రావు ఒక ప్రకటనలో తెలిపారు.

వైభవంగా రామలింగేశ్వరుని కల్యాణం

వేలాదిగా తరలివచ్చిన భక్తజనం

తాండూరు రూరల్ : తాండూరు మండలం జినుగుర్తి గ్రామ శివారులోని శ్రీరామలింగేశ్వర స్వామి జాతర శ్రావణమాసం చివరి సోమవారం పురస్కరించుకుని ప్రత్యేక పూజలు, స్వామివారి కల్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. వరుని తరపున మోహన్‌రెడ్డి, అరుణమ్మ, వధువు తరపున శ్రీనివాస్‌రెడ్డి, అర్చన దంపతులు కల్యాణాన్ని జరిపించారు. అంతకుముందు ఉదయం 5.30గంటలకు సుప్రభాత సేవ, 6.21 గంటలకు కలశ పూజ, గణపతిపూజ, స్వస్తి పుణ్యవచనం, స్వామివారికి ఏకాదశ రుద్రాభిషేకం, సహస్ర బిల్వార్చన, పుష్పార్చన, హోం కార్యక్రమాలు జరిగాయి. ప్రతి ఏడాది శ్రావణమాసం చివరి సోమవారం జరిగే స్వామివారి కల్యాణం, జాతరకు భక్తులు వేల సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకుంటున్నారు. ఈ ఏడాది కూడా భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామివారి కల్యాణంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల మహిళ శిశు సంక్షేమ శాఖ కో-ఆర్డినేటర్ వీరమణి, వైస్ ఎంపీపీ శేఖర్, మార్కెట్ కమిటీ డైరక్టర్ పటేల్ విజయ్‌కుమార్, మున్సిపల్ మాజీ ఛైర్‌పర్సన్ కోట్రిక విజయలక్ష్మి, కౌన్సిలర్ పరిమళ, మాజీ ఎంపీపీ రాంలింగారెడ్డి, ఎల్మకన్నె పీఏసీఎస్ మాజీ ఛైర్మన్ పట్లోళ్ల సుదర్శన్‌రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పటేల్ జనార్దన్‌రెడ్డి, ఎం.నరేష్, మాజీ సర్పంచ్‌లు ఉత్తంచంద్, కరంచంద్, మోహన్‌దాస్, జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి యు.రమేష్, పట్టణాధ్యక్షుడు బంట్వారం భద్రేశ్వర్, బొప్పి సురేష్, టీఆర్ఎస్ నాయకులు దేవప్ప, శామప్ప, కాంగ్రెస్ నాయకులు రాములు, కృష్ణ, వెంకట్‌రాంరెడ్డిలు పాల్గొన్నారు. స్వామి వారి కల్యాణం అనంతరం రంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల మహిళ శిశు సంక్షేమ శాఖ కో-ఆర్డినేటర్ వీరమణి, కాంగ్రెస్ తాండూరు నియోజకవర్గ ఇన్‌చార్జీలు స్వామివారిని దర్శించుకున్నారు. వీరిని ఆలయ కమిటీ ప్రతినిధులు సన్మానించారు.


కల్యాణం అనంతరం కల్యాణమూర్తులు శివపార్వతి


పూజల అనంతరం కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి రమేషును సన్మానిస్తున్న దృశ్యం


పాఠశాలలో యాజమాన్యానికి సూచిస్తున్న డీఎం అండ్ హెచ్‌వో దశరథ్

విద్యార్థులందరికీ రుబెల్లా టీకాలు వేయాలి

పాఠశాల యాజమాన్యాన్ని ఆదేశించిన డీఎం అండ్ హెచ్‌వో దశరథ్

తాండూరు రూరల్ : తాండూరు మండలం సిరిగిరిపేట్ గ్రామ శివారులోని అల్మాస్ ఇంటర్‌నేషనల్ పాఠశాలను జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి దశరథ్, ఉప వైద్య శాఖాధికారి సైదులు సందర్శించి మీజిల్స్ రుబెల్లా టీకాల గురించి యాజమాన్యానికి వివరించారు. అల్మాస్ ఇంటర్‌నేషనల్ పాఠశాలలో 600 మంది విద్యార్థులున్నారని, విద్యార్థులందరికీ ఈనెల 18వ తేదీన మీజిల్స్ రుబెల్లా వ్యాధుల నివారణ టీకాలు విద్యార్థులకు ఇవ్వాల్సి ఉండగా, కొంతమంది విద్యార్థుల తల్లిదండ్రులు టీకాలు వద్దని నిరాకరించారు. ఈ విషయాన్ని జినుగుర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యుడు వివేకానంద ఉన్నతాధికారులకు సమాచారం అందించారు. ఇందుకు స్పందించిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి దశరథ్, ఉపవైద్యాధికారి సైదులు పాఠశాలకు వెళ్లి యాజమాన్యంతో విద్యార్థులకు వ్యాధి నిరోధక టీకాలు వేయాల్సిందేనని ఆదేశించారు. ఈ టీకాలు వేసుకున్న విద్యార్థులకు రాబోయే రోజుల్లో వ్యాధులు వ్యాపించవని, 9 నెలల నుంచి 15ఏళ్ల విద్యార్థులకు తప్పక వేయించాలని సూచించారు.

యాలాలలో...

యాలాల : 9 నెలల నుంచి 15 ఏళ్లలోపు బాలబాలికలందరికీ తప్పనిసరి తట్టు, రుబెల్లా ఇంజక్షన్లను వేయించాలని యాలాల మండలం భాగాయిపల్లి అక్షరం మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ రాఘవేందర్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం పాఠశాలలో యాలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది విద్యార్థులకు తట్టు, రుబెల్లా ఇంజక్షన్లను వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ఉన్నత లక్ష్యంతో ఒక ఇంజక్షన్‌తో రెండు వ్యాధులు రాకుండా ఉండేందుకు చర్యలు తీసుకుందని చెప్పారు. విద్యార్థుల తల్లిదండ్రులు దగ్గరుండి తమ పిల్లలకు ఇంజక్షన్లు వేయించాలని సూచించారు.

చెంగోల్‌లో...

తాండూరు రూరల్ : తాండూరు మండలం చెంగోల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మీజిల్స్ రుబెల్లా టీకాలను వేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు సావిత్రి, ఉపాధ్యాయులు శంకర్, ఏఎన్ఎం సుజాత, మాజీ ఎంపీటీసీ వెంకటేశం ఉన్నారు.

మల్కాపూర్‌లో...

తాండూరు రూరల్ : తాండూరు మండల పరిధిలోని మల్కాపూర్ ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులకు మీజిల్స్ రూబెల్లా టీకాలను సర్పంచ్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో వేశారు. 9 నెలల నుంచి 15ఏళ్ల విద్యార్థులందరికీ మీజిల్స్ రుబెల్లా టీకాలు వేయించేలా వైద్యాధికారులు చర్యలు తీసుకోవాలని సర్పంచ్ విజయలక్ష్మి కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ రఘునాథ్‌రెడ్డి, ఉపసర్పంచ్ కాశీనాథ్, ప్రధానోపాధ్యాయులు నాగప్ప, ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.


ప్రజావాణిలో ఫిర్యాదులను స్వీకరిస్తున్న సబ్ కలెక్టర్ సందీప్‌కుమార్

ప్రజావాణిలో 44 ఫిర్యాదులు

తాండూరు : తాండూరు సబ్ కలెక్టర్ కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజావాణికి 44 ఫిర్యాదులను సబ్ కలెక్టర్ సందీప్‌కుమార్ స్వీకరించారు. ప్రజల నుంచి వచ్చిన ప్రతి ఫిర్యాదును పరిశీలించి వెంటనే పరిష్కరిస్తామని ఆయన తెలిపారు. తాండూరు సబ్ కలెక్టర్ పరిధిలోని యాలాల, కొడంగల్, బొంరాస్‌పేట్, బషీరాబాద్, పెద్దేముల్, తాండూరు, దౌల్తాబాద్ మండలాలకు చెందిన ప్రజలు సబ్ కలెక్టర్‌కు పలు సమస్యలపై ఫిర్యాదు చేశారు. ప్రతి ఫిర్యాదును బాధ్యతాయుతంగా తీసుకుని పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.

అక్రమ విద్యుత్ కనెక్షన్లను తొలగించాలి..

తాండూరు మండలం ఓగీపూర్ నాపరాతి గనుల్లోని తలారి భీమమ్మకు సంబంధించిన గని సర్వే నెంబర్-129/21లో ఇతరుల సర్వీస్ కనెక్షన్ నెంబర్ 297 ద్వారా భగవాన్ కరీం తమ గనిలో అక్రమ తవ్వకాలు జరుపుతున్నారని, దీనిపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఆమె ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. తమ సర్వేనెంబర్-121/21లో పాస్‌బుక్ నెంబర్-279831, టైటిల్ డీడ్ నెంబర్-299804, పట్టా నెంబర్‌లో అక్రమ తవ్వకాలు జరుపుతున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ అక్రమ తవ్వకాలను నిలిపివేయాలని వారు ఫిర్యాదులో పేర్కొన్నారు.

అంబురామేశ్వర జాతరకు భారీగా జనం

పెద్దేముల్ : పెద్దేముల్ మండలం తట్టెపల్లి, పాషాపూర్ గ్రామాల మధ్యన గల అంబురామేశ్వర దేవాలయంలో శ్రావణమాసం చివరి సోమవారం జాతర ఘనంగా నిర్వహించారు. ప్రతి ఏడాది శ్రావణమాసం చివరిరోజు సోమవారం ఇక్కడ జాతర నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ప్రతి సంవత్సరం ఇక్కడ నిర్వహించే జాతరకు పెద్దేముల్ మండల ప్రజలే కాకుండా పొరుగున ఉన్న కర్ణాటక రాష్ట్రం నుంచి కూడా జనం పెద్ద ఎత్తున తరలివచ్చారు. శ్రావణమాసంలో ఉపవాస దీక్షలు చేపట్టిన ప్రజలు అంబురామేశ్వరుడిని దర్శించుకుని ఉపవాస దీక్షలు విరమించారు. ఇక్కడ లభించే ఐదాకుల పుండికూర(గోంగూర)ను సేకరించి తీసు కుపోయారు. ఆకులు తప్పకుండా తీసుకువెళ్లి ఇంటి వద్ద ఆప్తులకు, బంధువులకు పంచిపెడతారు. అంబురామేశ్వరుడిని డీసీసీబీ మాజీ ఛైర్మన్ లక్ష్మారెడ్డి, యంగ్‌లీడర్స్ అధ్యక్షులు రోహిత్‌రెడ్డి, బీజేపీ జిల్లా ప్రధానకార్యదర్శి ఉప్పరి రమేష్, బొప్పి సురేష్, యంగ్‌లీడర్స్ ఫౌండర్ మురళీకృష్ణ, జైశ్రీరాం అశోక్, రఘునందన్, పెద్దేముల్ రవికాంత్‌రెడ్డిలు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.


అంబురామేశ్వరుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న రోహిత్‌రెడ్డి

అంగన్‌వాడీ కేంద్రాల్లో తనిఖీలు


కరన్‌కోట్ అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న సీడీపీవో వెంకటలక్ష్మి

తాండూరు రూరల్ : తాండూరు మండలం కరన్‌కోట్ గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రాల్లో ఐసీడీఎస్ అధికారులు సోమవారం తనిఖీలు నిర్వహించారు. అంగన్‌వాడీ కేంద్రాలన్నీ అస్తవ్యస్తంగా ఉండటంతో ఇతర అంగన్‌వాడీ కేంద్రాలకు చెందిన కార్యకర్తలతో తనిఖీలు చేపడుతున్నట్లు సీడీపీవో తెలిపారు. కరన్‌కోట్‌లో ఆరు అంగన్‌వాడీ కేంద్రాలుండగా, ప్రభుత్వ ఆదేశాల మేరకు కేంద్రాలను కుదించడానికి తాము ప్రయత్నిస్తే అంగన్‌వాడీ టీచర్లు తమ మాట వినలేదని, ఈ విషయంపై ఇటీవల నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఫిర్యాదు చేశారని మంత్రి ఆదేశాల మేరకు కేంద్రాలపై మరోసారి సర్వే నిర్వహించి తనిఖీలు చేపట్టినట్లు తెలిపారు. కేంద్రాల్లో విద్యార్థులకు సరైన వసతులు అందుతున్నాయా, ఎంత మంది విద్యార్థులున్నారు, ఎలాంటి పౌష్టికాహారం అందిస్తున్నారు? కేంద్రాల పనితీరు ఎలా ఉంది విషయాలపై సమగ్రంగా విచారణ జరుపుతున్నట్లు తెలిపారు. ఆమె వెంట సూపర్‌వైజర్ జ్యోతి ఉన్నారు.

పల్లె సమగ్ర కేంద్రాన్ని తనిఖీ చేసిన స్త్రీనిధి డీజీఎం మహేష్

తాండూరు రూరల్ : తాండూరు మండల పరిధిలోని బెల్కటూర్ గ్రామంలో పల్లె సమగ్ర కేంద్రాన్ని జిల్లా స్త్రీనిధి డీజీఎం మహేష్, తాండూరు ఐకేపీ ఏపీఎం సాయన్నలు సోమవారం సందర్శించి పరిశీలించారు. పల్లె సమగ్ర కేంద్రం ద్వారా లావాదేవీలు ఎలా కొనసాగుతున్నాయి, డ్వాక్రా సంఘాలు, ఉపాధి కూలీ డబ్బులు ఏ విధంగా అందిస్తున్నారనే దానిపై విచారణ జరిపారు. అనంతరం కరన్‌కోట్ ఎస్‌బీఐలో స్త్రీనిధి కింద రుణాలు ఎంత ఇచ్చారు, రికవరీ ఎంత ఉందనే విషయాలను మేనేజర్ ఖలీల్‌ను అడిగి తెలుసుకున్నారు.

అఫిడవిట్ అందజేస్తేనే అనుమతి

- నిర్మాణాల్లో తేడాలొస్తే చర్యలు తీసుకునేలా అంగీకారం
- మునిసిపాలిటీల్లో కొత్తగా 'కామన్ అండర్ టేకింగ్' విధానం
- నూతన విధానంతో అందరిలో గుబులు



వికారాబాద్ అర్బన్: మీరు మునిసిపల్ పరిధిలో కొత్త ఇల్లు లేదా కమర్షియల్ కాంప్లెక్స్ నిర్మించే ఆలోచనలో ఉన్నారా...? ఎప్పటిలాగానే అనుమతి పొందడానికి ఒక రకం బిల్డింగ్ ప్లాన్, కట్టుకునేందుకు మరో ప్లాన్ గీయిస్తున్నారా...? ఆగండాగండి... ఎందుకంటే మీరు అలా చేయడం ఇక కుదరదు. ఎందుకంటే పురపాలక శాఖ ఓ కొత్త అస్త్రాన్ని తీసుకొచ్చింది. అదే కామన్ అండర్ టేకింగ్ అఫిడవిట్. అంటే మనం నిర్మించే ఇల్లు, కమర్షియల్ కాంప్లెక్స్ పురపాలక శాఖ నిబంధనల మేరకే నిర్మించుకుంటామని, లేదంటే దానిపై చట్టరీత్యా తగు చర్యలు తీసుకునే అధికారం పురపాలక అధికారులకు కల్పిస్తూ రాతపూర్వకంగా రాసి ఇచ్చే అంగీకార పత్రమే కామన్ అండర్ టేకింగ్ అఫిడవిట్. జీవో నెంబర్ 168 ప్రకారం ఇక నుంచి నిర్మించే భవనాలకు ఇది వర్తిస్తుంది.

కామన్ అండర్ టేకింగ్ అంటే..

స్థల యజమానులు, బిల్డింగ్ ఆర్కిటెక్చర్, లైసెన్స్‌డ్ ఇంజనీర్, బిల్డర్.... ఇలా అందరూ కలిసి పురపాలక సంఘం కమిషనర్‌కు మేము మునిసిపల్ శాఖ నిబంధనలు అతిక్రమించకుండా, నిర్దేశించిన నిబంధనలకు లోబడి, నాణ్యతా ప్రమాణాల ప్రకారమే నిర్మాణం చేపడతాం. ఒకవేళ నిబంధనలను అతిక్రమించి నిర్మాణం చేపట్టినట్లు ఉంటే భవిష్యత్తులో మునిసిపల్ అధికారులు తీసుకునే ఎలాంటి చట్ట ప్రకార చర్యలకైనా మేము లోబడి ఉంటామని సంయుక్తంగా రాసి ఇచ్చే అంగీకార పత్రం. ఈ విధంగా అండర్ టేకింగ్ ఇచ్చి పూర్తయిన నిర్మాణాలకే మునిసిపల్ అధికారులు ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ ఇస్తారు.

ఇబ్బందులు... సమస్యలు

నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపట్టడం వల్ల క్షేత్రస్థాయిలో ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. సెట్‌బ్యాక్‌లు లేకపోవడం వల్ల కాలానుగుణంగా పెరిగే రద్దీకి రహదారులు సరిపోవడం లేదు. అగ్ని ప్రమాదాల వంటి విపత్తులు సంభవిస్తే ప్రాణనష్టం వాటిల్లుతుంది. కొన్ని అపార్ట్‌మెంట్లలో సెల్లార్లు, అదనపు అంతస్తుల నిర్మాణాలు నిబంధనలకు విరుద్ధంగా కట్టేస్తున్నారు. అలాంటి వాటిల్లో ఫ్లాట్స్ కొనుగోలు చేసినా ఎలాంటి చట్టపరమైన రక్షణ లభించదు. అవి చట్ట ప్రకారం ఎక్కడ కూడా చెల్లుబాటు కావు. తెలియక కొనుగోలు చేస్తే ఆ తరువాత ఇబ్బందులు ఎదురవడం ఖాయం.

ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ ప్రాధాన్యం

ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ రావడం ఇప్పటి నుంచి అంత సులభతరమేమీ కాదు. ప్రతి నిర్మాణం నిబంధనలకు అనుగుణంగా ఉంటేనే ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ ఇస్తారు. నిర్మాణానికి సంబంధించి ఎల్‌టీపీలు, యజమానులకే బాధ్యత ఉంటుంది. నిర్మాణం పూర్తయ్యాక నిబంధనలకు విరుద్ధంగా ఉంటే ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ జారీ చేయరు. ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ లేని నిర్మాణాలకు విద్యుత్ సౌకర్యం, మంచినీటి సౌకర్యం మొదలగు మౌలిక సదుపాయాలు కూడా నిలిపేస్తారు. ఇక నుంచి యజమానులు అనుమతి ఏ విధంగా తీసుకుంటే అలాగే నిర్మించుకోవాల్సి ఉంటుంది. అలాగే క్రయ విక్రయాలు కూడా అంత సులభంగా నిర్వహించుకోలేరు. రుణాలు కూడా లభించవు.

గతంలోనే విధానం..

ఇప్పటి వరకు భవనాలు నిర్మించే యజమానులు రెండు రకాల ప్లాన్లు గీయించేవారు. మునిసిపల్ అధికారుల నుంచి అనుమతి తీసుకునేందుకు నిబంధల మేరకు ఒక ప్లాన్ వేయించే వారు. అయితే భవన నిర్మాణం మాత్రం తమకు నచ్చిన తీరులో నిర్మించుకునేందుకు మరో ప్లాన్ వేయించుకునేవారు. ఈ విషయం అందరికీ తెలిసిందే. అలా చేసినా తమకేం కాదని, ఒకవేళ అధికారులు వచ్చినా నిర్మాణం పూర్తయ్యాక ఏమి అనరనేది వారి ఆలోచన. అక్రమ నిర్మాణాలపై స్వీయ బాధ్యత లేకపోవడమే ప్రధాన కారణం. భవన నిర్మాణాలపైన కేవలం పట్టణ ప్రణాళిక అధికారులకే బాధ్యత ఉండేది. ఎవరైనా ఫిర్యాదు చేస్తే తప్ప వాటి గురించి పట్టించుకునే వారే లేరనేది అందరికీ తెలిసిందే..

అండర్ టేకింగ్‌లోని ముఖ్య నిబంధనలు

- ఎలాంటి నష్ట పరిహారం ఆశించకుండా సెట్‌బ్యాక్ నిబంధనల మేరకు రోడ్డు నిర్మించడం.
- ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ లేకుండా అద్దెకు ఇవ్వడం, విక్రయించడం వంటివి చెల్లనేరవు
- కనీసం మూడేళ్ల చెల్లుబాటయ్యే బిల్డింగ్ ఇన్సూరెన్స్ పాలసీ తీసుకోవడం.
- బాల్కనీ, మెట్ల కింద ఎలాంటి కట్టడాలు నిర్మించకూడదు. ఒకవేళ ఉంటే నోటీసులు ఇవ్వకుండానే తొలగించే అధికారం మునిసిపల్ అధికారులకు ఉంటుంది.
- తీసుకున్న అనుమతుల కంటే ఎక్కువ నిర్మాణాలు చేయకూడదు.
- ఇంకుడు గుంతలు తప్పనిసరిగా నిర్మించాలి.

నిర్మాణదారులదే పూర్తి బాధ్యత



కొత్తగా నిర్మించే ఇళ్లకు, వాణిజ్య భవనాలకు ఇక నుంచి కామన్ అండర్ టేకింగ్ అఫిడవిట్ తప్పనిసరి. అప్లికేషన్ సమయంలోనే దీనిని తీసుకుంటాం. నిబంధనలకు విరుద్ధంగా ఉంటే నోటీసులు ఇవ్వకుండానే కూల్చేసే అంగీకారాన్ని అప్పగిస్తూ అఫిడవిట్ ఇస్తారు. యజమానులకు ఎల్‌టీపీలకు, బిల్డర్లకే నిర్మాణాలపై పూర్తి బాధ్యత ఉంటుంది.

- మాధవి, టౌన్ ప్లానింగ్ అధికారి, వికారాబాద్ మునిసిపాలిటీ

ఉనికి కోల్పోయిన తనిఖీ

- లోపిస్తున్న జవాబుదారీతనం
- నామమాత్రంగా ఎస్ఎంసీ కమిటీలు
- అవగాహన లేక పట్టుకోల్పోతున్న కమిటీలు
- జిల్లా వ్యాప్తంగా ఇదే తీరు



మద్గుల్ చిట్టంపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల

వికారాబాద్: ప్రజల భాగస్వామ్యం లేకుండా ఎందులోనూ పురోగతి ఉండదు. సమిష్టి కృషితోనే ఆశించిన ఫలితాలు ఉంటాయి. ఇందులో భాగంగానే పాఠశాల యాజమాన్య కమిటీలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిలో విద్యార్థుల తల్లిదండ్రులను భాగస్వామ్యం చేస్తూ కమిటీలను ఎంపిక చేశారు. కమిటీలను సమన్వయం చేసుకుంటూ సర్వశిక్ష అభియాన్ ద్వారా ఆయా పాఠశాలల అభివృద్ధికి కృషి చేయాలి. పాఠశాలల పనితీరు, మౌళిక వసతుల కల్పన, విద్యాభివృద్ధి తదితర అంశాలకు సంబంధించి పాఠశాల యాజమాన్య కమిటీలు సమావేశమై చర్చించాల్సి ఉంటుంది. అయితే క్షేత్రస్థాయిలో ఇందుకు విరుద్ధంగా జరుగుతోంది. పాఠశాలల అభివృద్ధికి ఏర్పాటైన పాఠశాల యాజమాన్య కమిటీలు నామ మాత్రంగా మారాయి. జిల్లా వ్యాప్తంగా 1029 పాఠశాలలు పనిచేస్తున్నాయి. 736 ప్రాథమిక, 121 ప్రాథమికోన్నత, 161 ప్రభుత్వ, జడ్పీ ఉన్నత పాఠశాలలు, 9 తెలంగాణ ఆదర్శ పాఠశాలలు, 18 కేజీబీవీ, 9 ఎయిడెడ్, 11 గురుకుల పాఠశాలలు కొనసాగుతున్నాయి. ఈ పాఠశాలల్లో లక్ష మంది వరకు విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు.

కరువైన పర్యవేక్షణ...

తమ పాఠశాలలో ఎలాంటి సదుపాయాలు అవసరం ఉన్నాయి. ఏయే పనులు చేపట్టాల్సి ఉంది. పాఠశాల అభివృద్ధికి ఎలాంటి పథకాలు ప్రభుత్వం అమలు చేస్తోందనే పూర్తి సమాచారం కమిటీలకు ఉండాలి. పాఠశాలల్లో సౌకర్యాల కల్పనకు ఎంత ఖర్చు చేశారనే సమాచారం కమిటీలకు అవగాహన ఉండాలి. అదే సమయంలో సిబ్బంది, వారి పనితీరు, విద్యార్థులకు మౌలిక వసతుల కల్పన, తరగతి గదుల నిర్వహణ, హాజరు శాతం పెంపు, నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందించడం తదితర విషయాలకు సంబంధించి సమగ్ర సమాచారం ఉండాలి. ఈ అంశాలపై ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉండాలి. ప్రతి నెలలో మూడో శనివారం విధిగా సమావేశం నిర్వహించాలి. పాఠశాలల అభివృద్ధికి సంబంధించి చర్చ జరగాలి. అందుకు కావాల్సిన నిధుల కోసం నివేదికలు సిద్ధం చేయాలి. అయితే జిల్లాలో ఇలాంటి సమావేశాలు జరగడం లేదు. ఎక్కడైనా జరిగితే అది నామమాత్రంగానే ఉంటుంది. మహిళా ఎస్ఎంసీ ఛైర్మన్లు కొనసాగుతున్న చోటవారి భర్తలతో, లేదా సహాయకుల పెత్తనమో ఉంటోంది.

శిక్షణనే మరిచారు...

పాఠశాల యాజమాన్య కమిటీ (ఎస్ఎంసీ)లకు సమగ్ర శిక్షణ ఇవ్వడం విస్మరించారు. ఎస్ఎంసీల బాధ్యతలు, నిర్వహించాల్సిన విధులు తదితర అంశాలపైన నేటికీ పూర్తి స్థాయిలో అవగాహన లేకపోవడం గమనార్హం. స్కూల్ కాంప్లెక్స్ పరిధిలో సమావేశాలు నిర్వహించామని రికార్డుల్లో నమోదు చేసుకున్న అధికారులు సభ్యులకు వారి బాధ్యతలపై సరైన అవగాహన కల్పించలేకపోయారు.

జిల్లాలో పరిస్థితి ఇదీ..

జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో యాజమాన్య కమిటీలు ఏర్పాటయ్యాయి. ప్రతి తరగతి నుంచి ముగ్గురు విద్యార్థుల తల్లిదండ్రులు, సంరక్షకులను సభ్యులుగా ఎన్నుకుంటారు. పాఠశాల స్థాయిలో ఏర్పాటయ్యే యాజమాన్య కమిటీలో ఛైర్మన్, వైస్ ఛైర్మన్, ఎనిమిది మంది సభ్యులు ఉంటారు. కమిటీ కన్వీనర్‌గా ప్రధానోపాధ్యాయుడు వ్యవహరిస్తారు. గ్రామ పంచాయతీ సర్పంచ్, ఎంపీపీ, మునిసిపల్ ఛైర్మన్ తమ విచక్షణ మేరకు పాఠశాల యాజమాన్య కమిటీ సమావేశాల్లో పాల్గొనాల్సి ఉంటుంది. అయితే జిల్లా వ్యాప్తంగా ఎక్కడా ఇలాంటి సమావేశాలు నిర్వహించిన దాఖలాలు లేవు.

బహుళ ప్రయోజనాలు...

ఎస్ఎంసీల పనితీరు మెరుగుపడితే ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలకు నాణ్యమైన విద్య అందుతుందనే అవగాహన ప్రజలు తల్లిదండ్రుల్లో పెరుగుతుంది. ప్రధానోపాధ్యాయులలో జవాబుదారీతనం పెరుగుతుంది. ఉపాధ్యాయుల పనితీరు మెరుగుపడుతుంది.

మా హక్కులను ఆర్‌టీఐతో తెలుసుకున్నా...



విద్యా హక్కు చట్టం 2009 ప్రకారం ప్రతి పాఠశాలలో ఎస్ఎంసీ కమిటీలను ఏర్పాటు చేయాలనే నిబంధన ఉంది. ఎస్ఎంసీలకు సరైన అవగాహనను అధికారులు కల్పించడం లేదు. ఎస్ఎంసీ ఎన్నికల తరువాత అధికారులు ఒకసారి మాత్రం నామ మాత్రంగా శిక్షణ తరగతులు నిర్వహించి చేతులు దులుపేసుకున్నారు. మాకున్న హక్కులు, బాధ్యతల గురించి ఆర్‌టీఐ ద్వారా తెలుసుకున్నా.

- నాగభూషణం, తెలంగాణ రాష్ట్ర తల్లిదండ్రుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి

ఎస్ఎంసీలు చురుగ్గా వ్యవహరించాలి....



పాఠశాల యాజమాన్య కమిటీలు తమ హక్కులను తెలుసుకోవాలి. పాఠశాల కార్యకలాపాల్లో చురుకుగా వ్యవహరిస్తూ లోపాలు సరిచేయాలి. సర్వశిక్ష అభియాన్ ఆధ్వర్యంలో ఎస్ఎంసీలకు ప్రణాళికాబద్ధంగా శిక్షణ ఇవ్వాలి. నామమాత్రంగా శిక్షణ ఇచ్చి చేతులు దులుపేసుకోవడం సరికాదు. ఎస్ఎంసీలకు వారి విధులు, బాధ్యతలపై అవగాహన సదస్సులు నిర్వహించాలి. పాఠశాల పర్యవేక్షణ, మధ్యాహ్న భోజనం వంటివి ఎప్పటికప్పుడు ఎస్ఎంసీ సభ్యులు పర్యవేక్షిస్తే బాగుంటుంది.

- విఠల్, టీయూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు

వైద్యులే లేరు.. ప్రసవాలెలా.?

❒ సౌకర్యాలు తక్కువ.. ప్రచారం ఎక్కువ ❒ బషీరాబాద్ పీహెచ్‌సీలో పెరుగుతున్న ప్రసవాల సంఖ్య
❒ సాధారణ చికిత్సలు, ప్రసవాలకు ఒక కాంట్రాక్టర్ వైద్యుడే దిక్కు
❒ రాత్రుల్లో ఆస్పత్రికి వస్తే గర్భిణులకు నరకమే ❒ పరిస్థితి విషమిస్తే తాండూరు జిల్లా ఆస్పత్రికి రెఫర్


బషీరాబాద్ పీహెచ్‌సీ నుంచి అంబులెన్స్‌లో గర్భిణిని తరలిస్తున్న సిబ్బంది (ఫైల్)

ఆసుపత్రి ప్రసవాలే సురక్షితమని సర్కారు దవాఖానాలను వినియోగించుకోవాలని మంత్రులు, ఉన్నతాధికారులతో పాటు క్షేత్ర స్థాయిలో ఏఎన్‌ఎంలు, ఆశ కార్యకర్తలు విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. దీనికి తోడు అమ్మఒడి పథకాన్ని ప్రారంభించి ప్రభుత్వ ఆసుపత్రిలో పుట్టిన శిశువులకు కేసీఆర్ కిట్లు అందించే దిశగా చర్యలు చేపట్టారు. ఇంతవరకు బాగానే ఉన్నా సంబంధిత వైద్య నిపుణుల కొరతను మాత్రం సర్కారు పట్టించుకోవడం లేదు. కాన్పు కోసం ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే గర్భిణులకు పరిస్థితి విషమిస్తే నైపుణ్యం లేని వైద్య సిబ్బంది చేతులెత్తేస్తున్న దుస్థితి బషీరాబాద్ పీహెచ్‌సీలో చోటు చేసుకుంటున్నాయి.

బషీరాబాద్: బషీరాబాద్ మండలం నుంచి తాండూరు పట్టణంలోని జిల్లా ఆసుపత్రి 24 కిలోమీటర్లు ఉండగా, అంబులెన్స్‌కు కనీసం అరగంటకు పైగా సమయం పడుతోంది. ఈ వ్యవధిలో పరిస్థితి విషమిస్తే కడుపులో బిడ్డతో పాటు గర్భిణికీ ప్రమాదమే. ఇలాంటి పరిస్థితినే సరిహద్దు మండలమైన బషీరాబాద్ ప్రాంత వివిధ గ్రామాల గర్భిణులు నిత్యం ఎదుర్కొంటున్నారు. తెలంగాణ రాష్ట్ర సరిహద్దు, మారుమూల ప్రాంతం బషీరాబాద్ మండలంలో 16గ్రామ పంచాయతీలుండగా సుమారు 50 వేలకు పైగా జనాభా ఇక్కడా ఉన్నారు. ఇక్కడి ప్రాంతంలో బషీరాబాద్, నవాల్గ గ్రామాల పరిధిలో రెండు పీహెచ్‌సీలు ఉన్నాయి. కాగా బషీరాబాద్ పీహెచ్‌సీలో మాత్రమే ప్రసవాలు చేస్తున్నారు.

ఇదిలా ఉండగా ఆయా గ్రామాల నుంచి గర్భిణులు పెద్ద సంఖ్యలో ప్రసవానికి ఇక్కడికే వస్తారు. ఇక్కడి ఆసుపత్రిలో ఒకేఒక కాంట్రాక్ట్ వైద్యులు మాత్రమే విధులు నిర్వర్తిస్తున్నారు. స్త్రీ వైద్య నిపుణురాలు (గైనకాలజిస్టు) ఇతరత్ర వైద్యులు ఎవరూ ఇక్కడ లేరు. దీంతో ప్రసవాలు సుఖావంతంగా జరిగేలా ఉంటే ఇక్కడ ఆసుపత్రిలో గర్భిణులకు కాన్పులు చేస్తున్నారు. గర్భిణుల్లో రక్తహీనత, ఇతరేత్ర ఇబ్బందికారంగా పరిస్థితులుంటే వెంటనే తాండూరు జిల్లా ఆసుపత్రి నుంచి 108 అంబులెన్స్ రప్పించి అక్కడికి రెఫర్ చేస్తున్నారు. ఇలాంటి పరిస్థితితుల్లో ఇక్కడ పూర్తి స్థాయిలో వైద్యులు లేక గర్భిణులు నరకం చూడాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. ఈ ఆసుపత్రి 24 గంటలు కొనసాగుతున్నా, అన్నీ సౌకర్యాలు ఉన్నప్పటికీ వైద్యుల కొరత తీవ్రంగా ఉంది. ఒకేఒక వైద్యులు ఉండటంతో పగాలు ఆసుపత్రిలో విధులు నిర్వర్తించి ఇంటికి వెళ్లిపోతున్నారు. ఆ తరవాత ఆసుపత్రిలో నర్సు, ఒక ఏఎన్ఎం మాత్రమే విధుల్లో ఉంటూ నెట్టుకొస్తున్నారు. ఈ సమయంలో ఎవరైనా గర్భిణులు ఇక్కడి కాన్పు కోసం వస్తే వైద్య సిబ్బంది వీరికున్న నైపుణ్యంతో పరిస్థితిని చూసి చేసేదేమిలేక అంబులెన్స్‌ను పిలిపించి జిల్లా ఆసుపత్రికి రెఫర్ చేస్తున్నారు. ఈ ఆస్పత్రిలో కనీసం నలుగురు వైద్యులు, ఆరుగురు స్టాఫ్ నర్సులు అవసరం. కాగా, ఒకేఒక వైద్యులు కాంట్రాక్ట్ పద్ధతిన కొనసాగుతుండగా, ఇద్దరు స్టాఫ్ నర్సులు విధులు నిర్వహిస్తున్నారు. ఫార్మ సిస్టు పోస్టు ఖాళీగా ఉంది. నామమాత్రంగా ఉన్న సిబ్బందితో కొంతకాలంగా ఆస్పత్రిని నెట్టుకొస్తున్నారు. ఇటీవలి కాలంలో ప్రసవాల సంఖ్య ఆస్పత్రిలో పెరగడంతో ఇక్కడి వైద్యులు, సిబ్బంది ఇబ్బందులు పడాల్సి వస్తుంది. నాలుగు రోజుల కిందట ముగ్గురు గర్భిణులు పురిటి నొప్పులతో ఆసుపత్రికి రాగా వైద్య సిబ్బంది కొరతతో ఒకరికి కాన్పు చేసి, మరో ఇద్దరిని జిల్లా ఆసుపత్రికి పంపించాల్సి వచ్చింది. ఈ ఆస్పత్రి 24 గంటలు కొనసాగించేందుకు అవసరమైన వైద్యులను నియమించాలని పలుమార్లు వైద్య శాఖ ఉన్నతాధికారులు, పాలకుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకుండా పోతుందని మండలంలోని ప్రజా ప్రతినిధులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.


ఇటీవల ఆసుపత్రిలో ప్రసవించిన బాలింతకు కేసీఆర్ కిట్ ఇస్తున్న వైద్యులు

వైద్యుల కొరత ఉన్నా ప్రసవాలు చేస్తున్నాం

పీహెచ్‌సీలో ప్రసవాల కోసం అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నాం. ప్రస్తుతం గర్భిణుల సంఖ్య పెరిగింది. గతంలో ఒకటి రెండు ప్రసవాలు జరిగేవి. అమ్మఒడి, కేసీఆర్ కిట్‌ను ప్రభుత్వం అందజేస్తుండటంపై 24 గంటలు ఆస్పత్రిని కొనసాగిస్తుండటంపై గర్భిణుల సంఖ్య కూడా భారీగానే పెరుగుతుంది. ఆస్పత్రిలో కనీసం నలుగురు వైద్యులు, ఆరుగురు స్టాఫ్ నర్సులు ఉండాలి. ఇద్దరు స్టాఫ్‌నర్సులు ప్రస్తుతం పని చేస్తున్నారు. ఫార్మసిస్టు పోస్టు, ఇతర పోస్టులన్నీ ఖాళీగా ఉన్నాయి. వీలైనంత వరకు వైద్య సేవలందిస్తున్నాము. గర్భిణుల విషయంలో ప్రసవాల తేదీ సమీపిస్తే ముందస్తుగా రాత్రికి ఆస్పత్రిలో ఉండి సేవలందిస్తున్నాము. ప్రతినెలా 12 వరకు ప్రసవాలు చేస్తున్నాము.



- అరవింద్‌కుమార్‌జీ, వైద్యుడు, పీహెచ్‌సీ, బషీరాబాద్


వరండాలో చదువుకుంటున్న విద్యార్థులు (ఇన్‌సెట్లో) పెచ్చులూడిపోయి తేలిన ఇనుప చువ్వలు

శిథిల బడులు

● పెచ్చులూడి సీకులు తేలిన భవనాలు
● పీడిస్తున్న తరగతి గదుల కొరత
● వరండాలు, చెట్లకిందే చదువులు ● ఆందోళనలో తల్లిదండ్రులు

కొందుర్గు: ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసి ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా, ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందిస్తామని పాలకులు పదేపదే చెబుతున్నా.. కొన్ని సంవత్సరాల క్రితం నిర్మించిన ప్రభుత్వ పాఠశాలల భవనాలు శిథిలావస్థకు చేరుకొని ప్రమాదకరంగా మారాయి. ప్రస్తుతం వర్షాకాలం కావడంతో ఇలాంటి పాఠశాలల్లో పిల్లల చదువులపై వారి తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వివరాల్లోకి వెళితే.. కొందుర్గు మండలంలో 15 గ్రామ పంచాయతీలు ఉండగా వాటిలో 23 ప్రాథమిక పాఠశాలలు, 8ప్రాథమికోన్నత పాఠశాలలు, రెండు ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. జిల్లేడ్-చౌదరిగూడ మండలంలో 14 గ్రామ పంచాయతీలు ఉండగా వాటిలో 28 ప్రాథమిక, 7 ప్రాథమికోన్నత, 4 ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. జిల్లేడ్ -చౌదరిగూడ మండల పరిధిలోని లాల్‌పహాడ్‌లో చౌదరిగూడ, కొందుర్గు కేజీబీవీ పాఠశాలలు ఉన్నాయి. రెండు మండలాల్లోని 74 పాఠశాలల్లో 6280 మంది విద్యార్థులుండగా వారికి 169 మంది ఉపా ధ్యాయులు, 21 మంది విద్యా వాలంటీర్లు విద్యాబోధన చేస్తున్నారు.

అస్తవ్యస్తంగా పాఠశాల భవనాలు

కొందుర్గు, జిల్లేడ్-చౌదరిగూడ మండలాల్లోని రేగడి చిల్కమర్రి, పర్వతాపూర్, వీరన్నపేట్, తూంపల్లి, చేగిరెడ్డిఘనాపూర్, ఇంద్రానగర్, పీర్జాపూర్, బైరంపల్లి గ్రామాల్లోని పాఠశాల భవనాలు శిథిలావస్థకు చేరుకున్నాయి. దాదాపు అన్ని పాఠశాలల్లో గదుల సమస్య తీవ్రంగా ఉంది. మండల పరిధిలోని రేగడి చిల్లమర్రిలో 1975లో రెండు గదులతో భవనాలు నిర్మించి ప్రాథమిక పాఠశాలను ప్రారంభించారు. ప్రస్తుతం పాఠశాలలో ఉన్న ఐదు తరగతుల్లో మొత్తం 68 మంది విద్యార్థులుండగా వారికి ముగ్గురు ఉపాధ్యాయులు విద్యాబోధన చేస్తున్నారు. ఐదు తరగతులకు గాను కేవలం మూడు గదులే ఉన్నాయి. వీటిల్లో రెండు గదులు శిథిలావస్థకు చేరడంతో పాఠశాలలో గదుల కొరత ఏర్పడింది.

దీంతో ఒక గది లో రెండు తరగతులను, వరండాలో రెండు తరగదులను, మరో తరగతి విద్యార్థులను చెట్ల కింద కూర్చోబెట్టి విద్యాబోధన చేస్తున్నారు. శిథిలావస్థకు చేరిన రెండు గదుల్లో విద్యార్థులను కూర్చోబెట్టి విద్యాబోధన చేయాలంటే ఉపాధ్యాయులు జంకుతున్నారు. పాఠశాల పైకప్పు నుంచి పెచ్చులూడి పడుతుండడంతో ఎప్పుడు ఏం జరుగుతుందోనని ఉపాధ్యాయులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పాఠశాల శిథిలావస్థ గురించి అధికారులకు, ప్రజాప్రతినిధులకు పలుమార్లు వినతిపత్రాలు అందించినట్లు గ్రామస్థులు తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి శిథిలావస్థకు చేరుకున్న పాఠశాలలకు నూతన భవనాలు మంజూరు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

అధికారులకు తెలియజేశాం

శిథిలావస్థకు చేరిన పాఠశాల భవనం గురించి అధికారులకు తెలియజేశాం. అలాగే డైస్‌ఫాంలో కూడా గదుల వివరాలను తెలియజేశాం. వెంటనే పాఠశాలకు నూతన భవనాన్ని మంజూరు చేయాలి.



- శేఖర్‌గౌడ్, ప్రధానోపాధ్యాయుడు, రేగడి చిల్కమర్రి

పిల్లలను పంపాలంటే భయమవుతోంది

పాఠశాలలో రెండు గదులు శిథాలావస్థకు చేరడంతో పాఠశాలకు పిల్లలను పంపాలంటే భయమవుతుంది. తప్పని పరిస్థితుల్లో పంపుతున్నాం. ఎప్పుడు ఏం జరుగుతుందోనని ప్రతిరోజు ఆందోళనకు గురవుతున్నాం.



- రాములు, రేగడి చిల్కమర్రి

నాలుగు సంవత్సరాలుగా వినతులు ఇస్తున్నాం

నాలుగు సంవత్సరాలుగా శిథిలమైపోయిన పాఠశాల భవనం గురించి ఆర్‌వీఎం అధికారులకు, ప్రజాప్రతినిధులకు వినతిపత్రాలు అందజేస్తున్నాం. నూతన భవనాన్ని మంజూరు చేయాలి.



- పురుషోత్తంరెడ్డి, సర్పంచ్, రేగడి చిల్కమర్రి

India's largest trade partner?

Current Affairs & GK



A. Ravi Prakash Reddy
Senior Faculty

1. Justice Deepak Mishra, 45th Chief Justice of India, will assume office on.....
1) 27 August 2017 2) 28 August 2017
3) 29 August 2017 4) 30 August 2017
5) 31 August 2017

2. Who is the President of Kenya re-elected for second term in the August 2017 general elections?
1) Uhuru Kenyatta
2) Muhammadu Buhari 3) Jacob Zuma
4) Robert Mugabe 5) None of these

3. Ruth Pfau, popularly known as Pakistan's Mother Teresa has passed away. She hailed from which country?
1) Switzerland 2) South Sudan
3) South Africa 4) Saudi Arabia
5) Germany

4. Name the countries for first time are going to conduct Indra tri-services exercise, involving their armies, navies and the air forces in October 2017 to further ramp up military ties?
1) India and USA 2) India and UK
3) India and Russia 4) India and China
5) India and Japan

5. Usain Bolt announced retirement to athletics recently. He is widely considered to be the greatest sprinter of all time. He belongs to ......
1) Jamaica 2) Kenya 3) Zimbabwe
4) Brazil 5) None of these

6. Who was served as the Returning Officer for the 15th Presidential election held on 17 July 2017?
1) Anoop Mishra 2) Shumsher K. Sheriff
3) Hamid Ansari 4) Sumitra Mahajan
5) None of the above

7. Which of the following lines forms border between North Korea and South Korea?
1) 18th Parallel north
2) 28th Parallel north
3) 38th Parallel north
4) 48th Parallel north
5) None of the above

8. Which of the following statements correct regarding Asian Infrastructure Investment Bank (AIIB)?
1) AIIB started operation after the agreement entered into force on 25 December 2015 and opened for business on 16 January 2016.
2) The Headquarters of AIIB is in Beijing, China.
3) Jin Liqun (China) is currently President of AIIB.
4) AIIB is an multilateral development bank that aims to support the building of infrastructure in the Asia-Pacific region.
5) All of the above

9. Which of the following bank has introduced biometric attendance in the place of the existing system of signing attendance in the attendance register?
1) State Bank of India
2) Punjab National Bank
3) Corporation Bank
4) Bank of India 5) None of these

10. The Senior IAS officer from Gujarat S. Aparna is appointed as Executive Director of the ....
1) World Bank
2) International Monetary Fund
3) World Trade Organisation
4) SAARC 5) None of these

11. Who defeated China's Zulpikar Maimaitiali in the unified WBO Asia Pacific and Oriental Super Middle weight title?
1) Vijender Singh 2) Manoj Kumar
3) Jitender Kumar 4) Gurcharan Singh
5) None of these

12. Match the following?

Author	Book
A. Y.V.Reddy	(i) A Life in Science
B. C.N.R.Rao	(ii) Advice and Descent : My Life in Public Service
C. Arundhati Roy	(iii) Matoshree
D. Sumitra Mahajan	(iv) The Ministry of Utmost Happiness

	A	B	C	D
1)	(i)	(ii)	(iii)	(iv)
2)	(iv)	(iii)	(ii)	(i)
3)	(i)	(iii)	(ii)	(iv)
4)	(ii)	(i)	(iv)	(iii)
5)	(iv)	(i)	(iii)	(ii)

13. The 75th anniversary of the Quit India Movement was observed across the country on ......
1) 7th August 2017 2) 8th August 2017
3) 9th August 2017 4) 10th August 2017
5) None of these

FOR ALL COMPETITIVE EXAMS

14. The Eighth Mekong-Ganga Cooperation Ministerial Meeting (8th MGCMM) was held on 7 August 2017 in..
1) Manila, Philippines
2) Bangkok, Thailand 3) Hanoi, Vietnam
4) Phnom Penh, Cambodia
5) None of these

15. Find the Arundhati Roy's first novel?
1) The God of Small Things
2) The End of Imagination
3) The Cost of Living
4) The Greater Common Good
5) The Algebra of Infinite Justice

16. Usain Bolt, greatest sprinter, belongs to .....
1) South Africa 2) South Sudan
3) South Korea 4) Sierra Leone
5) None of these

17. World's largest Crude Oil importer?
1) China 2) USA 3) India 4) Japan
5) None of these

18. World's largest Crude Oil exporter?
1) Saudi Arabia 2) Russia 3) Iraq
4) Canada 5) None of these

19. India's largest trade partner?
1) China 2) USA 3) UAE
4) Saudi Arabia 5) None of these

20. NABARD has conferred the 'best performance award' for 2016-17 to which regional rural bank?
1) Andhra Pragathi Grameena Bank
2) Karnataka Vikas Grameena Bank
3) Telangana Grameena Bank
4) Kaveri Grameena Bank
5) None of these

21. Who is the author of book "The Adivasi Will Not Dance"?
1) Arundhati Roy
2) Hansda Sowvendra Shekhar
3) Chetan Bhagat 4) Amitav Ghosh
5) None of these

22. Which state has the highest number of elephants, as per the Elephant census report 2017, released by the Union Ministry of Environment, Forests and Climate Change (MoEFCC)?
1) Karnataka 2) Assam 3) Kerala
4) Tamil Nadu 5) None of these

23. Who is the Union Minister for Environment, Forests and Climate Change?
1) Suresh Prabhu 2) Prakash Javadekar
3) Harsh Vardhan
4) Thawar Chand Gehlot
5) Radha Mohan Singh

24. India's Elephant population as per Elephant Census 2017 released by Union Ministry of Environment, Forests and Climate Change (MoEFCC)?
1) 27,312 2) 37,312 3) 47,312
4) 57,312 5) None of these

25. What is the nation wide campaign to protect elephants, launched by Union Ministry of Environment and Forests on the occasion of World Elephant Day observed on 12th August 2017?
1) Project Elephant
2) Project Heritage Animal
3) Project Gaja Raja 4) Gaj Yatra
5) None of these

26. Which of the following is the India's largest Regional Rural Bank (RRB)?
1) Andhra Pragathi Grameena Bank
2) Prathama Bank
3) Allahabad UP Gramin Bank
4) Maharashtra Gramin Bank
5) Kerala Gramin Bank

27. Mercosur is a sub-regional bloc between countries of which of the following continents?
1) North America
2) South America
3) Africa 4) Asia 5) None of these

28. McMohan Line represents boundary between which following two countries?
1) India and Afghanistan
2) India and Pakistan 3) India and China
4) India and Bangladesh 5) None of these

29. Which company occupies No.1 position in Fortune Global 500 list 2017, which ranks companies by their revenues in 2016?
1) Walmart 2) State Grid
3) Sinopec Group
4) China National Petroleum
5) Toyota Motors

30. How many Indian companies listed in Fortune Global 500 companies list?
1) 6 2) 7 3) 8 4) 9 5) None of these

31. SBI's rank in the Fortune Global 500 companies list?
1) 117 2) 217 3) 317 4) 417
5) None of these

32. Match the following?

Company	Country
A. Toyota Motors	(i) USA
B. Berkshire Hathaway	(ii) Germany
C. Volkswagen	(iii) South Korea
D. Samsung Electronics	(iv) France
E. AXA	(v) Japan

	A	B	C	D	E
1)	(ii)	(iii)	(iv)	(v)	(i)
2)	(iii)	(iv)	(ii)	(i)	(v)
3)	(iv)	(iii)	(i)	(ii)	(v)
4)	(i)	(ii)	(iii)	(iv)	(v)
5)	(v)	(i)	(ii)	(iii)	(iv)

33. First bank to introduce ATM in India was HSBC in...
1) 1957 2) 1967 3) 1977 4) 1987
5) None of these

Answers

			16) 5	22) 1	28) 3
			17) 1	23) 3	29) 1
1) 2	6) 1	11) 1	18) 1	24) 1	30) 2
2) 1	7) 3	12) 4	19) 1	25) 4	31) 2
3) 5	8) 5	13) 3	20) 2	26) 5	32) 5
4) 3	9) 2	14) 1	21) 2	27) 2	33) 4
5) 1	10) 1	15) 1			

ఉద్యోగాలు

బిఇసిఐఎల్

బ్రాడ్‌కాస్ట్ ఇంజనీరింగ్ కన్సల్టెంట్స్ ఇండియా లిమిటెడ్ (బిఇసిఐఎల్) - కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 42

● **కంటెంట్ ఆడిటర్**
ఖాళీలు: 1
అర్హత: పీజీ డిప్లొమా(జర్నలిజం/ మాస్ కమ్యూనికేషన్) + విజువల్ మీడియా లేదా న్యూస్ ఏజెన్సీ(ఎఎన్ఐ/ పిటిఐ/ యుఎన్ఐ)ల్లో మూడేళ్ల అనుభవం ఉండాలి. లేదా న్యూస్ ఎడిటర్/ డిప్యూటీ డైరెక్టర్ (న్యూస్) గా పనిచేసి రిటైర్ అయి ఉండాలి.

● **సీనియర్ మానిటర్**
ఖాళీలు: 3
అర్హత: పీజీ డిప్లొమా ఇన్ జర్నలిజం ఉత్తీర్ణత + మీడియా / న్యూస్ ఏజెన్సీల్లో రెండేళ్ల అనుభవం ఉండాలి. లేదా న్యూస్ ఎడిటర్/ అసిస్టెంట్ డైరెక్టర్(న్యూస్) గా పనిచేసి రిటైర్ అయి ఉండాలి.

● **మానిటర్**
ఖాళీలు: 38
అర్హత: గ్రాడ్యుయేషన్ ఉత్తీర్ణత + కంప్యూటర్ పరిజ్ఞానం + ప్రాంతీయ భాషల్లో ప్రావీణ్యం ఉండాలి. పీజీ డిప్లొమా(జర్నలిజం)/డిగ్రీ(జర్నలిజం / మాస్ కమ్యూనికేషన్) పూర్తిచేసినవారికి ప్రాధాన్యం ఉంటుంది.
దరఖాస్తు ఫీజు: రూ.300
ఆఫ్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 15
వెబ్‌సైట్: www.becil.com

సిఎస్ఐఆర్ నెట్

కౌన్సెల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసెర్చ్(సిఎస్ఐఆర్)- నేషనల్ ఎలిజిబిలిటీ టెస్ట్(నెట్)కు ప్రకటన విడుదల చేసింది.
విభాగాలు: కెమికల్ సైన్సెస్/ ఎర్త్, అట్మాస్ఫియరిక్/ ఓషన్/ ప్లానెటరీ సైన్సెస్/ లైఫ్ సైన్సెస్/ మేథమెటికల్ సైన్సెస్/ ఫిజికల్ సైన్సెస్
అర్హత: కనీసం 50 శాతం మార్కులతో ఎమ్మెస్సీ / తత్సమాన పరీక్ష/ ఇంటిగ్రేటెడ్ బిఎస్- ఎంఎస్/ నాలుగేళ్ల బిఇ/ బిటెక్/ బిఫార్మసీ/ ఎంబిబిఎస్ ఉత్తీర్ణులై ఉండాలి.
వయసు: జెఆర్ఎఫ్‌లకు జూలై 1 నాటికి 28 ఏళ్లు మించరాదు. లెక్చరర్‌షిప్‌నకు వయోపరిమితి నిబంధన లేదు.
సిఎస్ఐఆర్ - యుజిసి టెస్ట్ జరిగే తేదీ: డిసెంబరు 17
పరీక్ష కేంద్రాలు: గుంటూరు, హైదరాబాద్
పరీక్ష ఫీజు: రూ.1000(ఒబిసిలకు రూ.500, ఎస్సీ/ ఎస్టీ/ దివ్యాంగులకు ఫీజు మినహాయింపు వర్తిస్తుంది.)
ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 23 నుంచి
ఫీజు డిపాజిట్‌కు ఆఖరు తేదీ: సెప్టెంబరు 15
ఆన్‌లైన్ దరఖాస్తునకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 16
ఆన్‌లైన్ దరఖాస్తు హార్డు కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 23
వెబ్‌సైట్: www.csirhrdg.res.in

పీజెటిఎస్ఏయు

హైదరాబాద్, రాజేంద్ర నగర్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ స్టేట్ అగ్రికల్చరల్ యూనివర్సిటీ (పీజెటిఎస్ఏయు)- **అసిస్టెంట్ ప్రొఫెసర్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 224
విభాగాలు: అగ్రికల్చర్ 186(6 పోస్టులను లైబ్రరీ సైన్స్‌కు కేటాయించారు), అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ 22, హోం సైన్స్ 16
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 20
దరఖాస్తు హార్డు కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 29
వెబ్‌సైట్: www.pjtsau.ac.in

బల్బులోని ఫిలమెంటును దేనితో తయారు చేస్తారు?

విద్యుత్

1. విద్యుత్ ప్రవాహం ------
ఎ) సదిశ రాశి బి) అదిశ రాశి
సి) ఎ, బి డి) ఎ, బి లు కావు

2. ఓం, వెబ్ ఓంల మధ్య సంబంధం?
ఎ) $1\ \Omega = 10^{10}$ ab Ω బి) $1\ \Omega = 10^{8}$ ab Ω
సి) $1\ \Omega = 10^{9}$ ab Ω డి) $1\ \Omega = 10^{7}$ ab Ω

3. మూడు నిరోధాలను శ్రేణిలో కలిపితే ఫలిత నిరోధం R_1, సమాంతరంగా కలిపితే ఫలిత నిరోధం R_2 అయితే R_1 / R_2 విలువ?
ఎ) 3 బి) 9 సి) 1/9 డి) 1/3

4. ఒక ఆదర్శ అమ్మీటర్ నిరోధం?
ఎ) సున్నా బి) అనంతం సి) 1000 Ω డి) 10 Ω

5. ఓం నియమం అనువర్తించకూడనిది?
ఎ) ఎసి వలయం
బి) అధిక ఉష్ణోగ్రత ఉన్న వాహకాలు
సి) వాహకాలు డి) అర్ధ వాహకాలు

6. ఒక నిరోధం పొడవును రెట్టింపు చేస్తే నిరోధం?
ఎ) సగమవుతుంది బి) రెట్టింపవుతుంది
సి) నాలుగోవంతవుతుంది డి) మారదు

7. ప్రామాణిక నిరోధాలు తయారుచేయడానికి వాడే పదార్థం?
ఎ) రాగి బి) కాన్‌స్టంటన్ సి) వెండి డి) టంగ్‌స్టన్

8. 1 KWH విలువ =
ఎ) 36×10^{5} J బి) 36×10^{5} ev
సి) 36×10^{6} J డి) 36×10^{3} J

9. వివిధ సంయోగాలతో రెండు ఫలిత నిరోధాలు 18 Ω, 4 Ω . అయితే ఆ నిరోధాలు Ω లలో
ఎ) 9, 9 బి) 11, 7 సి) 6, 12 డి) 10, 8

10. ఒక వాహకం ద్వారా 0.5 ఆంపియర్ విద్యుత్ ప్రవహిస్తుంది. అయితే ఒక నిముషంలో దాని ద్వారా ప్రవహించిన ఆవేశం?
ఎ) 3C బి) 0.3C సి) 33C డి) 30C

11. విద్యుత్ ప్రవాహం వల్ల అయస్కాంత ఫలితం కలుగుతుందని కనుగొన్నది?
ఎ) మాక్స్‌వెల్ బి) ఆయిర్‌స్టెడ్ సి) ఫెర్మి డి) ఫ్లెమింగ్

12. ప్రేరిత విద్యుచ్ఛాలక బలం దిశను తెలుసుకోవడానికి ఉపయోగించే నియమం?
ఎ) ఆంపియర్ ఎడమచేతి నిబంధన
బి) మాక్స్‌వెల్ నిబంధన
సి) ఫ్లెమింగ్ ఎడమచేతి నిబంధన
డి) ఫ్లెమింగ్ కుడి చేతి నిబంధన

13. స్వయం ప్రేరణ గుణకానికి, అన్యోన్య ప్రేరణ గుణకానికి ఎస్‌ఐ ప్రమాణాలు వరసగా?
ఎ) హెన్రీ, ఫారడ్ బి) ఫారడ్, ఫారడ్
సి) హెన్రీ, హెన్రీ డి) ఫారడ్ హెన్రీ

14. ఒక తీగచుట్ట నుంచి నిలువుగా వదలిన దండయస్కాంతం తీగచుట్టలో నుంచి కిందికి పడుతోంది. దాని త్వరణం?
ఎ) g కంటే ఎక్కువ బి) g కంటే తక్కువ
సి) g కి సమానం డి) పైవేవీ కావు

15. పాస్పర్ - బ్రాంజ్ ధర్మం?
ఎ) యంగ్ గుణకం ఎక్కువ, ధృఢతా గుణకం తక్కువ
బి) యంగ్ గుణకం తక్కువ, ధృఢతా గుణకం ఎక్కువ
సి) యంగ్ గుణకం ఎక్కువ, ధృఢతా గుణకం ఎక్కువ
డి) యంగ్ గుణకం తక్కువ, ధృఢతా గుణకం తక్కువ

16. ఫ్యూజ్ వైర్ ముఖ్య ధర్మాలు
ఎ) తక్కువ నిరోధం, తక్కువ ద్రవీభవన స్థానం
బి) ఎక్కువ నిరోధం, తక్కువ ద్రవీభవన స్థానం
సి) తక్కువ నిరోధం, తక్కువ ద్రవీభవన స్థానం
డి) ఎక్కువ నిరోధం, ఎక్కువ ద్రవీభవన స్థానం

17. 'గాస్' కు సమానమైన విలువ?
ఎ) 10^{4} T బి) 10^{3} T సి) 10^{2} T డి) 10T

18. రెండు ఎలక్ట్రానిక్ పుంజాలు సమాంతరంగా ఒకే దిశలో ఉన్నాయి. అవి
ఎ) వికర్షించుకొంటాయి బి) ఆకర్షించుకొంటాయి
సి) వాటి వేగాలు తగ్గుతాయి
డి) ఎటువంటి అన్యోన్య ప్రభావం ఉండదు

19. అయస్కాంత అభివాహంలో మార్పు ఆగిపోయినపుడు ప్రేరిత విద్యుచ్ఛాలక బలం?
ఎ) తగ్గుతుంది బి) స్థిరం
సి) శూన్యం డి) పెరుగుతుంది

20. సమాంతరంగా షంట్ నిరోధాన్ని కలిపిన గాల్వనోమీటర్‌ను వలయంలో శ్రేణిలో కలిపితే ఆ అమరిక పేరు?
ఎ) వోల్టుమీటరు బి) అమ్మీటరు
సి) మల్టిమీటరు డి) ఓం మీటరు

21. B, H, I ల సంబంధం?
ఎ) $B = u_0H$
బి) $B = u_0 (H + I)$
సి) $B = u_0 I + H$ డి) $B = uH$




శీలం దేవేందర్‌రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

22. కండెన్సర్ పలకల మధ్య నిరోధకాన్ని ఉంచితే స్థితి శక్తి?
ఎ) పెరుగుతుంది బి) తగ్గుతుంది
సి) మారదు డి) మారుతుంది.

23. ఒక కండెన్సర్‌లో నిలువ ఉండే శక్తి?
ఎ) QV బి) QC / 2 సి) QV/2 డి) 1/2 CV/2

24. సబ్బు బుడగను ఆవేశ పరిస్తే?
ఎ) వ్యాకోచిస్తుంది బి) సంకోచిస్తుంది
సి) పేలిపోతుంది
డి) ఎటువంటి మార్పునకు లోను కాదు

పోటీ పరీక్షల ప్రత్యేకం - ఫిజిక్స్



25. ఎలక్ట్రాన్ల శక్తిని పెంచాలి అంటే వాటిని -------
ఎ) బాగా ఎత్తునుంచి కిందికి పడవేయాలి
బి) సీసం దిమ్మె ద్వారా పంపాలి
సి) విద్యుత్ పొటెన్షియల్ ద్వారా ప్రయాణం చేయించాలి
డి) అధికంగా వేడిచేయాలి.

26. ఒక వస్తువు ఆవేశానికి, పొటెన్షియల్‌కు గల నిష్పత్తి?
ఎ) వాహకత్వం బి) కెపాసిటెన్స్
సి) ప్రేరకత్వం డి) నిరోధం

27. ఒక సర్పిలాకారపు స్ప్రింగ్ ద్వారా ఏకముఖ విద్యుత్ ప్రవాహాన్ని పంపారు. ఆ స్ప్రింగ్ -----
ఎ) సాగుతుంది బి) గుండ్రంగా తిరుగుతుంది
సి) సంకోచిస్తుంది డి) ఏదీకాదు

28. 100 w, 200V బల్బు నిరోధం ------
ఎ) 200 Ω బి) 100Ω సి) 150Ω డి) 400Ω

29. మానవుని నిరోధం సుమారు -------
ఎ) 10^{2} Ω బి) 10^{4} Ω సి) 10^{5} Ω డి) 10^{6} Ω

30. ఒక అర్థ వాహకం ఉష్ణోగ్రతను పెంచినపుడు దాని నిరోధం
ఎ) పెరుగుతుంది బి) తగ్గుతుంది
సి) మారదు డి) పైవేవీ కాదు

31. 3Ω నిరోధం గల తీగను మూడు సమాన భాగాలుగా కత్తిరించారు. ఆ తరవాత ఈ మూడు భాగాలను వాటి చివరలు కలిసేటట్లు ముడిపెట్టారు. ఈ అనుసంధాన నిరోధం?
ఎ) 3 Ω బి) 1/3 Ω సి) 2/3 Ω డి) 1Ω

32. శక్మాంతరాన్ని -------తో కొలుస్తారు?
ఎ) అమ్మీటర్ బి) గాల్వనా మీటర్
సి) ఓల్టు మీటర్ డి) కెపాసిటర్

33. మేఘాలలోకి గాలి పటాలను ఎగురవేసి అవి విద్యుదావేశంతో ఉంటాయని నిరూపించిన శాస్త్రవేత్త--------
ఎ) ఆంపియర్ బి) ఆయిర్‌స్టెడ్
సి) ఫ్లెమింగ్ డి) ఫ్రాంక్లిన్

34. రేడియో, టార్చిలైట్, టేపు రికార్డర్లలో ఉపయోగించే ప్రాథమిక ఘటం?
ఎ) వోల్టా ఘటం బి) అనార్ద్ర ఘటం
సి) లెక్లాంచి ఘటం డి) బైక్రోమేట్ ఘటం

35. టెలిగ్రాఫ్‌ల్లో ఉపయోగించే కోడ్?
ఎ) పిన్ బి) BCD సి) మోర్స్ డి) టెలి

36. ఎలక్ట్రిక్ బల్బుల్లో నింపే వాయువు?
ఎ) హైడ్రోజన్ బి) ఆర్గాన్
సి) ఆక్సిజన్ డి) నైట్రోజన్

37. కరెంట్ ప్రయాణించడానికి అది ఏ మార్గాన్ని ఎంచుకొంటుంది?
ఎ) గరిష్ఠ నిరోధం బి) మధ్యస్థ
సి) కనిష్ఠ నిరోధం డి) పైవేవీ కాదు

38. షార్ట్ సర్క్యూట్ అయినపుడు వలయంలో కరెంట్?
ఎ) పెరుగుతుంది బి) స్థిరంగా ఉంటుంది
సి) తగ్గుతుంది డి) చెప్పలేం

39. విశిష్ట నిరోధానికి ప్రమాణం?
ఎ) ఓం/ మీటర్ బి) మో/ మీటర్
సి) ఓం మీటర్ డి) మీటర్ / మో

40. బల్బులోని ఫిలమెంటును దేనితో తయారు చేస్తారు?
ఎ) నిక్రోం బి) టంగ్‌స్టన్
సి) మాంగనీస్ డి) క్రోమియం

41. విద్యుత్ప్రవాహం వల్ల ఉష్ణ ఫలిత అనువర్తనం?
ఎ) విద్యుత్ - ఇస్త్రీ పెట్టె బి) ఇమ్మర్షన్ హీటర్
సి) ఎలక్ట్రిక్ స్టౌ డి) పైవన్నీ

42. విద్యుత్ పని w, కరెంట్ i, నిరోధం R, కాలం t ల మధ్య సంబంధం?
ఎ) $w = iRt$ బి) $w = i^2 R/t$
సి) $w = i^2Rt$ డి) $w = i^2t/R$

43. ఒక విద్యుత్ సాధనం వాటేజ్(P)ను తెలిపే సమీకరణం?
ఎ) $p = vi$ బి) $p = v^2/R$
సి) $p = i^2R$ డి) పైవన్నీ

44. ఇళ్లలోకి సరఫరా చేసే విద్యుత్ పొటెన్షియల్ భేదం?
ఎ) 220v బి) 130v సి) 240v డి) 180v

45. నిత్య జీవితంలో విద్యుత్ శక్తిని కొలిచేందుకు ఉపయోగించే పెద్ద ప్రమాణం
ఎ) వాట్ - గంట బి) కిలోవాట్ - గంట
సి) వాట్ - సెకను డి) జౌల్ / సెకను

46. విద్యుత్ ప్రవాహం వల్ల ఉత్పత్తి అయ్యే ఉష్ణరాశిని కొలిచే సూత్రం?
ఎ) $Q = mst$ బి) $Q = ms/t$
సి) $Q = m/st$ డి) $Q = ms$

47. విద్యుత్ రసాయన తుల్యాంకానికి ప్రమాణాలు?
ఎ) గ్రామ్/ కూలూమ్ బి) గ్రామ్ కూలూమ్
సి) కూలూమ్/ గ్రాం డి) గ్రామ్ / ఆంపియర్

48. విద్యుద్విశ్లేషణం వల్ల కాపర్ సల్ఫేట్ ద్రావణం గాఢత-----
ఎ) పెరుగుతుంది బి) మారదు సి) తగ్గుతుంది
డి) పెరిగి తగ్గుతుంది

49. విద్యుత్ప్రవాహం వల్ల ఏదైనా బిందువు వద్ద ఏర్పడిన అయస్కాంత క్షేత్ర (B) దిశ ఆ బిందువు వద్ద గీసిన ------- దిశలో ఉంటుంది.
ఎ) అభిలంబ రేఖ బి) సరళరేఖ
సి) స్పర్శ రేఖ డి) ఏదీకాదు

50. ప్రాంతీయ ట్రాన్స్‌ఫార్మర్లు------
ఎ) స్టెప్ అప్ ట్రాన్స్‌ఫార్మర్
బి) స్టెప్ డౌన్ ట్రాన్స్‌ఫార్మర్
సి) స్టెప్ అప్, స్టెప్ డౌన్ ట్రాన్స్‌ఫార్మర్
డి) ఏదీ కాదు

సమాధానాలు

1) బి	9) సి	17) ఎ	25) సి	34) బి	43) డి
2) సి	10) డి	18) బి	26) బి	35) సి	44) సి
3) బి	11) బి	19) సి	27) సి	36) బి	45) బి
4) ఎ	12) డి	20) బి	28) డి	37) సి	46) ఎ
5) డి	13) సి	21) బి	29) సి	38) ఎ	47) ఎ
6) బి	14) బి	22) బి	30) బి	39) సి	48) బి
7) బి	15) ఎ	23) ఎ	31) బి	40) బి	49) సి
8) ఎ	16) బి	24) ఎ	32) సి	41) డి	50) బి
			33) డి	42) సి	

ఉద్యోగాలు

డిఎంఇ

ఆంధ్రప్రదేశ్‌లోని డైరెక్టరేట్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (డిఎంఇ) - **అసిస్టెంట్ ప్రొఫెసర్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 198
విభాగాలు: అనాటమీ/ ఫిజియాలజీ/ ఫార్మకాలజీ/ మైక్రోబయాలజీ/ ఎమర్జెన్సీ మెడిసిన్/ ట్రాన్స్‌ఫ్యూజన్ మెడిసిన్
అర్హత: (ఎమ్మెస్/ ఎండి)(అనాటమి)/ఎంబిబిఎస్ + ఎమ్మెస్సీ (మెడికల్ అనాటమీ) + పిహెచ్‌డి(మెడికల్ అనాటమీ)/ (ఎమ్మెస్సీ + డిఎస్సీ)(మెడికల్ అనాటమీ)/ ఎండి(ఫిజియాలజీ)/ ఎంబిబిఎస్ + ఎమ్మెస్సీ (ఫిజియాలజీ)/ (ఎమ్మెస్సీ+ పిహెచ్‌డి)(మెడికల్ ఫిజియాలజీ)/ ఎండి(బయోటెక్నాలజీ/ మైక్రో బయాలజీ/ ఎంబిబిఎస్ + ఎమ్మెస్సీ(బ్యాక్టీరియాలజీ/ మెడికల్ బ్యాక్టీరియాలజీ) + పిహెచ్‌డి(మెడికల్ బ్యాక్టీరియాలజీ) ఉత్తీర్ణులై ఉండాలి
వయసు: జూలై 1 నాటికి 40 ఏళ్ల మించరాదు
ఎంపిక: అకడమిక్ మెరిట్ లిస్ట్ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.1000
ఆసక్తిగల అభ్యర్థులు వెబ్‌సైట్ నుంచి దరఖాస్తు ఫారాన్ని డౌన్‌లోడ్ చేసుకొని నింపి రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా కానీ పర్సనల్‌గా గానీ కింది చిరునామాకు పంపుకోవాలి.
ఆఫ్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 4
చిరునామా: Director of Medical Education, AP, Vijayawada
వెబ్‌సైట్: www.dme.ap.nic.in

అడ్మిషన్స్

టాటా మెమోరియల్ హాస్పిటల్

టాటా మెమోరియల్ హాస్పిటల్ - కేన్సర్ పేషెంట్లకు క్లినికల్ కేర్ & సైకో సోషల్ కేర్ అందించేందుకు ఉద్దేశించిన **'పేషెంట్ నేవిగేటర్ సర్టిఫికెట్ కోర్స్'**కు దరఖాస్తులు కోరుతోంది.
కోర్సు కాల వ్యవధి: ఆరునెలలు
కోర్సు ఫీజు: రూ.18,000
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 25
వెబ్‌సైట్: https://tmc.gov.in

యూనివర్సిటీ ఆఫ్ లక్నో

యూనివర్సిటీ ఆఫ్ లక్నో - **ఎంబిఏ** కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది
కోర్సు విభాగాలు: ఫైనాన్స్ & కంట్రోల్/ హెచ్‌ఆర్& ఐఆర్/ ఇంటర్నేషనల్ బిజినెస్/ మార్కెటింగ్
అర్హత: 50 శాతం మార్కులతో డిగ్రీ ఉత్తీర్ణ.
ఎంపిక: క్యాట్ 2017 స్కోరు ద్వారా
ఆసక్తిగల అభ్యర్థులు ముందుగా క్యాట్ 2017కు దరఖాస్తు చేసుకొని ఆ తరవాత లక్నో యూనివర్సిటీకి దరఖాస్తు చేసుకోవాలి.
క్యాట్ రిజిస్ట్రేషన్: సెప్టెంబరు 20 వరకు
క్యాట్ 2017 ఎగ్జామ్: నవంబరు 26
యూనివర్సిటీకి దరఖాస్తు చేసుకోవడానికి ఆఖరు తేదీ: 2018 జనవరి 31
వెబ్‌సైట్: www.lkouniv.ac.in

ఐఐటిబి - మోనాష్

ముంబైలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటిబి), ఆస్ట్రేలియా మెల్‌బోర్న్‌లోని మోనాష్ యూనివర్సిటీ ఉమ్మడిగా నిర్వహిస్తున్న 'ఐఐటిబి - మోనాష్ రీసెర్చ్ అకాడమీ - **పిహెచ్‌డి ప్రోగ్రామ్**‌నకు దరఖాస్తులు కోరుతోంది.
విభాగాలు: సైన్స్/ టెక్నాలజీ/ కంప్యూటర్ సైన్స్/ ఐటి/ ఇంజనీరింగ్/ హ్యూమానిటీస్/ సోషల్ సైన్సెస్/ డిజైన్ / మేథమెటిక్స్
అర్హత: ఫస్టు క్లాస్ మార్కులతో పీజీ/ బిఎస్సీ/ బిఇ/ బిటెక్ పూర్తిచేసి ఉండాలి. గేట్/ జిఆర్‌ఇ/ సిఎస్‌ఐఆర్- నెట్ / జామ్ ఎగ్జామ్స్‌లో అర్హత పొందినవారికి ప్రాధాన్యం ఉంటుంది.
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 11
వెబ్‌సైట్: www.iitbmonash.org

బల్బులోని ఫిలమెంటును దేనితో తయారు చేస్తారు?

విద్యుత్

1. విద్యుత్ ప్రవాహం ------
ఎ) సదిశ రాశి బి) అదిశ రాశి
సి) ఎ, బి డి) ఎ, బి లు కావు

2. ఓం, వెబ్ ఓంల మధ్య సంబంధం?
ఎ) $1\ \Omega = 10^{10}$ ab Ω బి) $1\ \Omega = 10^{8}$ ab Ω
సి) $1\ \Omega = 10^{9}$ ab Ω డి) $1\ \Omega = 10^{7}$ ab Ω

3. మూడు నిరోధాలను శ్రేణిలో కలిపితే ఫలిత నిరోధం R_1, సమాంతరంగా కలిపితే ఫలిత నిరోధం R_2 అయితే R_1 / R_2 విలువ?
ఎ) 3 బి) 9 సి) 1/9 డి) 1/3

4. ఒక ఆదర్శ అమ్మీటర్ నిరోధం?
ఎ) సున్నా బి) అనంతం సి) 1000 Ω డి) 10 Ω

5. ఓం నియమం అనువర్తించకూడనిది?
ఎ) ఏసి వలయం
బి) అధిక ఉష్ణోగ్రత ఉన్న వాహకాలు
సి) వాహకాలు డి) అర్ధ వాహకాలు

6. ఒక నిరోధం పొడవును రెట్టింపు చేస్తే నిరోధం?
ఎ) సగమవుతుంది బి) రెట్టింపవుతుంది
సి) నాలుగోవంతవుతుంది డి) మారదు

7. ప్రామాణిక నిరోధాలు తయారుచేయడానికి వాడే పదార్థం?
ఎ) రాగి బి) కాన్‌స్టంటన్ సి) వెండి డి) టంగ్‌స్టన్

8. 1 KWH విలువ =
ఎ) 36 x 10^{5} J బి) 36 x 10^{5} ev
సి) 36 x 10^{6} J డి) 36 x 10^{3} J

9. వివిధ సంయోగాలతో రెండు ఫలిత నిరోధాలు 18 Ω, 4 Ω. అయితే ఆ నిరోధాలు Ω లలో
ఎ) 9, 9 బి) 11, 7 సి) 6, 12 డి) 10, 8

10. ఒక వాహకం ద్వారా 0.5 ఆంపియర్ విద్యుత్ ప్రవహిస్తుంది. అయితే ఒక నిముషంలో దాని ద్వారా ప్రవహించిన ఆవేశం?
ఎ) 3C బి) 0.3C సి) 33C డి) 30C

11. విద్యుత్ ప్రవాహం వల్ల అయస్కాంత ఫలితం కలుగుతుందని కనుగొన్నది?
ఎ) మాక్స్‌వెల్ బి) ఆయిర్‌స్టెడ్ సి) ఫెర్మి డి) ఫ్లెమింగ్

12. ప్రేరిత విద్యుచ్ఛాలక బలం దిశను తెలుసుకోవడానికి ఉపయోగించే నియమం?
ఎ) ఆంపియర్ ఎడమచేతి నిబంధన
బి) మాక్స్‌వెల్ నిబంధన
సి) ఫ్లెమింగ్ ఎడమచేతి నిబంధన
డి) ఫ్లెమింగ్ కుడి చేతి నిబంధన

13. స్వయం ప్రేరణ గుణకానికి, అన్యోన్య ప్రేరణ గుణకానికి ఎస్ఐ ప్రమాణాలు వరసగా?
ఎ) హెన్రీ, ఫారడ్ బి) ఫారడ్, ఫారడ్
సి) హెన్రీ, హెన్రీ డి) ఫారడ్ హెన్రీ

14. ఒక తీగచుట్ట నుంచి నిలువుగా వదలిన దండయస్కాంతం తీగచుట్టలో నుంచి కిందికి పడుతోంది. దాని త్వరణం?
ఎ) g కంటే ఎక్కువ బి) g కంటే తక్కువ
సి) g కి సమానం డి) పైవేవీ కావు

15. పాస్పర్ - బ్రాంజ్ ధర్మం?
ఎ) యంగ్ గుణకం ఎక్కువ, ధృఢతా గుణకం తక్కువ
బి) యంగ్ గుణకం తక్కువ, ధృఢతా గుణకం ఎక్కువ
సి) యంగ్ గుణకం ఎక్కువ, ధృఢతా గుణకం ఎక్కువ
డి) యంగ్ గుణకం తక్కువ, ధృఢతా గుణకం తక్కువ

16. ఫ్యూజ్ వైర్ ముఖ్య ధర్మాలు
ఎ) తక్కువ నిరోధం, తక్కువ ద్రవీభవన స్థానం
బి) ఎక్కువ నిరోధం, తక్కువ ద్రవీభవన స్థానం
సి) తక్కువ నిరోధం, తక్కువ ద్రవీభవన స్థానం
డి) ఎక్కువ నిరోధం, ఎక్కువ ద్రవీభవన స్థానం

17. 'గాస్' కు సమానమైన విలువ?
ఎ) 10^{4} T బి) 10^{3} T సి) 10^{2} T డి) 10T

18. రెండు ఎలక్ట్రానిక్ పుంజాలు సమాంతరంగా ఒకే దిశలో ఉన్నాయి. అవి
ఎ) వికర్షించుకొంటాయి బి) ఆకర్షించుకొంటాయి
సి) వాటి వేగాలు తగ్గుతాయి
డి) ఎటువంటి అన్యోన్య ప్రభావం ఉండదు

19. అయస్కాంత అభివాహంలో మార్పు ఆగిపోయినప్పుడు ప్రేరిత విద్యుచ్ఛాలక బలం?
ఎ) తగ్గుతుంది బి) స్థిరం
సి) శూన్యం డి) పెరుగుతుంది

20. సమాంతరంగా షంట్ నిరోధాన్ని కలిపిన గాల్వనోమీటర్‌ను వలయంలో శ్రేణిలో కలిపితే ఆ అమరిక పేరు?
ఎ) వోల్టుమీటరు బి) అమ్మీటరు
సి) మల్టీమీటరు డి) ఓం మీటరు

21. B, H, I ల సంబంధం?
ఎ) $B = u_0 H$
బి) $B = u_0 (H + I)$
సి) $B = u_0 I + H$ డి) $B = uH$

22. కండెన్సర్ పలకల మధ్య నిరోధకాన్ని ఉంచితే స్థితి శక్తి?
ఎ) పెరుగుతుంది బి) తగ్గుతుంది
సి) మారదు డి) మారుతుంది.


23. ఒక కండెన్సర్‌లో నిలువ ఉండే శక్తి?
ఎ) QV బి) QC / 2 సి) QV/2 డి) 1/2 CV/2

24. సబ్బు బుడగను ఆవేశ పరిస్తే?
ఎ) వ్యాకోచిస్తుంది బి) సంకోచిస్తుంది
సి) పేలిపోతుంది
డి) ఎటువంటి మార్పునకు లోను కాదు



శీలం దేవేందర్‌రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

పోటీ పరీక్షల ప్రత్యేకం - ఫిజిక్స్



25. ఎలక్ట్రాన్ శక్తిని పెంచాలి అంటే వాటిని -------
ఎ) బాగా ఎత్తునుంచి కిందికి పడవేయాలి
బి) సీసం దిమ్మె ద్వారా పంపాలి
సి) విద్యుత్ పొటెన్షియల్ ద్వారా ప్రయాణం చేయించాలి
డి) అధికంగా వేడిచేయాలి.

26. ఒక వస్తువు ఆవేశానికి, పొటెన్షియల్‌కు గల నిష్పత్తి?
ఎ) వాహకత్వం బి) కెపాసిటెన్స్
సి) ప్రేరకత్వం డి) నిరోధం

27. ఒక సర్పిలాకారపు స్ప్రింగ్ ద్వారా ఏకముఖ విద్యుత్ ప్రవాహాన్ని పంపారు. ఆ స్ప్రింగ్ -----
ఎ) సాగుతుంది బి) గుండ్రంగా తిరుగుతుంది
సి) సంకోచిస్తుంది డి) ఏదీకాదు

28. 100 w, 200V బల్బు నిరోధం ------
ఎ) 200 Ω బి) 100Ω సి) 150Ω డి) 400Ω

29. మానవుని నిరోధం సుమారు -------
ఎ) 10^{2} Ω బి) 10^{4} Ω సి) 10^{5} Ω డి) 10^{6} Ω

30. ఒక అర్ధ వాహకం ఉష్ణోగ్రతను పెంచినపుడు దాని నిరోధం
ఎ) పెరుగుతుంది బి) తగ్గుతుంది
సి) మారదు డి) పైవేవీ కావు

31. 3Ω నిరోధం గల తీగను మూడు సమాన భాగాలుగా కత్తిరించారు. ఆ తరవాత ఈ మూడు భాగాలను వాటి చివరలు కలిసేటట్లు ముడిపెట్టారు. ఈ అనుసంధాన నిరోధం?
ఎ) 3 Ω బి) 1/3 Ω సి) 2/3 Ω డి) 1Ω

32. శక్మాంతరాన్ని -------తో కొలుస్తారు?
ఎ) అమ్మీటర్ బి) గాల్వనా మీటర్
సి) ఓల్టు మీటర్ డి) కెపాసిటర్

33. మేఘాలలోకి గాలి పటాలను ఎగురవేసి అవి విద్యుదావేశంతో ఉంటాయని నిరూపించిన శాస్త్రవేత్త--------
ఎ) ఆంపియర్ బి) ఆయిర్‌స్టెడ్
సి) ఫ్లెమింగ్ డి) ఫ్రాంక్లిన్

34. రేడియో, టార్చిలైట్, టేపు రికార్డర్లలో ఉపయోగించే ప్రాథమిక ఘటం?
ఎ) వోల్టా ఘటం బి) అనార్ద్ర ఘటం
సి) లెక్లాంచి ఘటం డి) బైక్రోమేట్ ఘటం

35. టెలిగ్రాఫ్‌లో ఉపయోగించే కోడ్?
ఎ) పిన్ బి) BCD సి) మోర్స్ డి) టెలి

36. ఎలక్ట్రిక్ బల్బుల్లో నింపే వాయువు?
ఎ) హైడ్రోజన్ బి) ఆర్గాన్
సి) ఆక్సిజన్ డి) నైట్రోజన్

37. కరెంట్ ప్రయాణించడానికి అది ఏ మార్గాన్ని ఎంచుకొంటుంది?
ఎ) గరిష్ఠ నిరోధం బి) మధ్యస్థ
సి) కనిష్ఠ నిరోధం డి) పైవేవీ కాదు

38. షార్ట్ సర్క్యూట్ అయినప్పుడు వలయంలో కరెంట్?
ఎ) పెరుగుతుంది బి) స్థిరంగా ఉంటుంది
సి) తగ్గుతుంది డి) చెప్పలేం

39. విశిష్ట నిరోధానికి ప్రమాణం?
ఎ) ఓం/ మీటర్ బి) మో/ మీటర్
సి) ఓం మీటర్ డి) మీటర్ / మో

40. బల్బులోని ఫిలమెంటును దేనితో తయారు చేస్తారు?
ఎ) నిక్రోం బి) టంగ్‌స్టన్
సి) మాంగనీస్ డి) క్రోమియం

41. విద్యుత్ప్రవాహం వల్ల ఉష్ణ ఫలిత అనువర్తనం?
ఎ) విద్యుత్ - ఇస్త్రీ పెట్టె బి) ఇమ్మర్షన్ హీటర్
సి) ఎలక్ట్రిక్ స్టౌ డి) పైవన్నీ

42. విద్యుత్ పని w, కరెంట్ i, నిరోధం R, కాలం t ల మధ్య సంబంధం?
ఎ) $w = iRt$ బి) $w = i^{2} R/t$
సి) $w = i^{2}Rt$ డి) $w = i^{2}t/R$

43. ఒక విద్యుత్ సాధనం వాటేజ్(P)ను తెలిపే సమీకరణం?
ఎ) $p = vi$ బి) $p = v^{2}/R$
సి) $p = i^{2}R$ డి) పైవన్నీ

44. ఇళ్లలోకి సరఫరా చేసే విద్యుత్ పొటెన్షియల్ భేదం?
ఎ) 220v బి) 130v సి) 240v డి) 180v

45. నిత్య జీవితంలో విద్యుత్ శక్తిని కొలిచేందుకు ఉపయోగించే పెద్ద ప్రమాణం
ఎ) వాట్ - గంట బి) కిలోవాట్ - గంట
సి) వాట్ - సెకను డి) జౌల్ / సెకను

46. విద్యుత్ ప్రవాహం వల్ల ఉత్పత్తి అయ్యే ఉష్ణరాశిని కొలిచే సూత్రం?
ఎ) $Q = mst$ బి) $Q = ms/t$
సి) $Q = m/st$ డి) $Q = ms$

47. విద్యుత్ రసాయన తుల్యాంకానికి ప్రమాణాలు?
ఎ) గ్రామ్/ కూలూమ్ బి) గ్రామ్ కూలూమ్
సి) కూలూమ్/ గ్రాం డి) గ్రామ్ / ఆంపియర్

48. విద్యుద్విశ్లేషణం వల్ల కాపర్ సల్ఫేట్ ద్రావణం గాఢత-----
ఎ) పెరుగుతుంది బి) మారదు సి) తగ్గుతుంది
డి) పెరిగి తగ్గుతుంది

49. విద్యుత్ప్రవాహం వల్ల ఏదైనా బిందువు వద్ద ఏర్పడిన అయస్కాంత క్షేత్ర (B) దిశ ఆ బిందువు వద్ద గీసిన ------- దిశలో ఉంటుంది.
ఎ) అభిలంబ రేఖ బి) సరళరేఖ
సి) స్పర్శ రేఖ డి) ఏదీకాదు

50. ప్రాంతీయ ట్రాన్స్‌ఫార్మర్లు------
ఎ) స్టెప్ అప్ ట్రాన్స్‌ఫార్మర్
బి) స్టెప్ డౌన్ ట్రాన్స్‌ఫార్మర్
సి) స్టెప్ అప్, స్టెప్ డౌన్ ట్రాన్స్‌ఫార్మర్
డి) ఏదీ కాదు

సమాధానాలు

1) బి	9) సి	17) ఎ	25) సి	34) బి	43) డి
2) సి	10) డి	18) బి	26) బి	35) సి	44) సి
3) బి	11) బి	19) సి	27) సి	36) బి	45) బి
4) ఎ	12) డి	20) బి	28) డి	37) సి	46) ఎ
5) డి	13) సి	21) బి	29) సి	38) ఎ	47) ఎ
6) బి	14) సి	22) బి	30) బి	39) సి	48) బి
7) బి	15) ఎ	23) ఎ	31) బి	40) బి	49) సి
8) ఎ	16) బి	24) ఎ	32) సి	41) డి	50) బి
			33) డి	42) సి	

ఉద్యోగాలు

డీఎంఇ

ఆంధ్రప్రదేశ్‌లోని డైరెక్టరేట్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (డీఎంఇ) - **అసిస్టెంట్ ప్రొఫెసర్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 198
విభాగాలు: అనాటమీ/ ఫిజియాలజీ/ ఫార్మకాలజీ/ మైక్రోబయాలజీ/ ఎమర్జెన్సీ మెడిసిన్/ ట్రాన్స్‌ఫ్యూజన్ మెడిసిన్
అర్హత: (ఎమ్మెస్/ ఎండి)(అనాటమి)/ఎంబిబిఎస్ + ఎమ్మెస్సీ (మెడికల్ అనాటమీ) + పిహెచ్‌డి(మెడికల్ అనాటమీ)/ (ఎమ్మెస్సీ + డిఎస్సీ)(మెడికల్ అనాటమీ)/ ఎండి(ఫిజియాలజీ)/ ఎంబిబిఎస్ + ఎమ్మెస్సీ (ఫిజియాలజీ)/ (ఎమ్మెస్సీ+ పిహెచ్‌డి)(మెడికల్ ఫిజియాలజీ)/ ఎండి(బయోటెక్నాలజీ/ మైక్రో బయాలజీ/ ఎంబిబిఎస్ + ఎమ్మెస్సీ(బ్యాక్టీరియాలజీ/ మెడికల్ బ్యాక్టీరియాలజీ) + పిహెచ్‌డి(మెడికల్ బ్యాక్టీరియాలజీ) ఉత్తీర్ణులై ఉండాలి
వయసు: జూలై 1 నాటికి 40 ఏళ్ల మించరాదు
ఎంపిక: అకడమిక్ మెరిట్ లిస్ట్ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.1000
ఆసక్తిగల అభ్యర్థులు వెబ్‌సైట్ నుంచి దరఖాస్తు ఫారాన్ని డౌన్‌లోడ్ చేసుకొని నింపి రిజిస్టర్ పోస్ట్ ద్వారా కానీ పర్సనల్‌గా గానీ కింది చిరునామాకు పంపుకోవాలి.
ఆఫ్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 4
చిరునామా: Director of Medical Education, AP, Vijayawada
వెబ్‌సైట్: www.dme.ap.nic.in

అడ్మిషన్స్

టాటా మెమోరియల్ హాస్పిటల్

టాటా మెమోరియల్ హాస్పిటల్ - కేన్సర్ పేషెంట్లకు క్లినికల్ కేర్ & సైకో సోషల్ కేర్ అందించేందుకు ఉద్దేశించిన **'పేషెంట్ నేవిగేటర్ సర్టిఫికెట్ కోర్స్'**కు దరఖాస్తులు కోరుతోంది.
కోర్సు కాల వ్యవధి: ఆరునెలలు
కోర్సు ఫీజు: రూ.18,000
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 25
వెబ్‌సైట్: https://tmc.gov.in

యూనివర్సిటీ ఆఫ్ లక్నో

యూనివర్సిటీ ఆఫ్ లక్నో - ఎంబిఏ కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది
కోర్సు విభాగాలు: ఫైనాన్స్ & కంట్రోల్/ హెచ్‌ఆర్& ఐఆర్/ ఇంటర్నేషనల్ బిజినెస్/ మార్కెటింగ్
అర్హత: 50 శాతం మార్కులతో డిగ్రీ ఉత్తీర్ణ.
ఎంపిక: క్యాట్ 2017 స్కోరు ద్వారా
ఆసక్తిగల అభ్యర్థులు ముందుగా క్యాట్ 2017కు దరఖాస్తు చేసుకొని ఆ తరవాత లక్నో యూనివర్సిటీకి దరఖాస్తు చేసుకోవాలి.
క్యాట్ రిజిస్ట్రేషన్: సెప్టెంబరు 20 వరకు
క్యాట్ 2017 ఎగ్జామ్: నవంబరు 26
యూనివర్సిటీకి దరఖాస్తు చేసుకోవడానికి ఆఖరు తేదీ: 2018 జనవరి 31
వెబ్‌సైట్: www.lkouniv.ac.in

ఐఐటిబి - మోనాష్

ముంబైలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటిబి), ఆస్ట్రేలియా మెల్‌బోర్న్‌లోని మోనాష్ యూనివర్సిటీ ఉమ్మడిగా నిర్వహిస్తున్న 'ఐఐటిబి - మోనాష్ రీసెర్చ్ అకాడమీ - **పిహెచ్‌డి ప్రోగ్రామ్‌**నకు దరఖాస్తులు కోరుతోంది.
విభాగాలు: సైన్స్/ టెక్నాలజీ/ కంప్యూటర్ సైన్స్/ ఐటీ/ ఇంజనీరింగ్/ హ్యూమానిటీస్/ సోషల్ సైన్సెస్/ డిజైన్ / మేథమెటిక్స్
అర్హత: ఫస్టు క్లాస్ మార్కులతో పీజీ/ బిఎస్సీ/ బిఇ/ బిటెక్ పూర్తిచేసి ఉండాలి. గేట్/ జీఆర్ఇ/ సిఎస్ఐఆర్ - నెట్ / జామ్ ఎగ్జామ్‌లో అర్హత పొందినవారికి ప్రాధాన్యం ఉంటుంది.
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 11
వెబ్‌సైట్: www.iitbmonash.org

టంగ్ ట్విస్టర్స్

1. Farrell's features fablous food 'n' fantastic fountain fantasies for frolicking, fun-filled festive families.
2. Thomas Tattamus took two T's to tie two tots to two tall trees.
3. The Final Fixing of the Foolish Fugitive

సూక్తి

మానవుడు ఎంత గొప్పవాడు అయితే.. అంత కఠినమైన పరీక్షలు దాటవలసి ఉంటుంది.

నవ్వుల్ నవ్వుల్

సాంబా : వాస్తు తెలిసిన డాక్టరు దగ్గరకు వెళ్లడం తప్పైపోయింది.

లింగం : ఏమన్నాడేంటి?

సాంబా : వాస్తు బాగాలేదు. గుండె వేరే ప్రదేశానికి మార్చమంటున్నాడు.

ముళ్లతో ఉండే గులాబీలు ఎవరికి ఏ హానీ చేయవు.. బురదలో పుట్టే కమలం సుగంధ పరిమళాల్నే వెదజల్లుతుంది. కానీ విషపూరితమైన పువ్వులను, చెట్లను చూశారా? ఆ చెట్లను ముట్టుకున్నా, వాటి గాలి పీల్చినా ప్రాణాలు పోవాల్సిందే. అలాంటి విష పూరిత చెట్లతో ఇంగ్లాండ్‌లో 'పాయిజన్' అనే ఓ పూదోట ఉంది. ఆ విశేషాలు..



పాయిజన్ ప్లాంట్స్

పాయిజన్ గార్డెన్‌లోని రకరకాల రంగు రంగుల పూలు ఇంగ్లాండ్ వాసుల్ని రారమ్మని స్వాగతం పలుకుతాయి. కానీ ఆ పూదోట గేటుపై 'ఈ చెట్లు మిమ్మల్ని చంపేస్తాయి' అని రాసుంటుంది. అంతేకాదు గేటు దాటి లోపలికి అడుగు పెట్టగానే 'ఈ పూలను తుంచకూడదు, ముట్టుకోకూడదు, ఇక్కడి గాలి కూడా పీల్చకూడదు. పిల్లలు ఈ చెట్లకు వీలైనంత దూరంగా ఉండాలి' అంటూ పుర్రె గుర్తుతో ఉన్న ఓ బోర్డు ' డేంజర్ ' అంటూ మిమ్మల్ని హెచ్చరిస్తుంది. ఈ పాయిజన్ గార్డెన్‌లో అనేక ఆకర్షణలున్నాయి. ట్రీ హౌస్,



అందమైన ఫౌంటెయిన్లు, గులాబీ, టోపీరియ పూల వనాలు అందరిని ఆకట్టుకుంటాయి. పూదోట మధ్యలో ఉండే వాటర్ కాస్కేడ్ మరో ప్రధాన ఆకర్షణ. ప్రతి సంవత్సరం వేలాది మంది సందర్శకులు ఈ పూదోటను చూడటానికి వస్తుంటారు.

మొక్కలయందు విషపు మొక్కలు వేరు..

దాదాపు 100 విషపూరిత మొక్కలు ఈ పూదోటలో ఉన్నాయి. ఈ మొక్కలున్న చోట ప్రమాద హెచ్చరిక బోర్డుతో పాటు వాటి చుట్టూ కంచె ఉంటుంది. వీటి గురించి వివరాలు తెలపడానికి గైడ్లు ఉంటారు. ఈ విషపూరిత మొక్కలపై పరిశోధనలు కూడా చేస్తుంటారు. వీటిని మెడిసిన్ తయారీలో ఉపయోగిస్తారు. ఈ విషపూరిత మొక్కల గురించి తెలియజేసే పుస్తకాలు ఈ పూదోటలోని బుక్ షాప్‌లో లభిస్తాయి.

ప్రకృతిలో నడక

పూదోటలో వుడ్‌ల్యాండ్ వాక్ బాగుంటుంది. అందమైన ప్రకృతి సాక్షిగా వేవేల వర్ణాల పువ్వుల మధ్యలో వెళ్లడం ఓ మధురానూభూతి. ఈ దారిలోనే ట్రీ హౌస్ ఉంటుంది. ఇది సందర్శకులను ప్రధానంగా ఆకర్షిస్తుంది. చెట్లపై ఉండే ఈ ట్రీహౌస్‌లో ఓ రెస్టారెంట్ ఉంటుంది. చవులూరించే స్థానిక ఆహార పదార్థాలెన్నో ఉంటాయి.





పువ్వుల్లో దాగున్న...

అక్విల్జియా : ఈ మొక్క వేర్లు, విత్తనాలు చాలా విషపూరితమైనవి.

అట్రోపా బెల్లడోన : ఈ మొక్క మరింత విషపూరితమైనది. ఇది చాలా ప్రమాదకరమైన మొక్క. దీని వాసన పీల్చడం వల్ల శ్వాసలో ఇబ్బందులు వస్తాయి. అంతేకాదు హృదయం వేగంగా కొట్టుకుంటుంది.

బ్రగ్స్‌మాన్సియా, డిజిటాలిస్, రిసినస్ కొమ్యునిస్, నక్స్ వొమిక, హెమ్‌లాక్ వంటి మొక్కలు కూడా ప్రమాదకరమైనవే.


పదాలు కనుక్కోండి

w f a k o i x h p k
a i b r e l l i m f
r z s p i n n i n g
t r i c k d l o g q
s k s d f p o t k h

gold
straw
miller
trick
spinning



బొమ్మ గీయండి



జంతర్‌మంతర్


1. సఆక్తి ▶ ....
2. డిరాబ ▶ ....
3. వియంష ▶ ....
4. క్కువఎ ▶ ....

జంబ్లింగ్ వర్డ్స్


1. HNTU ▶ ....
2. MBOB ▶ ....
3. WODO ▶ ....
4. DETI ▶ ....



దారి కనుక్కోండి



ఔనా!



వాహనాలకు సరైన పార్కింగ్ దొరకాలని అమెరికాలో 7 శాతం మంది ప్రార్థన చేస్తారు.

చెప్పగలరా?

విరిలో ఉన్నా
కానీ పురిలో లేను
లుప్తంలో ఉన్నా
కానీ గుప్తంలో లేను
వరిలో ఉన్నా
కానీ గిరిలో లేను
అయితే ఇంతకీ
నేనెవర్నో చెప్పగలరా?

జవాబులు

చెప్పగలరా? : విలువ

జంతర్‌మంతర్

1. ఆసక్తి 2. రాబడి
3. విషయం 4. ఎక్కువ

జంబ్లింగ్ వర్డ్స్ :

1.HUNT 2.BOMB
3.WOOD 4.TIDE

మీకు తెలుసా?



తేనె తిన్న తర్వాత కేవలం 20 నిమిషాల్లోనే రక్తంలో కలిసిపోతుంది.

ప్రేమికుడే సైనికుడయితే
జయ జానకి నాయకుడవుతాడు

విజయవంతమైన 2వ వారం



సంధ్య 35 ఎంఎం -ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00

Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

మల్లిఖార్జున 70 - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30

SVC మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 6.00,9.00

SVC సంగీత - ఆర్.సి.పురం 11.30,2.30,6.30,9.30

PRASADS 11.00,2.00,7.45,10.45

PVR Inorbit Mall మాదాపూర్ - 1.40,10.40

PVR RK Complex బంజారాహిల్స్ - 10.50,4.10

PVR Central Mall పంజాగుట్ట ఎ/సి - 1.45,10.30

PVR Froum Mall 11.05,4.20,7.30,10.45

INOX GVK One Mall ఎ/సి - 1.35,4.25,10.15

INOX M.P. Mall కాచిగూడ ఎ/సి - 4.30,10.30

Big Cinemas Ameerpet అమీర్‌పేట్ - 4.20,10.20

Big Cinemas Shameerpet శామీర్‌పేట్ - 10.20PM

Cinépolis Kukatpally ఎ/సి - కూకట్‌పల్లి 2.15,7.40

Cinépolis CCPL - Malkajgiri ఎ/సి - మల్కాజ్‌గిరి 1.35,7.40

Cinépolis Attapur అత్తాపూర్ 10.20,4.20,7.15

SVC ఈశ్వర్ - అత్తాపూర్ 11.00,2.00,6.00,9.00

కోణార్క్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00

Asian Multiplex Kukatpally ఎ/సి - 10.50,4.30,10.20

Asian Cinemas Attapur 10.50,4.30,7.30

Asian Radhika Movieplex Kapra కాప్రా - 10.50,4.25,10.20

Asian Cine Square Uppal 10.40,1.40,7.40,10.30

Cine Planet 10.35,4.25,7.10

Miraj Cinemas ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 10.30,7.40

ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 11.00,6.00

BVK Multiplex L.B.Nagar 11.00,2.00,10.20

Asian Cinemas హన్మకొండ - 10.40,4.30,10.25

Geetha Asian నిజామాబాద్ - 1.40,4.30,7.40

SVC ఎ/సి - కరీంనగర్ 4.30,10.25

- వరంగల్ 12.10,3.15,6.25,9.40

శ్రీరాములు - మూసాపేట 11.30,2.30,6.30,9.30

సినీటౌన్ ఎ/సి మియాపూర్ 11.15,6.15 PM

శివ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.15,6.15 PM

షా ఎ/సి - హెచ్ఎంటి చింతల్ 2.15,9.15 PM

రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15

మంజు - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00

SVR శివశక్తి - కాప్రా 11.00,2.00,6.00,9.00

భుజంగ ఎ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00

ఇంద్ర ఎ/సి - కర్మన్‌ఘాట్12.00,3.00,7.00,10.00

శ్రీకృష్ణ ఎ/సి - ఉప్పల్11.00,2.00,6.00,9.00

విష్ణు ఎ/సి - వనస్థలిపురం11.15,2.15,6.15,9.15

గెలాక్సీ ఎ/సి - టోలిచౌకి11.00,2.00,6.00,9.00

SVసినీస్క్వేర్ - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00

స్వప్న 70 - కాటేదాన్11.15,6.00,9.00

వెంకటేశ్వర - మేడ్చల్11.00,2.00,6.00,9.00

సత్యం ఎ/సి - అమీర్‌పేట్ 11.45,2.45,6.45,9.45

శివరంజిని డీలక్స్ - ఇస్నాపూర్ 11.00,2.00,6.00,9.00


కళ్యాణి - బోయిన్‌పల్లి 11.00,2.00,6.00,9.00

వైజయంతి - నాచారం 11.00,2.00,6.00,9.00

లక్ష్మి ఎ/సి - శంషాబాద్ 11.30,2.15,6.30,9.15

వెంకటసాయి - కీసర 11.00,2.00,6.00,9.00

విజయవంతమైన 2వ వారం



శాంతి 70 ఎంఎం ఎ/సి - నారాయణగూడ 11.15,2.15,6.00,9.00

అర్జున్ 70 ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30

రాజధాని కాంప్లెక్స్ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00

ప్రశాంత్ 70 ఎంఎ ఎ/సి - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00

ASIAN LAXMIKALA CINEPRIDE - మూసాపేట్ 11.15,2.30,6.15,9.30
ASIAN MULTIPLEX KUKATPALLY - కూకట్‌పల్లి 10.40,1.30,7.30,10.30
ASIAN అత్తాపూర్ 10.40,1.40,4.20,7.40,10.30
ASIAN RADHIKA కాప్రా 10.30,1.25,7.25,10.30
ASIAN SHIVA GANGA దిల్‌సుఖ్‌నగర్ 11.15,6.00,9.00
ASIAN - ఉప్పల్ 10.30,1.30,4.40,7.20,10.20
ASIAN SHAH SHAHENSHAH ఎ/సి - చింతల్ 11.15,6.15
PRASADS 10.45,2.30,5.00,7.30,10.30
PVR 10.20,1.30,4.40,7.50,11.00
PVR బంజారాహిల్స్ - 10.30,7.30,11.00
PVR ఎ/సి - 10.20,1.30,7.50,11.00
PVR 10.20,11.15,1.30,4.40,7.50,10.20,11.00
INOX 11.15,1.00,4.10,7.25,10.40
INOX 10.50,12.55,4.00,7.05,10.10
Cinemas AMEERPET 10.10,4.00,7.10,10.20
Cinemas SHAMEERPET ఎ/సి - 10.50,4.30,7.10,10.30
Cinépolis KUKATPALLY 11.10,1.50,4.30,7.15,10.25
Cinépolis CCPL - MALKAJGIRI 10.10,1.15,4.20,7.25,10.30
Cinépolis ATTAPUR 10.40,1.40,4.20,7.40,10.30
TIVOLI ఎ/సి - 1.20,7.00,10.15
Cine Planet కోంపల్లి 10.30,1.30,4.30,7.30,10.20
11.30,2.30,8.00,11.00
ఇసిఐఎల్ క్రాస్ రోడ్స్ 2.00,6.15,9.00
MULTIPLEX BVK 11.00,4.30,7.30,10.00
ASIAN - హన్మకొండ 10.40,1.40,4.40,7.30,10.25
GEETHA ASIAN - నిజామాబాద్ 10.30,1.30,4.20,7.20,10.30
- వరంగల్ 12.45,3.55,7.05,10.15
ప్రతిమ - కరీంనగర్ 11.00,7.35

మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.15,2.15 PM
రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15
సంపూర్ణ - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15
శ్రీదేవి - రామచంద్రాపురం 11.15,2.15,6.15,9.15
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట 11.00,2.00,6.00,9.00
నాగేంద్ర - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00
రాజ్యలక్ష్మి ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00
రంగ 70 ఎ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
శారద 70 ఎ/సి - కాప్రా 11.00,2.00,6.00,9.00
స్వప్న 70 ఎంఎం ఎ/సి - కాటేదాన్ 11.15,6.00,9.00
అలంకార్ - లంగర్‌హౌజ్ 11.00,2.00,6.00,9.00
సాయిరంగ - మియాపూర్ 11.00,2.00,6.00,9.00
సెన్సేషన్ ఇస్నోమ్నియ - ఖైరతాబాద్ 11.00,2.00,6.00,9.00
నర్తకి 70 ఎ/సి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
ఆరాధన ఎ/సి - తార్నాక 11.00,2.00,6.00,9.00
BR హైటెక్ - మాదాపూర్ 11.00,2.00,6.00,9.00
విజేత 70 ఎ/సి - బోరబండ 11.00,2.00,6.00,9.00
సూపర్ ఎ/సి - బాలాపూర్ 11.00,2.00,6.00,9.00
రుక్మిణి ఎ/సి - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00
సంతోష్ - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00
శ్రీప్రేమ ఎ/సి - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00

ఈనెల 24న బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 70 ఎంఎం ఎ/సి ఆర్.టి.సి క్రాస్ రోడ్స్

PRASADS మల్టీప్లెక్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్
PVR ఇన్ ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
PVR ఆర్.కె. కాంప్లెక్స్ - బంజారాహిల్స్
PVR సెంట్రల్ మాల్ - పంజాగుట్ట
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి
INOX జి.వి.కె. మాల్ - బంజారాహిల్స్
INOX ఎం.పి మాల్ - కాచిగూడ
బిగ్‌సినిమాస్ - అమీర్‌పేట్
లియోనియో - శామీర్‌పేట్
Cinépolis మంజీరా మాల్ - కూకట్‌పల్లి
Cinépolis CCPL ఎ/సి - మల్కాజ్‌గిరి
Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్
TIVOLI కాంప్లెక్స్ ఎ/సి - సికింద్రాబాద్
Cine Planet మల్టీప్లెక్స్ ఎ/సి - కొంపల్లి
మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్
ASIAN సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్
లక్ష్మీకళ ఎ/సి - మూసాపేట్
ASIAN జిపిఆర్ ఎ/సి - కూకట్‌పల్లి
ASIAN ఎంక్యూబ్ ఎ/సి - అత్తాపూర్
ASIAN RADHIKA రాధిక ఎ/సి - కాప్రా
ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
Cinetown సినీటౌన్ ఎ/సి - మియాపూర్
MULTIPLEX BVK విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
ASIAN షా షహెన్‌షా ఎ/సి చింతల్
ASIAN శ్రీదేవిమాల్ - హన్మకొండ
GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్
ప్రతిమ ఎ/సి - కరీంనగర్
ఎస్2 సినిమాస్ - వరంగల్

సప్న 70 ఎంఎం ఎ/సి - అబిడ్స్
గెలాక్సి 70 ఎంఎం ఎ/సి - టోలిచౌకి
శ్రీనివాస 70 ఎంఎం ఎ/సి - ఉప్పల్
నర్తకి 70 ఎంఎం ఎ/సి - అల్వాల్
శివశక్తి 70 ఎంఎం ఎ/సి - కాప్రా
ఆరాదన 70 ఎంఎం ఎ/సి - తార్నాక
కళ్యాణి 70 ఎంఎం ఎ/సి - బోయిన్‌పల్లి
శ్రీకృష్ణ 70 ఎంఎం ఎ/సి - అలియాబాద్

మరియు మీ అభిమాన థియేటర్లలో



భారత ఉప రాష్ట్రపతికి స్వాగతం పలుకుతున్న మంత్రి మహేందర్‌రెడ్డి

మహేందర్ గారు బాగున్నారా?

ఉప రాష్ట్రపతి పలకరింపు.. ఎయిర్‌పోర్టులో ఘనస్వాగతం

(ఆంధ్రజ్యోతి, రంగారెడ్డి అర్బన్)

మహేందర్‌గారు బాగున్నారా అంటూ.. భారత ఉప రాష్ట్రపతి ఎం.వెంకయ్య నాయుడు పలకరించారు. హైదరాబాద్ నగరానికి సోమవారం విచ్చేసిన భారత ఉపరాష్ట్రపతికి బేగంపేట విమానాశ్రయంలో రాష్ట్రమంత్రి వర్గం ఘనస్వాగతం పలికింది. సీఎం కేసీఆర్‌తో పాటు రవాణాశాఖ మంత్రి డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి తదితర మంత్రి వర్గ సభ్యులు వెంకయ్యానాయుడుకు పుష్పగుచ్ఛం అందచేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మహేందర్‌రెడ్డిని వెంకయ్యానాయుడు ఆప్యాయంగా పలకరించారు.

నిరుద్యోగులకు బేసిక్ కోర్సులపై శిక్షణ

ధారూరు : వికారాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల పరిధిలోని నిరుద్యోగ యువతీ యువకులకు రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలంలోని చిల్కూర్ శిక్షణ కేంద్రంలో మహిళ టైలరింగ్, కంప్యూటర్ బేసిక్ కోర్సులపై శిక్షణ ఇవ్వనున్నట్లు ఎస్‌బీఐ డైరెక్టర్ పి.వి.రావు ప్రకటనలో తెలిపారు. చిల్కూర్‌లోని గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 28 నుంచి కోర్సులపై శిక్షణ ఇవ్వనున్నట్లు ఆయన చెప్పారు. ఆసక్తి కలవారు ఈనెల 22 నుంచి శిక్షణ కార్యాలయంలో దరఖాస్తులను అందజేయాలని తెలిపారు. వివరాల కోసం 9000778300, 9110337182, 8498054530 నెంబర్లను సంప్రదించాలన్నారు.

వైభవంగా రామలింగేశ్వరుడి జాతర

● ప్రత్యేక పూజలందుకున్న నీళ్లపల్లి ఏకాంబర రామలింగేశ్వరుడు
● జైజై ధ్వనుల మధ్య ముందుకు సాగిన స్వామివారి రథం

బషీరాబాద్ : అశేష జనవాహిని మధ్య రామలింగేశ్వరుడి జాతర కన్నుల పండువగా జరిగింది. ఈ జాతరకు భక్త జనం పోటెత్తింది. వేలాదిగా భక్తులు జాతరకు తరలిరాగా వేద మంత్రోచ్ఛరణలు, భక్తుల జై జై ధ్వనుల మధ్యన బషీరాబాద్ మండలం నీళ్లపల్లి ఏకాంబర రామలింగేశ్వరస్వామి భక్తుల ప్రత్యేకపూజలు అందుకున్నారు. ఈ జాతరోత్సవాల్లో భాగంగా సాయంత్రం 5 గంటలకు రథోత్సవం జరుగగా, వందలాదిగా భక్తజనం వీక్షించారు. శ్రావణమాసం చివరి సోమవారం, అమావాస్య ప్రత్యేకంగా కలిసి రావడంతో స్థానిక ప్రజానీకం భక్తులతోపాటు సమీప సరిహద్దు కర్ణాటక రాష్ట్రానికి చెందిన భక్తులు వేలాదిగా ఉత్సవాలకు తరలివచ్చారు. ఆలయం చుట్టూ ఉన్న ప్రాంగణం, కొండగుట్ట చుట్టూ కనుచూపు మేర ఎక్కడచూసినా భక్తులు బారులుతీరి



జాతరకు తరలివస్తున్న భక్తజనం



కోనేరులో స్నానాలాచరిస్తున్న భక్తులు

కనిపించారు. భక్తులు వేలాదిగా తరలివచ్చి మొక్కులు తీర్చుకోవడంతో ఆలయ ప్రాంగణ పరిసర ప్రాంతం కిటకిటలాడింది. ఇక్కడికి వచ్చిన భక్తులు దేవాలయంలోని శివలింగాన్ని దర్శించుకోవడంతో పాటు పక్కన కోనేరులో ఏకాంబర రామలింగేశ్వరుడి పరమభక్తుడు యాకూబ్ సాబ్ సమాధి(దర్గా)ను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. రథోత్సవ కార్యక్రమం కన్నుల పండువగా సాగింది. బాజా భజంత్రీలు, మంగళ వాయిద్యాలు, పూజారుల మంత్రో చ్ఛరణ మధ్యన రథాన్ని భక్తులు భక్తి శ్రద్ధలతో లాగారు. ఆలయ గర్భగుడిలో ఉన్న కలశాలను ఆలయ కమిటీ నిర్వహకులు ఊరేగించి ప్రత్యేక పూజలు జరిపి, రథోత్సవ కార్య క్రమం నిర్వహించారు. తాండూరు రూరల్ సీఐ సైదిరెడ్డి నేతృత్వంలో ఎస్‌ఐలు షర్ఫొద్దీన్, రేణుకరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, రాజులతోపాటు 50 మంది పోలీసు సిబ్బంది మధ్య బందోబస్తు ఏర్పాటు చేశారు.

● ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ప్రజాప్రతినిధులు, నాయకులు

ఏకాంబర రామలింగేశ్వర దేవాలయంలో బషీరాబాద్ ఎంపీపీ కరుణ అజయ్ ప్రసాద్, తాండూరు కాంగ్రెస్, టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జిలు ఎం.రమే ష్, రాజుగౌడ్, సర్పంచ్ ఉమాసుధాకర్‌రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ నర్సిరెడ్డి, ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఎం.రమేష్ తన తండ్రి మాణిక్ రావు జ్ఞాపకార్థం ఆలయ ప్రాంగణంలో భక్తుల సౌకర్యార్థం రెండు గదులు నిర్మిస్తానని ఆలయ కమిటీ నిర్వహకులకు హామీ ఇచ్చారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు మల్కాపూర్ జనార్దన్‌రెడ్డి తన వంతుగా ఓ గదిని భక్తుల కోసం నిర్మించి ఇస్తామన్నారు. వీరివెంట టీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు ఎ.వెంకట్‌రాంరెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ నర్సింహారెడ్డి(రాజు), శ్రావణ్, కాంగ్రెస్ నాయకులు




జాతరలో స్వామివారి రథం

లైంగిక వేధింపుల నివారణకు.. 181

● రంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల మహిళ శిశు సంక్షేమ శాఖ కో ఆర్డినేటర్ వీరమణి

తాండూరు రూరల్ : రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న లైంగిక వేధింపుల నివారణకే సీఎం కేసీఆర్ 181 హెల్ప్‌లైన్ నెంబర్ ప్రవేశపెట్టారని రంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల మహిళ శిశు సంక్షేమ శాఖ కో-ఆర్డినేటర్ వీరమణి పేర్కొన్నారు. సోమవారం తాండూరు మండలం జినుగుర్తి రామలింగేశ్వర దేవాలయంలో ప్రత్యేక పూజలు జరిపిన అనంతరం విలేకరులతో మాట్లాడారు. మహిళలు వేధింపులకు గురైతే వెంటనే 181 నెంబర్‌కు ఫోన్ చేసి సమాచారం అందిస్తే వారి పేర్లు బయట పెట్టకుండా రహస్యంగా విచారణ చేపట్టడం జరుగుతుందన్నారు. అదేవిధంగా రంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల్లో మహిళ శిశు సంక్షేమ శాఖ పథకం పకడ్బందీగా అమలయ్యేలా తమవంతుగా కృషి చేస్తామన్నారు. అంగన్‌వాడీ కార్యకర్తలకు టీఆర్ఎస్ ప్రభుత్వం పెద్ద ఎత్తున జీతాలు పెంచి కేంద్రాలు పటిష్టంగా పనిచేసేలా చర్యలు తీసుకుంటుందని



వీరమణిని సన్మానిస్తున్న గ్రామస్థులు

తెలిపారు. తాను కూడా కేంద్రాలను ఆకస్మిక తనిఖీలు నిర్వహించి సక్రమంగా కొనసాగేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రతి కేంద్రంలో ప్రభుత్వం ద్వారా సరఫరా చేసే పౌష్టికాహారాన్ని సక్రమంగా అందించేలా చర్యలు తీసుకుంటున్నట్లు ఆమె వివరించారు. ఆమె వెంట మాజీ ఎంపీపీ రాంలింగారెడ్డి ఉన్నారు.

నరసింహ స్వామి సేవలో నవీన్ మిట్టల్



జ్ఞాపికను అందజేస్తున్న ఆలయ చైర్మన్ లక్ష్మీనారాయణ

కీసర : సంకల్ప సిద్ధిగా పేరుగాంచిన శ్రీ చీర్యాల్ లక్ష్మీనరసింహస్వామి సేవల్లో రాష్ట్ర మున్సిపల్ రూరల్, అర్బన్ అభివృద్ధి ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. శ్రావణ మాసం చివరి రోజు కావడంతో సోమవారం ఆలయంలో 108 అష్టోత్తర క్షీరాభిషేకం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా క్షీరాభిషేకంలో పాల్గొన్న నవీన్ మిట్టల్ గర్భాలయంలోని మూలవిరాట్‌కు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆనంతరం ఆలయ అర్థ మండపంలో ఆలయ చైర్మన్ మల్లారపు లక్ష్మీనారాయణ నవీన్ మిట్టల్‌కు స్వామివారి జ్ఞాపికను అందజేయగా,అర్చకులు స్వామివారి శేషవస్త్రాములు అందజేసి, ఆశీర్వదించారు.



ప్రకృతి పరిచిన
పూల పాన్పు

ప్రకృతిలో ఎన్నో వింతలు, విశేషాలు జరుగుతుంటాయి. అందులో భాగంగానే కేశంపేట మండలం ఎక్లాస్‌ఖాన్‌పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అద్భుత దృశ్యం ఆవిష్కృతమైంది. పాఠశాల ఆవరణలో ఉన్న పెద్ద తంగెడి చెట్టుకు రాత్రి నుంచి రాలిపడిన పసుపు వర్ణపు పూలు ప్రకృతి పరిచిన పూలపాన్పుగా దర్శనమిచ్చింది. ఈ దృశ్యాన్ని ఆంధ్రజ్యోతి కెమెరాలో బంధించింది. **- కేశంపేట**



'సమస్యలు పరిష్కరించేందుకు ప్రజావాణి'



ఫిర్యాదులను స్వీకరిస్తున్న కలెక్టర్ దివ్య

వికారాబాద్ అర్బన్ : ప్రజావాణిలో వచ్చే అక్షౌలను పెండింగ్‌లో ఉంచకుండా సాధ్యమైనంత త్వరలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివ్యదేవరాజన్ జిల్లా అధికారులను ఆదేశజంచారు. సోమవారం స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించి 105 అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ. రెవెన్యూ అంశాలకు సంబంధించి కింది స్థాయిలో అధికారులు ఎప్పటి కప్పుడు సమస్యలు పరిష్కరించాలని సూచించారు. ఎస్సీ కార్పోరేషన్ ద్వారా లబ్ధిపొందేందుకు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులను అర్హతల మేరకు వారికి మంజూరీ చేయాలని సూచించారు. పెన్షన్‌కై దరఖాస్తు చేసుకున్న వారి అర్హత మేరకు పింఛన్ మంజూరీకై చర్యలు తీసుకోవాలన్నారు. అర్హులైన దివ్యాంగులకు సంబంధించిన పరికరాలను, పెన్షన్లను అందజేయాలని సంబంధిత శాఖ అధికారికి సూచించారు. సమస్యలతో వచ్చే ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు అధికారులు స్పందించి పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ విశ్వనాథం, డీఆర్‌డీఏ పీడీ జాన్సన్, మహిళా శిశు సంక్షేమాధికారి జోత్స్న, డీసీఎస్‌ఓ పద్మజ, డీపీఓ మాజీద్‌లతో పాటు వివిధ సంక్షేమ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

స్థలాలు కోల్పోయిన వారికి న్యాయం చేస్తాం

ఆలంపల్లి రోడ్డు వెడల్పులో భాగంగా స్థలాలు కోల్పోయిన బాధితులకు న్యాయం చేసేలా చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ దివ్య దేవరాజన్ తెలిపారు. సోమవారం కలెక్టరేటులోని సమావేశ మందిరంలో ఆలంపల్లి రోడ్డు విస్తరణలో స్థలాలు, ఇండ్లు, దుకాణాలు కోల్పోయిన బాధితులకు సంబంధించిన వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా స్థలాలు కోల్పోయిన 32 మంది బాధితులకు న్యాయం జరిగేలా చూస్తానని ఆమె ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ విశ్వనాథం, తహసీల్దార్ అప్పల నాయుడు, ఆర్‌అండ్‌బీ ఈఈ బి.కె.ప్రతాప్, టౌన్ ప్లానింగ్ అధికారి మాధవి పాల్గొన్నారు.

జైదుపల్లి అటవీ ప్రాంతంలో హరితహారం

ధారూరు : ధారూరు మండల పరిధిలోని జైదుపల్లి గ్రామ సమీప అడవిలో సర్వే నెం.102లో ఉన్న ఖాళీ ప్రదేశంలో సోమవారం రాష్ట్ర అటవి శాఖ అదనపు ప్రిన్సిపల్ చీఫ్ కన్సర్వేటర్ దోబ్రియాల్, ఫారెస్ట్ చీఫ్ కన్సర్వేటర్ సిద్దానంద్ కుక్కరేటి, జిల్లా కలెక్టర్ దివ్య, జిల్లా ఫారెస్ట్ అధికిరి శ్రీలక్ష్మి జైదుపల్లి, గోధుమగూడా సర్పంచ్‌లు సంతోష, స్వరూపలు కలిసి మొక్కలు నాటి నీళ్లు పోసారు. మొక్కలను అటవి ప్రాంతంలోని ఖాళీ ప్రదేశాలలో నాటించాలని జిల్లా వ్యాప్తంగా అటవి ప్రాంతంలోని ఖాళీ ప్రదేశాలను గుర్తించాలని అటవి శాఖ ప్రిన్సిపల్ చీఫ్ కన్సర్వేటర్ దోబ్రియాల్ డీఎఫ్‌వో శ్రీలక్ష్మిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ ధారూరు ఫారెస్ట్ ఇన్‌చార్జ్ రేంజర్ ఎండీ.యూసుఫ్ పాషా, వికారాబాద్ సెక్షన్ ఆఫీసర్ తాజోద్దిన్,బీట్ ఆఫీసర్లు మోయినోద్దిన్, కృష్ణలు, ఎంపీటీసీ లక్ష్మమ్మ, ఎంపీడీవో సబిత, ఈవోపీఆర్డీ మున్నయ్య, మహిళలు, రైతులు పాల్గొన్నారు.

ఫిర్యాదులను పరిష్కరిస్తాం : ఎస్పీ



మాట్లాడుతున్న ఎస్పీ అన్నపూర్ణ

వికారాబాద్ అర్బన్ : ఫిర్యాదుదారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తామని జిల్లా ఎస్పీ అన్నపూర్ణ అన్నారు. సోమవారం ఎస్పీ కార్యాలయంలో ఫిర్యాదుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ. ఫిర్యాదుదారుల సమస్యల సత్వరం పరిష్కారం లభిస్తుందని పేర్కొన్నారు. వారికి సంబంధించిన పోలీస్ స్టేషన్ల పరిధిలోని ఫిర్యాదులకు ఆసల్యం చేయకుండా సమస్యలను పరిష్కారం చేయాలని జిల్లాలోని పోలీసులకు ఎస్పీ సూచించారు. ఫిర్యాదుదారులు ఎలాంటి భయాందోళనలు చెందకుండా సాఫీగా వచ్చి పిర్యాదుల దినోత్సవంలో ఫిర్యాదులు చేసుకోవాలని అర్జీదారులకు సూచించారు.

'పది'కి ప్రణాళికలు

● వందశాతం ఉత్తీర్ణతకు విద్యాశాఖ కసరత్తు
● విద్యార్థులకు తప్పనిసరిగా వారాంతపు పరీక్షలు
● వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి



తాండూరు : పదవ తరగతి పరీక్షలు సమీపిస్తున్న సమయంలోనే తొందరపడటం కంటే ఇప్పటి నుంచే ప్రణాళికలు సిద్ధం చేసుసుకొని వందశాతం ఉత్తీర్ణత రాబట్టాలని విద్యాశాఖ నిర్ణయించింది. ఈ మేరకు వివిధ గ్రామాల ప్రధానోపాధ్యాయులతో 10వ తరగతి విద్యార్థుల వివరాలు, వెనుకబడిన సబ్జెక్టు, ఉపాధ్యాయుల కొరత విద్యార్థుల హాజరు శాతం వంటి వివరాలు పూర్తిస్థాయిలో సేకరిస్తున్నారు. ప్రధానోపాధ్యాయులతో ఎప్పటికప్పుడు మండల విద్యాధికారులు సమీక్షలు జరుపుతున్నారు. కార్పొరేట్ పాఠశాలల మాదిరిగా 10వ తరగతి విద్యార్థులకు వారాంతపు పరీక్షలు నిర్వహిస్తున్నారు. వారంతపు పరీక్షల్లో విద్యార్థుల చదువు తీరుపై గ్రేడ్‌లుగా విభజించి వెనుకబడిన విద్యార్థి బోధనపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించనున్నారు. ఉపాధ్యాయుల బోధనతో పాటు డిజిటల్ క్లాసులు సునాయాసంగా అర్థమయ్యే విధంగా సిలబస్ బోధన జరుగుతుంది. పదో తరగతిలో ప్రతి పది మంది విద్యార్థులకు ఒక ఉపాధ్యాయుడు దత్తత తీసుకుని ప్రత్యేక తరగతులు పెట్టి బోధన చేయనున్నారు. 10వ తరగతిలో ఉపాధ్యాయుల కొరతను ఈసారి తీర్చారు. ఉపాధ్యాయులు లేనిచోట క్వాలిఫై విద్యావలంటీర్లను నియమించి బోధనలు చేపట్టారు. పదవ తరగతికి సంబంధించి ఉపాధ్యాయులు సెలవుపై ముఖ్యంగా మహిళ ఉపాధ్యాయులు ప్రెగ్నెన్సీ సెలవుపై వెళితే వారిస్థానంలో ఇతర పాఠశాలలో పని చేస్తున్న ఉపాధ్యాయుడిని బోధన నిమ్మితం సర్దుబాటు చేయాలని విద్యాశాఖ ఆదేశాలు జారీ చేసింది. ఇదిలా ఉంటే ప్రాథమిక స్థాయిలో సబ్జెక్టుల వారీగా ఉపాధ్యాయులు లేని కారణంగా బేసిక్ విద్య విద్యార్థులకు ఇంకడం లేదు. ముఖ్యంగా మ్యాథ్స్ సబ్జెక్టులోనే అధిక శాతం విద్యార్థులు వెనుకబడి ఉన్నారు. ప్రాథమిక విద్య సమయం నుంచి విద్యార్థులకు సరైన విద్యను అందిస్తే పదో తరగతిలో సునాయాసంగా ఉత్తీర్ణులు అయ్యే అవకాశం ఉంది. తాండూరు మండలంలో 13 ఉన్నత పాఠశాలలు ఉండగా, తెలుగు, ఇంగ్లీష్ మీడియం 8, ఉర్దూ మీడియంలో 5 పాఠశాలలు ఉన్నాయి. ఉర్దూ మీడియంలో 6 ఫిజికల్ సైన్స్, టీచర్ పోస్టులకు గాను 1 రెగ్యూలర్ టీచర్ మాత్రమే ఉన్నారు. 5 మ్యాథ్స్ పోస్టులకు గాను రెగ్యూలర్ టీచర్లు లేకపోవడంతో ఈ సారి విద్యావలంటీర్లను నియమించి బోధన చేయిస్తున్నారు. 10 వరగతిలో సైన్స్ ల్యాబ్, లైబ్రరీ మెటీరియల్స్ కొరత లేకుండా చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రాథమిక శిక్ష అభియాన్ ద్వారా ప్రతి పాఠశాలకు రూ.50వేల చొప్పున నిధులు కేటాయించారు. ఈ నిధులతో అవసరమైన ల్యాబ్, లైబ్రరీ మెటీరియల్ కొనుగుళ్లు చేశారు. ఈ సారి పదో తరగతిలో తాండూరు మండలంలో 82శాతం, బషీరాబాద్ మండలంలో 85.62శాతం, యాలాల మండలంలో 81శాతం, పెద్దేముల్ మండలంలో 89.6శాతం ఉత్తీర్ణత వచ్చాయి. తాండూరు పట్టణంలో ప్రైవేటు పాఠశాలైన కృష్ణవేణి టాలెంట్‌లో నలుగురు విద్యారులు 10.10 గ్రేడ్ సాధించారు. పెద్దేముల్ మండలం మంబాపూర్, కందనెల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆంగ్ల మాధ్యమంలో వందశాతం ఉత్తీర్ణత సాధించారు. ఇందూరులో వందశాతం ఉత్తీర్ణత సాధించారు. యాలాల మండలం ప్రతిభ రెసిడెన్షియల్‌లో వందశాతం ఉత్తీర్ణత సాధించారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఈ సారి 10.10 గ్రేడ్ సాధించే లక్ష్యం, వంద శాతం ఉత్తీర్ణత లక్ష్యంగా ప్రణాళికలు రూపొందిస్తున్నారు. విద్యార్థుల తల్లిదండ్రులతో కూడా ఎప్పటికప్పుడు సమీక్షించి విద్యార్థులను చదువుపై దృష్టి పెట్టే విధంగా చర్యలు చేపట్టారు.

త్వరలో.. డయాలసిస్ కేంద్రాలు

● జిల్లాలో రెండు ఆసుపత్రుల్లో ఏర్పాటు
● తాండూరులో 10, వికారాబాద్‌లో 5 యూనిట్లు
● జిల్లాలో రెండు ఆసుపత్రుల్లో ఏర్పాటు

(ఆంధ్రజ్యోతి, వికారాబాద్) వికారాబాద్ జిల్లాలో డయాలసిస్ రోగులకు ఊరట లభించబోతోంది. జిల్లాకు మంజూరు చేసిన రెండు డయాలసిస్ కేంద్రాలను అందుబాటులోకి తీసుకు వచ్చేందుకు అవసరమైన ప్రక్రియ ప్రారంభమైంది. జిల్లాలో తాండూరు జిల్లా ప్రభుత్వాసుపత్రితో పాటు వికారాబాద్‌లోని ఏరియా ఆసుపత్రిలో డయాలసిస్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం గత ఏడాది నిర్ణయించింది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం... డయాలసిస్ కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు అవసరమైన ప్రక్రియ ప్రారంభించింది. డయాలసిస్ కేంద్రాలు నిర్వహణ ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యంతో కొనసాగనున్నాయి. డయాలసిస్ కేంద్రాల్లో రక్తశుద్ధి పరికరాల ఏర్పాటు, ప్రత్యేక వైద్య నిపుణులు, సాంకేతిక సహాయకుల నియామకం వరకు నిర్వాహకులే బాధ్యత వహించనున్నారు. డయాలసిస్ కేంద్రం ఏర్పాటు చేయనున్న ఆసుపత్రిలో పనిచేస్తున్న ఓ వైద్యుడిని వారికి సహాయంగా నియమించనున్నారు. ఒక్కో రోగికి డయాలసిస్ చేసినందుకు ప్రభుత్వం ఆరోగ్యశ్రీ నిధుల నుంచి రూ.1,375 చెల్లించనుంది.

పెరుగుతున్న కిడ్నీ వ్యాధిగ్రస్తులు..

జిల్లాలో కిడ్నీ సంబంధిత వ్యాధిగ్రస్తులు రోజు రోజుకు పెరిగిపోతున్నారు. చిన్నా పెద్దా అనే తేడా లేకుండా కిడ్నీ వ్యాధుల బారిన పడుతున్నారు. వ్యాధి గురించి తెలియక... సకాలంలో సరైన చికిత్స పొందలేక వ్యాధి ముదిరి ప్రాణాలు కోల్పోతున్నారు. డయాలసిస్ చికిత్స అందుబాటులో లేక కిడ్నీ వ్యాధిగ్రస్తులు పడుతున్న ఇబ్బందులను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం జిల్లాకు రెండు డయాలసిస్ కేంద్రాలను మంజూరు చేసింది.

అందుబాటులో లేక ఇబ్బందులు...

కిడ్నీ సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న వారికి జిల్లాలో సరైన చికిత్స అందుబాటులో లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రైవేట్ ఆసుపత్రుల్లో సైతం డయాలసిస్ సదుపాయం లేకపోవడంతో జిల్లా ప్రజలు రాష్ట్ర రాజధానికి పరుగులు తీయాల్సి వస్తోంది. హైదరాబాద్‌కు చేరుకోవాలంటే రెండు నుంచి మూడు గంటల సమయం పడుతుంది. కిడ్నీ వ్యాధిగ్రస్తులు గంటల తరబడి ప్రయాణం చేయకూడదు. అలా చేస్తే ఆరోగ్యం మరింత క్షీణించే ప్రమాదం ఉంటుంది. వ్యాధిగ్రస్తులకు వారానికి ఒక సారి డయాలసిస్ చేయాల్సి ఉంటుంది. కృత్రిమ రక్త శుద్ధి చేయించుకునేందుకు బాధితులు వేలాది రూపాయలు ఖర్చు చేసుకోవాల్సి వస్తుంది. కిడ్నీ వ్యాధిగ్రస్తులకు విశ్రాంతి చాలా అవసరం. ఎటూ కదలకుండా జాగ్రత్తగా ఉండాలి. అయితే డయాలసిస్ చేయించుకునేందుకు హైదరాబాద్‌కు వెళ్లాల్సి రావడంతో వారికి ఇబ్బందులు తప్పడం లేదు. కిడ్నీ వ్యాధిగ్రస్తులు పడుతున్న ఇబ్బందులను గుర్తించిన ప్రభుత్వం రాష్ట్రంలో కొత్తగా 40 ఆసుపత్రుల్లో డయాలసిస్ కేంద్రాలు ఏరాటు చేయాలని నిర్ణయించింది. కిడ్నీ వ్యాధులతో బాధ పడుతున్న రోగుల కష్టాలు తీర్చేందుకు ప్రభుత్వాసుపత్రుల్లో ఉచిత డయాలసిస్ కేంద్రాలు ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటోంది.

డయాలసిస్ కోసం ప్రత్యేక వైద్య నిపుణులు...

డయాలసిస్ కేంద్రాల్లో కిడ్నీ వ్యాధిగ్రస్తులకు చికిత్స చేసేందుకు ప్రత్యేక వైద్య నిపుణులు, సాంకేతిక సహాయకులు, సిబ్బందిని నియమిస్తారు. డయాలసిస్ చికిత్స చేసేందుకు కార్డియాలజిస్ట్, నెఫ్రాలజిస్ట్, గ్యాస్ట్రో ఎంట్రాలజిస్ట్, యూరిలజిస్ట్‌ల సేవలు ఎంతో అవసరం. జిల్లాలో ఎక్కడ కూడా డయాలసిస్ సేవలు అందుబాటులో లేకపోవడంతో కిడ్నీ వ్యాధిగ్రస్తులు హైదరాబాద్ వెళ్లకతప్పడం లేదు. మధుమేహం, రక్తపోటుతో బాధపడుతున్న వారిలో 20 శాతం వరకు కిడ్నీ సంబంధిత వ్యాధులతో బాధపడుతున్నారు. రోజూ తీసుకునే ఆహారం, అలవాట్ల ప్రభావం, ఇతర రోగాల నియంత్రణకు వాడే మందుల ప్రభావం కిడ్నీలపైన ఉంటోంది. ఫలితంగా ఎంతో మంది కిడ్నీ సంబంధమైన వ్యాధులకు లోనవుతున్నారు. అయితే రోగం ముదిరి సమస్య తీవ్రమైన తరువాత గానీ వారు తాము కిడ్నీ వ్యాధులతో బాధపడుతున్నామనే విషయం తెలుసుకోలేకపోతున్నారు. వ్యాధి తీవ్ర ఆధారంగా డయాలసిస్ ఎన్ని రోజులకు ఒకసారి నిర్వహించాలనేది వైద్య నిపుణులు నిర్ణయిస్తారు. కిడ్నీల్లోని రక్తం శుద్ధి చేసి తిరిగి పంపింగ్ చేసి తిరిగి యథాస్థితికి తీసుకు వచ్చే ప్రక్రియనే డయాలసిస్. అయితే కిడ్నీ వ్యాధిగ్రస్తులు ప్రైవేట్, కార్పొరేట్ ఆసుపత్రుల్లో ఒకసారి డయాలసిస్ చేసుకుంటే రూ. 3 వేల నుంచి రూ. 8 వేల వరకు ఖర్చు చేసుకోవాల్సి వస్తుంది. రవాణా ఛార్జీలు, ఇతర ఖర్చులు తడిసి మోపెడవుతున్నాయి.

నెల రోజుల్లోగా అందుబాటులోకి ....

జిల్లాకు మంజూరు చేసిన డయాలసిస్ కేంద్రాలను వచ్చేనెలలోగా అందుబాటులోకి తీసుకు వచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నారు. వికారాబాద్‌లో 5, తాండూరులో 10 యూనిట్లు ఏర్పాటు చేయనున్నారు. అయితే కిడ్నీ వ్యాధిగ్రస్తులకు డయాలసిస్ చేసేందుకు ఉపయోగించే డయలైజర్‌ను మూడు, నాలుగు సార్లు ఉపయోగిస్తుంటారు. ఒకే డయలైజర్‌ను ఎక్కువ మందికి వినియోగించడం వల్ల దాని పనితనం తగ్గడమే కాకుండా రోగులకు ఇతర ఇన్‌ఫెక్షన్ సోకే ప్రమాదం ఉందని గుర్తించిన ప్రభుత్వం కొత్తగా ఏర్పాటు చేసే డయాలసిస్ కేంద్రాల్లో సింగిల్ యూజ్ డయలైజర్‌ను వినియోగించేలా చర్యలు చేపట్టింది. ఈ విధానం వల్ల డయాలసిస్‌తోనే జీవిస్తున్న కిడ్నీ వ్యాధిగ్రస్తులకు ఎంతో ప్రయోజనం కలగనుంది. డయాలసిస్ విధానంలో దేశంలోనే తొలిసారిగా రాష్ట్ర ప్రభుత్వం సింగిల్ యూజ్ డయలైజర్ పద్ధతి అమల్లోకి తీసుకువచ్చింది.